

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

30-8-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 209 పేజీలు: 12 వెల: 6.50


నేతాజీ అస్థికలను భారత్‌కు రప్పించాలి: బోస్ కుమార్తె

పాట్నాలో బిజెపి, కాంగ్రెస్ బాహా బాహీ

9లో



శుక్రవారం పోలవరం వద్ద గోదావరి ఉధృతి



విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ పరవళ్లు



చందాపురం రోడ్డులో కాజ్‌వేపై పొంగుతున్న నల్లవాగు

## వరద బీభత్సం

# భారీగా పంట నష్టం

ఇంకా ముంపులో కాజ్‌వేలు, రవాణా బంద్

ప్రకాశం బ్యారేజ్ వద్ద ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ

వాగుల నుంచి వరదనీటితో దెబ్బతిన్న పంటలు

తెలంగాణ, గుంటూరు మధ్య స్తంభించిన రాకపోకలు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు నదులు,ఉపనదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి.ప్రస్తుతానికి వానలు తెరపి ఇచ్చినా అక్కడ కురుస్తున్నాయి. గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలు అనుహ్యంగా పంటలు దెబ్బతిన్నాయి. పెసర, మినుము, కంది,పూత దశలో ఉన్న మిర్చి,పత్తి, వేరుశనగా తుడిచిపెట్టుకుని పోయాయి. పొలాల్లో వాన నీరు ఇంకా నిలిచివుంది. ఎన్టీఆర్ ,కృష్ణా,గుంటూరు జిల్లాలో వర్షం నీరును తొలిగించే పరిస్దితి లేకుండా పోయింది.వాగుల నుంచి నీరు ఇంకా పొలాల్లో చేరుతుంది. కృష్ణానది ఎగువ దిగువ వరద నీరుచేరి పంట నష్టం వాటిల్లింది.విజయవాడ–హైదారాబాద్ జాతీయ రహదారిలో వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయి.ఈ క్రమంలో జాతీయ రహదారుల అధికృత సంస్ధ యుద్ధ ప్రతిపాదికన గతుకులు,గుంతలు సరిచేస్తుంది. విజయవాడ–ఛతీస్‌గడ్ జాతీయ రహదారిలో మైలవరం దగ్గర భారీగా గతుకులు పడి,వాహనాలు వెళ్ళలేని పరిస్దితి.ఈ దారి ఎండ్ల తరబడి గతుకులు పడి వున్నా,ప్రస్తుత వానలకు దారుణంగా దెబ్బతిన్నది, కృష్ణానది ఉప నది మున్నేరుకు వరద ప్రవాహం స్దిరంగానే ఉంది.ఈ నది ముంపుకు భారీగా కూరగాయల తోటలు, ఏటూరు తీరంలో భారీగా పత్తి, మిర్చి, పునాస,అక్కడక్కడ పసుపు దెబ్బతిన్నాయి.నీరు తీసాక మళ్ళీ సాగు ప్రారంభించాల్సిందేనని రైతులు వాపోతున్నారు.నల్లవాగుపై వరద కొనసాగుతుంది. కట్టలేరు కాజ్‌వేపై వరద నీరు తీయలేదు,దాంతో ఎన్టీఆర్, గుంటూరుజిల్లా,తెలంగాణ జిల్లాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసాయి, ఎడతెరిపి లేని వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.శుక్రవారం వానలు తగ్గినా లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ఇంకా తగ్గలేదు.అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపిల్లిని వర్షాల కారణంగా జనజీవనానికి ఆటంకం ఏర్పడింది. చవితి ఉత్సవాలు వర్షాల్లో జరుపుకుంటున్నారు. వర్షాలు నేపథ్యంలో అమలాపురం కలెక్టరేట్‌తో సహా అమలాపురం, రామచంద్రపురం కొత్తపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. **ఎక్కడికక్కడే చెత్త:** కాకినాడ జిల్లాలోని కేంద్ర పాలిత యానాంలో ఏకధాటిగా పడిన వర్షానికి ప్రధాన రహదారులు, పట్టణంలోని వీధులు, గణేష్ మండపాలు జలమయమయ్యాయి. ఉదయంనుండి చిన్న చిన్నగా ఉన్న వర్షం 12గంటల నుంచి 2 గంటల వరకు >>2



## ప్రపంచం ఆశలు భారత్ పైనే..

ఇండియా అభివృద్ధిలో జపాన్ భాగస్వామ్యం

టోక్యోలో జరిగిన ఇండో-జపాన్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ప్రధాని మోడీ

గాయత్రి మంత్రం పఠిస్తూ మోడీకి స్వాగతం

### జపాన్ పెట్టుబడులు 40 బిలియన్ డాలర్లు పైనే

**టోక్యో, ఆగస్టు 29:** ప్రపంచం అంతా భారత్‌పైనే ఆశలు పెట్టుకుందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. విదేశీ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టడం పెరిగిందని, పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా రెట్టింపు అవుతుందని అన్నారు. భారత్ జపాన్ వార్షిక సదస్సు కోసం ఆ దేశంలో పర్యటిస్తున్న ప్రధాని టోక్యోలో ఇండియా జపాన్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొన్నారు. జపాన్ వ్యాపార దిగ్గజాలు హాజరైన ఆ సదస్సుకు మోడీని, జపనీయులు గాయత్రి మంత్రం పఠిస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రధాన మంత్రి భారత్ జపాన్ మధ్య లోతైన భాగస్వామ్యాన్ని ప్రస్తావించారు. భారత అభివృద్ధి ప్రయాణంలో జపాన్ కీలక పాత్ర పోషించిందని ప్రధాని మోడీ గుర్తుచేశారు. మెట్రోలు, సెమీకండక్టర్స్, స్టార్టప్‌లు, మాన్యుఫక్చరింగ్‌లు ఇలా అనేకరంగాల్లో తోడ్పాటు అందించిందన్నారు. ఇప్పటికే జపాన్‌సంస్థలు భారత్‌లో 40బిలియన్ డాలర్లకన్నా ఎక్కువ పెట్టు బడులు పెట్టినట్లు చెప్పారు. భారత్‌లో ఆర్థిక, రాజకీయ స్థిరత్వం నెలకొందన్న మోడీ ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతోందని వివరించారు. >>2



## ఉరకలేస్తున్న గోదావరి ఉపనదులు..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 29, ప్రభాతవార్త:** అల్పపీడన ప్రభావంతో ఎగువన కురు స్తున్న వర్షాలకు గోదావరికి భారీగా వరదనీరు చేర డంతో గోదావరి ఉపనదులు >>2



## వచ్చేస్తోంది బుల్లెట్ రైలు

హైదరాబాద్-చెన్నై కారిడార్ వయా సిఆర్డీయే మీదుగా అమరావతికి రైలు

ఎలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ రాజధాని అమరావతి మీదుగా బుల్లెట్ రైళ్ళు దూసుకువెళ్తాయి. ఈ రైళ్ళు పరుగులు పెట్టేందుకు వీలుగా హైదరాబాద్–చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ రైలు కారిడార్‌నిర్మాణం చేపట్టనున్నారు. దీని ఎలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం లభించింది. ఇది సీఆర్డీయే >>2

## 2.4 ట్రిలియన్ డాలర్ల

# ఆర్థిక వ్యవస్థ సర్కార్ లక్ష్యం

నాలెడ్జి ఎకానమీలో చార్టర్డ్ అకౌంటెంట్లు భాగస్వాములు కావాలి

ఎఐ విప్లవంతో ఎన్నో అవకాశాలు, ఈజ్‌ఆఫ్ లివింగ్‌కు ప్రాధాన్యత: మంత్రి లోకేష్



శుక్రవారం విశాఖలో అర్థసమృద్ధి-2025ను ప్రారంభిస్తున్న మంత్రి లోకేష్

**విశాఖపట్నం, ప్రభాతవార్త:** దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎపిలోని కూటమి ప్రభుత్వం నాలెడ్జ్ బేస్డ్ ఎకానమీని నిర్మిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను 2047నాటికి 2.4ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నది మా లక్ష్యం. ఈ ప్రయాణంలో చార్టర్డ్ అకౌంటెంట్లు కంట్రి బ్యూటర్లుగా మాత్రమే కాకుండా మార్గదర్శకులుగా నిలవాలని రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఐసిఎఐ (Institute of Chartered Accountants of India) ఆధ్వర్యాన అర్థసమృద్ధి-2025 పేరిట వైజాగ్ కన్వెన్షన్స్‌లో జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రతి పారిశ్రామిక విప్లవానికి రెండు పార్శ్వాలు ఉంటాయి, ప్రతి పారిశ్రామిక విప్లవం కొత్త అవకాశాలను సృష్టిస్తుంది, గతంలో ఐటి విప్లవం వచ్చినపుడు భారతదేశం >>2



## విశాఖ బీచ్‌లో డబుల్ డెక్కర్లు

బస్సులను జెండా ఊపి ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం, ఆగస్టు 29 ప్రభాతవార్త:** విశాఖలో పర్యాటకానికి మరింత ఆకర్షణ జోడిస్తూ డబుల్ డెక్కర్ బస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విశాఖ బీచ్ రోడ్డులో హాప్ ఆన్ - హాప్ అఫ్‌డబుల్ డెక్కర్ పర్యాటక బస్సులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ జెండా ఊపి ప్రారంభించారు. ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో తిరగనున్న ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో స్వయంగా ప్రజా ప్రతినిధులతో కలిసి సీఎం కొంత దూరం ప్రయాణించారు. బస్సు నుంచే బీచ్‌లో ఉన్న పర్యాటకులకు అభివాదం చేశారు. పర్యాటకులకు కొత్త అనుభవం కలిగేలా ఈ బస్సులో ప్రయాణం ఉంటుందని సీఎం అన్నారు. ప్రత్యేకంగా పర్యాటకుల కోసం అందుబాటులోకి వచ్చిన ఈ బస్సులు 24 గంటలపాటు ఒకే టికెట్‌తో ప్రయాణించే సౌకర్యం కల్పించనున్నాయి. టికెట్ ఛార్జీ రూ. 500గా నిర్ణయించగా, అందులో సగం మొత్తాన్ని ప్రభుత్వం భరించనుంది. కేవలం రూ.250/లకే 24 గంటల పాటు హాప్ ఆన్ -హాప్‌ఆఫ్ బస్సులో >>2

# సమష్టిగా సైబర్ నేరాల కట్టడి

తీరప్రాంత భద్రత పటిష్టతపై దృష్టి

దక్షిణ భారత ఐపిఎస్ అధికారుల సమావేశంలో పలు తీర్మానాలు





**తిరుపతి,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** రోజురోజుకూ తీవ్రమవుతున్న సైబర్‌నేరాలు, ఆర్థిక మోసాల నియంత్రణపై పోలీసుశాఖ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని అన్ని రాష్ట్రాలు సమన్వయంతో పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్త సూచించారు. ఇందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసుయంత్రాంగం ఎప్పుడూ సంసిద్దంగా ఉంటుందని అన్నారు. మరీ ప్రధానంగా సహకార ఫెడలరిజం ద్వారా >>2



## పిన్నెల్లి సోదరులకు హైకోర్టులో ఎదురుదెబ్బ

జంట హత్యల కేసు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ నేత పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి సోదరులకు హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది.జంట హత్య కేసులో రామకృష్ణా రెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టీడీపీ నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్య ఘటనలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఏ6 ,వెంకట్రామిరెడ్డి ఏ7 నిందితులుగా ఉన్నారు. ఈ ఘటనలో పిన్నెల్లి సోదరుల పాత్ర ఉందని పోలీసుల తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టులో వాదనలు వినిపిం చారు. హత్య ఘటనలో పిన్నెల్లి సోదరుల కుట్ర, ప్రోద్భలం ఉందన్నారు. >>2



శుక్రవారం విశాఖ పర్యటనలో భాగంగా రుషికొండ ప్యాలెస్‌ను సందర్శించిన డి.సిఎం పవన్, తదితరులు

'రుషికొండ' నుంచి టూరిజానికి

# లబ్ది చేకూర్చాలి

ఆదాయ మార్గాన్ని వెతకాలి: డి.సిఎం పవన్

**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** విశాఖ పర్యటనలో ఉన్న జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుక్రవారం గత ప్రభుత్వ హయాంలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్‌ను పరిశీలిం చారు. జనసేనకు చెందిన మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ తిలకించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతితో పెట్టుకుంటే ఉన్నది పోద్ది ఇదే నిదర్శనం >>2



## రక్తహీనత నివారణలో రాష్ట్రానికి జాతీయ స్థాయి ప్రథమ స్థానం

మంత్రి సత్యకుమార్ యాదవ్


**విజయవాడ,ఆగస్టు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రక్తహీనత (ఎనీమియా)నివారణ చర్యల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే తొలిస్థానంలో నిలి చింది. ఆరునెలల శిశువునుంచి చిన్న పిల్లలు, యువత, గర్భిణులు, బాలింతల్లో >>2

రూ.2,600 కోట్లతో విజయవాడ-బందరు మధ్య

# 6లేన్ల రహదారి నిర్మాణం

మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆడబిడ్డలను ఆర్థికంగా బరోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతమైనందుకు శుక్రవారం ఉదయం నగరంలోని టీటీడీ కల్యాణ మండపంలో మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తెలుగు వ్యవహారిక భాష ఉద్యమ పితామహులు గిడుగు వెంకట రామమూర్తి పంతులుజయంతి సందర్భంగా వారి చిత్రపటానికి రాష్ట్ర మంత్రి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గిడుగు తెలుగు భాష అభివృద్ధికి చేసిన సేవలను వారు కొనియాడారు.మంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఆడబిడ్డల్లో చైతన్యం తెచ్చి, మహిళలకు పద్మావతి విశ్వవిద్యాలయం నెలకొల్పి, రిజర్వేషన్లు, ఆస్తి హక్కును కల్పించిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావుకే దక్కుతుందన్నారు. ఆడబిడ్డలను మరింత ముందుకు తీసుకుపోయిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుం దన్నారు. డ్వాక్రా సంఘాలను పెట్టడం, సాఫ్ట్వేర్ రంగంలో మహిళలకు ప్రోత్సహించి విదేశాలకు పంపడం, ఆడబిడ్డలు ఇబ్బంది పడ కుండా దీపంపథకం కింద సంవత్సరానికి >>2



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

30-08pg2exHMNWJQE 2ng_30-08pg2exHMNWJQE.qxd 8/30/2025 12:20 AM Page 1





శుక్రవారం టోక్యోలో ప్రధాని మోడీకి ఓ ఆలయ పూజారి 'దరుమా డాల్'ను కానుకగా అందిస్తున్న దృశ్యం

## ప్రధానిమోడీకి 'దరుమా డాల్' బహుమతి!

**టోక్యో, ఆగస్టు 29:** భారత్‌జపాన్ వార్షిక శిఖరాగ్రసదస్సులో పాల్గొనేందుకు ప్రస్తుతం జపాన్ రాజధాని టోక్యోలో ఉన్న ప్రధాని మోడీకి ఓ ఆలయ పూజారి 'దరుమా డాల్'ను కానుకగా అందించారు. జపాన్ సాంప్రదాయంలో అదృష్టం పట్టుదలకు చిహ్నంగా భావించే ఈ బొమ్మను ఇరుదేశాలమధ్య సుహృద్భావానికి ప్రతీకగా అందించినట్లు తెలిసింది. జపాన్ సాంస్కృతిక చిహ్నాల్లో దరుమా డాల్‌కూడా ఒకటి. అదృష్టం, పట్టుదల, స్థిరత్వానికి ప్రతీకగా ఈ బొమ్మ ఉంటుంది. గుండ్రటి ఆకారంలో కనిపించే ఈ ప్రతిమ ప్రకాశవంతమైన రంగులో ఉంటుంది. జెన్‌బౌద్ధమత స్థాపకుడిగా పేర్కొంటున్న బోధిధర్మ ఆధారంగా రూపొందించారని చెబుతారు. దాన్ని నెట్టినా నిటారుగా నిలబడటం దీని లక్షణం. ఇందుకు అనువైన బరువులో దీన్ని రూపొందిస్తారు. ఏడుసార్లు కిందపడినా ఎనిమిదోసారి లేచి నిలబడాలనే అర్థం వచ్చే ఓ జపనీస్ సామెతను ఈ బొమ్మ ప్రతిబింబిస్తుందని జపనీయులు భావిస్తారు. ఈప్రతిమను కొనుగోలుచేసినపుడు దాని రెండుకళ్లు తెలుపురంగులోనే వదిలేసి ఉంటాయి. కొనుగోలుచేసిన వ్యక్తిఏదైనా కోరిక లేదా లక్ష్యం నిర్దేశించుకుంటే తొలుత ఆ బొమ్మ ఎడమ కన్నును నల్లటిసిరాతో నింపాలి. ఆకోరిక లేదా లక్ష్యం నెరవేరి నపుడు మాత్రమే కుడికన్నును సిరాతోపూర్తిచేయాలి. దీనివల్ల నిబద్ధత లక్ష్యఛేదనకు సజీవ సాక్ష్యంగా ఈప్రతిమ నిలుస్తుందనిభావిస్తారు. కుటుంబాలు, వ్యాపారులుతోపాటు రాజకీయ నేతలుకూడా తమ అభివృద్ధికి చిహ్నంగా దరుమా డాల్‌ను ఉపయోగిస్తారు.

# ఆర్థిక వ్యవస్థ సర్కార్ లక్ష్యం

>> అత్యధికంగా లబ్ధిపొందింది, ఆదేశాలతో ప్రస్తుతం ఎఐ విప్లవంతో లబ్ధిపొందబోతున్నాం. రాజకీయ పార్టీగా మేం డిజిటల్ లైబ్రరీ, విశ్లేషణాత్మక సమాచారం కోసం ఎఐ వినియోగిస్తున్నాం, అసెంబ్లీలో అర్థవంతమైన చర్చల కోసం ఎఐ టూల్‌ను ఉపయోగిస్తాం. ఎఐ ఆధారిత గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తున్నాం. ఈజ్ ఆఫ్ లివింగ్ కు ప్రాధాన్యతనిస్తున్నాం. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. రాయలసీమలోని అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ప్రకాశం జిల్లాలో సిబిజి, గుంటూరు!! కృష్ణా జిల్లాలో క్వాంటమ్ వ్యాలీ, గోదావరి జిల్లాల్లో ఆక్వా, ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా, లాజిస్టిక్ పరిశ్రమలకు ప్రాధాన్యత నిస్తున్నాం. డిటి లు (డార్లర్ ఆఫ్‌ఇంటెంట్స్) నైతికతతో మెరుగైన పాలసీలను అమలు చేయడంలో మాకు సహాయం అందించింది. పాలసీలను సరైన దిశలో నడిపించడంలో, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. సిఎలు ఆంధ్ర ప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్‌గా నిలవాలన్నారు. టారిఫ్ వార్ కారణంగా భారత్ నష్టపోకుండా కొత్త మార్కెట్లను అన్వేషించాలి. ఈజ్ ఆఫ్ లివింగ్ కు ప్రాధాన్యతనిస్తూ మనమిత్ర ద్వారా 700రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. పరిపాలన వ్యవహారాల్లో ఎఐ వినియోగానికి సంబంధించి టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ తో ఒప్పందం చేసుకున్నాం. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మేం ఏర్పాటుచేసిన వర్కింగ్ గ్రూపులో చేరి మీవంతు సూచనలు, సలహాలు అందించాలన్నారు. ప్రస్తుత శాసనసభలో 50శాతం మంది కొత్తవారు, మంత్రివర్గంలో కూడా 17మంది కొత్తవారే. ఆంధ్రప్రదేశ్ ను నెం.1గా తీర్చిదిద్దేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. రాష్ట్రాభివృద్ధిలో సిఎలు ప్రముఖ పాత్ర పోషించాలి. విశాఖపట్నంలో అకౌంటింగ్, ఆడిటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేసేందుకు ఐసిఎఐ చొరవచూపాలి. సిటీ ఆఫ్ డెస్టినీ మాత్రమే కాదు...మీరు కేవలం రికార్డు కీపర్లు మాత్రమే కాదు... భారతదేశ నిర్మాణ రూపకర్తలు. విశ్వసనీయమైన గణాంకాలు ఏదేశ అస్థిత్వానికి అభివృద్ధి సాధిస్తుందన్నారు. సంపదను పరిరక్షి ంచడమే కాదు దానిని సృష్టించే మార్గాలను అన్వేషించాలన్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పారదర్శకత, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో ముందుకు సాగుతోంది. ఐటి, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోంది. రాష్ట్రాభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలు అందించాల్సిందిగా మంత్రి లోకేష్ పిలు పునిచ్చారు. రాబోయే నాలుగేళ్లలో విశాఖనగరం రూపురేఖలు మార్చేసి మీ రుణం తీర్చుకుంటామని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసిఎఐ ఉపాధ్యక్షులు ప్రసన్నకుమార్, సదరన్ రీజియన్ వైస్ చైర్మన్ ముప్పాళ్ళ సుబ్బారావు, ఐసిఎఐ విశాఖ బ్రాంచి ప్రతినిధులు అందవరపు శ్రీధర్, రామానాయుడు, పట్నాల లోకేష్, ఉజ్వల, లీలా వరప్రసాద్, గురుమూర్తి, రాంబాబు, వృత్తి నిపుణులు పాల్గొన్నారు.

# భారీగా పంట నష్టం

>> ఏకధాటిగా కురవడంతో జనాలు ఇబ్బందులు పడ్డారు. జనాలు ఇంటి నుండి బయటకు వచ్చే పరిస్థితి లేకుండా ఉండడంతో తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. అల్లూరి జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. కొన్నిచోట్ల కొండచరియలు విరిగిపడటంతో రాకపోకలు స్తంభించాయి. పెదబయలు మండలం గిన్నెలకోట పంచాయతీ ఇనుపతీగల వద్ద కొండచరియ విరిగిపడింది. కొండచరియలు విరిగి పడటం వల్ల గిన్నెలకొట్ట -ఇనుపతీగల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వాటిని పునరుద్దరించే పనిలో అధికార యంత్రాంగం పడింది. హుకుంపేట మండల కేంద్రంలో ఓ భారీ వృక్షం పాఠశాలపై పడింది. విద్యార్థులు సెలవు కారణంగా ఈ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. మారేడుమిల్లి మండలం బొడ్లంక వద్ద పెళ్లిరేవు వాగు ఉధృతంగా ప్రవహి స్తోంది. దాదాపు 40 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పెదబయలు మండలం కిమిడిపల్లి పంచాయతీ వద్ద గేదెగడ్డ పొంగి ప్రవహిస్తోంది. మెట్ట, మాగాణి, వాణిజ్య పంటలకు అనుహ్యాంగా దెబ్బతగిలింది. ఎన్నడు లేని రీతిలో ఈ ఖరీఫ్ ఆరంభంలో పునాసను వానలు కారణంగా కొల్పోయిన రైతులు, అనుహ్యాంగా మరో పర్యాయం వర్షాలు భారీగా కురవడంతో ఢీలా పడ్డారు. అరటి తోటలు దారుణంగా దెబ్బతిన్నాయి. తమలపాకు, కూరగాయ తోటలు, మిర్చి. పత్తి దారుణంగా దెబ్బతిన్నాయి. ప్రాథమిక అంచనాల మేరకు ఉమ్మడిజిల్లాలో 2000హెక్టారుల్లో మెట్ట, వాణిజ్య పంటలు దెబ్బతి న్నాయి. మొక్కజొన్న వేరుశనగ తుడిచి పెట్టుకుని పోయాయి. గుంటూరు జిల్లాలో 300 హెకార్డుల్లో పంట నష్టం జరిగిందంటున్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాలో మాగాణి, చెరకు దెబ్బతిన్నాయి. ఉత్తరాంధ్రలో దాదాపు అన్ని రకాల పంటలకు నష్టం వాటిల్లింది. కృష్ణా, గోదావరి ఉమ్మడి జిల్లాల్లో వరదల ప్రభావం ఆక్వారంగంపై తీవ్రంగా ఉంది.

**తగ్గుముఖం పడుతున్న వరద:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నదిలో వరద ప్రవాహం తీవ్రమవుతోంది. ఈ నేపథ్యంలో విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్‌కు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ నిన్న మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసారు. తాజాగా శుక్రవారం కృష్ణానది వరద ప్రవాహం తగ్గటంతో ప్రమాద హెచ్చరికను ఉపసంహరించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం బ్యారేజ్‌లోకి 3,94,790 క్యూసెక్కుల నీరు వచ్చిందని తెలిపారు. ఈ వరద నీటిని నియంత్రించేందుకు ప్రకాశం బ్యారేజ్‌లోని 66 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. శ్రీశైలం డ్యాం వద్ద ఇన్ ఫ్లో 2.95, ఔట్ ఫ్లో 3.37 లక్షల క్యూసెక్కులు, నాగార్జునసాగర్ వద్ద ఇన్ ఫ్లో 2.52, ఔట్ ఫ్లో 2.47 లక్షల క్యూసెక్కులు, పులిచింతల వద్ద ఇన్ ఫ్లో 2.29, ఔట్ ఫ్లో 2.10 లక్షల క్యూసెక్కులు, ప్రకాశం బ్యారేజ్ వద్ద ఇన్ ఫ్లో ,ఔట్ ఫ్లో 3.94 లక్షల క్యూసెక్కులు, ధవళేశ్వరం వద్ద ఇన్ ఔట్ ఫ్లో 6.59 లక్షల క్యూసెక్కులుగా ఉన్నట్లు ఎండీ ప్రఖర్ జైన్ చెప్పుకొచ్చారు. భద్రాచలం వద్ద ప్రస్తుతం 35.3 అడుగుల నీటిమట్టం, కూనవరం వద్ద 17.06 మీటర్లు, పోలవరం వద్ద 11.45 మీటర్లు నీటిమట్టం ఉన్నట్లు తెలిపారు. భారీ వర్షాలు, నదుల ప్రవాహం దృష్ట్యా వినాయక నిమజ్జనాల్లో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఎండీ ప్రఖర్ జైన్ సూచిస్తున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పెరుగుతున్న గోదావరి, కృష్ణా నదుల ప్రవాహం నేపథ్యం లో నది పరివాహక ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు.. ఏదైనా.. సమస్య ఉంటే.. వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. అలాగే.. అటవీ ప్రాంతాల ప్రజలు వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని ఆయన వెల్లడించారు.

## ఉరకలేస్తున్న గోదావరి ఉపనదులు..

>> గౌతమి, వైనతేయ, వశిష్టలు వరద నీటితో ఉరకలెత్తి ప్రవహిస్తున్నాయి. వీటి ప్రభావంతో కోనసీమ మరోసారి వరద గుప్పెట్లో చిక్కుకోనుంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గంలో ఈ ఏడాదిలో మూడోసారి వరద పోటు తొంగి చూస్తోంది. దీంతో పశ్చిమగోదావరి జిల్లా కనకాయలంక, కోనసీమ జిల్లా చాకలిపాలెం కాజ్వేల పైకి వరద నీరు చేరడంతో లంక గ్రామాల వాసులు పడవలపై ప్రయాణం సాగిస్తున్నారు. మామిడికుదురు మండలం అప్పనపల్లి కాజ్వే, అయినవిల్లి మండలం ఎదురు బిడియం కాజ్వేల పైకి వరద నీరు చేరేందుకు సిద్ధంగా ఉంది.

# ప్రపంచం ఆశలు భారత్‌పైనే..

>> ప్రభుత్వపరంగా పారదర్శకమైన విధానాలను అవలంభిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్ మార్కెట్లు భారీ రాబడిని అందిస్తున్నాయని, తమకు బలమైన బ్యాంకింగ్ రంగం, 700 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఉన్నాయని వివరించారు. అణుశక్తి, గ్రీన్ ఎనర్జీ, ఆటోసెక్టార్‌లో రెండు దేశాలు మరింత కలిసికట్టుగా పనిచేయాలని మోడీ సూచించారు. జపాన్ ఓ టెక్ పవర్‌హౌస్, భారత్ ప్రతిభకు కేంద్రమని ప్రధాని మోదీ అన్నారు. ఈ రెండు కలిసిపోతే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయక త్వం వహించగలవని పేర్కొన్నారు. ఏఐ, సెమీకండక్టర్, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారతదేశం సాహసోపేతమైన, ప్రతిష్టాత్మకమైన చర్యలు తీసుకుంది. జపాన్ సాంకేతికత, భారతదేశ ప్రతిభ కలిసి పనిచేస్తే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించగలవు. 2030వరకు 500 గిగావాట్ల పునరుత్పాదక శక్తి, 2047 కల్లా 100 గిగావాట్ల అణువిద్యుత్ సాధనను లక్ష్యంగా భారత్ నిర్దేశించుకుంది. సోలార్ సెల్స్ అయినా, గ్రీన్ హైడ్రోజన్ అయినా భాగస్వామ్యం కోసం అపార అవకాశాలు ఉన్నాయి. స్వచ్ఛ ఇంధనం, పర్యావరణ అనుకూల భవిష్యత్తుపై సహకారం కోసం జాయింట్ క్రెడిట్ మెకానిజంపై భారత్‌జపాన్ ఒక ఒప్పందంపై సంతకం చేశాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు. జపాన్ ఆధునిక సాంకేతికత, భారత ప్రతిభ కలిస్తే రెండు దేశాలు ఆర్థిక సంబంధాలు విస్తృతంగా అభివృద్ధి చెందుతాయని జపాన్ ప్రధాని షిగెరూ ఇషిబా అన్నారు. అనేక జపాన్ కంపెనీలు మేక్ ఇన్ ఇండియాలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ సహకారం ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. నేడు సంతకం చేసిన కొత్త ఒప్పందాలు జపాన్ భారత్‌లో పెట్టు బడులు పెంచాలన్న సంకల్పానికి నిదర్శనం. ఇది రెండుదేశాలపై ఆధారపడి ఉన్న బలమైన సరఫరా గొలుసును నిర్మిస్తు న్నట్టు స్పష్టం చేస్తోందని అన్నారు. జపాన్ ప్రధాని ఇషిబా ఆహ్వానం దాదాపు ఏడు సంవత్సరాల తర్వాత ప్రధాని మోడీ ఈపర్యటనకు వచ్చారు.

# వచ్చేస్తోంది బుల్లెట్ రైలు

>> మీదుగా వెళ్ళనుంది. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల మీదుగా కూడా బుల్లెట్ రైళ్ళు పరుగులు పెట్టేలా హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్ రైలు కారిడార్ ఎలైన్‌మెంట్‌కూ ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ రెండింటి నిర్మాణంతో రెండు తెలుగు రాష్ట్రాల ముఖ చిత్రమే మారిపోనుంది. మెట్రో నగరాల మధ్య బుల్లెట్ రైళ్ళు నడిపేందుకు కేంద్రం హైస్పీడ్ ఎలివేటెడ్ కారి డార్లు నిర్మిస్తుండగా, ఇందులో ఏపీ మీదుగా హైదరాబాద్-చెన్నై , హైదరాబాద్-బెంగుళూరు కారిడార్లకు చోటు కల్పించారు. ఈ రెండు కారిడార్ల లోనూ హైదరాబాద్ నుంచి శంషాబాద్ వరకు 38.5 కి.మీ. కామన్‌గా ఉండనుంది. అక్కడి నుండి చెన్నై, బెంగుళూరు వైపు వేర్వేరు కారిడార్లు ఉంటాయి. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్ కోసం 744.57 కి.మీ., 839.5 కి.మీ., 749.5 కి.మీలతో మూడు ఎలైన్‌మెంట్ల్‌ను పరిశీలించి, ఇందులో 744.5కి.మీ ఎలైన్‌మెంట్‌ను ప్రాథమికంగా ఖరారు చేశారు. ఇందులో తెలంగాణాలో ఆరు, ఏపీలో ఎనిమిది, తమిళనాడులో ఒక స్టేషన్ నిర్మిస్తారు ఇది హైదరాబాద్ పరిధిలోని... హైదరాబాద్-ముంబయి హైస్పీడ్ రైలు కారిడార్ నుంచి మొదలై శంషాబాద్, నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం, కోదాడ మీదుగా వచ్చి సీఆర్డీయే మీదుగా గుంటూరు వైపు వెళ్తుంది. అక్కడ నుండి చీరాల వైపు వెళ్ళి విజయవాడ-చెన్నై రైల్వేలైన్‌కు సమాంతరంగా చెన్నై వెళుతుంది. తెలంగాణలో 236.48కి.మీ., ఏపీలో448.11 కి.మీ. తమిళనాడులో 59.98 కి.మీ. వెళ్తుంది. ఇది నేరుగా చెన్నైకి కాకుండా తిరుపతి మీదుగా వెళ్ళేలా ఎలైన్‌మెంట్‌లో మారిస్తే తిరుపతి వెళ్ళే వారికి ప్రయోజనకరమనే చర్చ వచ్చింది. గూడూరు నుంచి తిరుపతి మీదుగా చెన్నై వెళ్ళేలా మారిస్తే... కారిడార్ పొడవు మరో 53.5కి.మీ. పెరగనుంది. అప్పుడు నాయుడుపేట, తడలు ఈ పరిధిలో ఉండవు. ఈ ప్రాజెక్ట్‌లో రెండు వరసల లైన్(డబుల్ ట్రాక్), లూప్‌లైన్లు, సైడింగ్స్ కలిపి మొత్తం 1419.4కి.మీ.ట్రాక్ నిర్మించాలి. హైదరాబాద్-బెంగుళూరు హైవేకి సమాంతరంగా. లైన్ ఉంటుంది, హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్‌రైలు కారిడార్‌కు 576.6కి.మీ., 558.2 కి.మీ., 621.8 కి.మీతో మూడు ఎలైన్‌మెంట్‌లు పరిశీలించారు. ఇందులో 576.6 కి.మీ.ఎలైన్‌మెంట్‌ను ప్రాథమికంగా ఎంపిక చేశారు. ఇదిచాలా వరకు ప్రస్తుతమున్న హైదరాబాద్-బెంగుళూరు హైవేకి సమాంతరంగా వెళ్తుంది. తెలంగాణలో 4, ఏపీలో 6, కర్ణాటకలో 3స్టేషన్లు నిర్మిస్తారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ సమీపంలో కియా పరిశ్రమ, అనుబంధ పరిశ్రమలు ఉండటంతో అక్కడ దుద్దేబండ వద్ద స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో తెలంగాణలో 218.5కి.మీ., ఏపీలో 263.3కి.మీ., కర్ణాటకలో 94.80 కి.మీ. మేర ట్రాక్ నిర్మిస్తారు. హైదరాబాద్-అమరావతి-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు మధ్య బుల్లెట్ రైళ్ళ కారిడార్లు పూర్తయ్యి. బెంగుళూరు-చెన్నై మధ్య చేపట్టే బుల్లెట్ రైలు ప్రాజెక్టులు అందు బాటులోకి వస్తే హైదరాబాద్, అమరావతి, చెన్నై, బెంగుళూరునగరాల మధ్య బుల్లెట్ రైళ్ళ చతుర్భుజి వచ్చినట్లు అవు తుంది. దీనివల్ల ఈ నగరాల మధ్య గంట నుంచి రెండు గంటల్లోనే చేరుకునే అవకాశం కలగనుంది.

## రుషికొండపై మంత్రివర్గ ఉప సంఘం

**విజయవాడ, ఆగస్టు29, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలోని రిషికొండలో గత ప్రభుత్వం నిర్మించిన రిసార్ట్ వినియోగానికి అధ్యయనం చేసి, సిఫార్సులు చేసేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంత్రివర్గ ఉపసంఘంలో పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఆర్థికశాఖ మంత్రి పయ్యా వుల కేశవ్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామిని నియమించారు. పర్యాటక, యూత్ అడ్వాన్స్‌మెంట్, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మంత్రి వర్గ ఉపసంఘానికి కన్వీనరుగా వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# 6లేన్ల రహదారి నిర్మాణం

>> 3 ఉచిత గ్యాస్ సిలిండర్ ల సరఫరా, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికీ 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు., తల్లికి వందనం పథకం కింద రాష్ట్రంలో 68 లక్షల మంది మహిళలు లబ్ధి పొందుతున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద రాష్ట్రంలో ఉన్న బస్సులలో 74 బస్సులను కేటాయించారని, చిన్న చిన్న పనులు చేసుకునే మహిళలు రూ.1500 నుంచి రూ.2000 నెలవారీ ఖర్చులు ఆదా కావాలని, ఆ డబ్బులు వేరే విధంగా ఉపయోగించుకోవాలన్నారు గతంలో మచిలీపట్నం -విజయవాడకు నాలుగు వరుసల జాతీయ రహదారిని నిర్మించేందుకు కృషి చేశామన్నారు. అలాగే నేడు మచిలీపట్నం -విజయవాడకు ఆరు వరుసల జాతీయ రహదారి నిర్మించేందుకు కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీతో మాట్లాడామన్నారు. రూ. 2600 కోట్ల వ్యయంతో ఆ రహదారి మంజూరు చేయడం జరిగిందన్నారు. మచిలీపట్నం నుండి రేపల్లె వరకు 45 కిలోమీటర్ల రైల్వే లైన్ పొడిగింపు కార్యరూపం దాల్చిందని, ఇందుకోసం 3 నెలల క్రితం కేంద్ర మంత్రితో మాట్లాడామని అన్ని ప్రయత్నాలు చేశామని 2 సంవత్సరాలలో పూర్తి చేయడానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ రైల్వే లైన్ కోసం పోరాటం చేసిన బందరు నివాసి కొక్కిలిగడ్డ కోదండరామయ్య నేడు చనిపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందన్నారు. రాష్ట్రంలో 10,500 బస్సులు ఉండగా అందులో 75 8,500 బస్సులను మహిళల కోసం ఉచిత బస్సు పథకానికి కేటాయించామన్నారు. అనంతరం మహిళా లబ్ధిదారులకు మంత్రివర్యులు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, ఆర్టిసి ఆర్ఎం వెంకటేశ్వర్లు, డిఎం పెద్దిరాజు, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్, కార్పొరేటర్లు అనిత, సమతాకీర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్లు గొర్రెపాటి గోపీచంద్, రొండి కృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ కాశీ విశ్వనాథ్, పలువురు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిన్నెల్లి సోదరులకు హైకోర్టులో ఎదురుదెబ్బ

>> నిందితులు ఓ రెస్టారెంట్‌లో సమావేశమై హత్యకు కుట్రపన్నారన్నారు. హత్య ఘటనలో పాల్గొన్న వ్యక్తులతో పిన్నెల్లి సోదరులు ఫోన్‌లో మాట్లాడారని, వాటికి సంబంధించి సాంకేతిక ఆధారాలు న్నాయన్నారు. సర్పంచ్ పదవికి పోటీ చేస్తే తాము మద్దతిస్తామని ఏ1 నిందితుడికి పిన్నెల్లి సోదరులు హామీ ఇచ్చారన్నారు. వాస్తవాలను వెలికి తీయాలంటే వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృ ష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిలను కస్టడీలోకి తీసుకొని విచారించాల్సి ఉందన్నారు. బెయిలిస్తే సాక్షులను ప్రభావితం చేస్తారన్నారు. ముందస్తు బెయిలు పిటిషన్లను కొట్టేయాలని కోరారు. ఫిర్యాదు దారుడు తోట ఆంజనేయులు తరఫున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎంను పగలగొట్టిన చరిత్ర పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. గండ్లపాడు గ్రామంలో 2022లో చోటు చేసుకున్న ఓహత్య కేసులో పిటిషనర్ల పాత్ర ఉందన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎఫ్‌ఐఆర్ లతో పేర్లు లేకుండా చేసుకున్నారన్నారు. పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి సార్వత్రిక ఎన్నికల తర్వాత పరారీలో ఉన్నారని తెలిపారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టేయండి అని కోరారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ కేసులో పిటీషనర్లను ఇరికించారని పిటీషనర్ల తరపున న్యాయవాది వాదనలు వినిపించారు. వాదనలు విన్న అనంతరం పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

## రక్తహీనత నివారణలో రాష్ట్రానికి జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం

>> రక్తహీనత తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా తీసుకున్న చర్యలతో ఏపీకి జాతీయ స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు లభించింది. జాతీయ స్థాయిలో తొలి స్థానంలో రాష్ట్రాన్ని నిలిపిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, మే, జూన్‌నెల (తొలి త్రైమాసికం)ల్లో రక్తహీనత నియంత్రణకు రాష్ట్ర ప్రభు త్వాలు, కేంద్రపాలిత రాష్ట్రాలు తీసుకున్న చర్యలను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సమీక్షించింది. ఐఎఫ్ ఏమాత్రలు, సిరప్ పంపిణీ ప్రాతిపదికన రాష్ట్రాల వారీగా ర్యాంకులను ప్రకటిం చింది. ఇందులో ఆంధ్రప్రదేశ్, హర్యానా, తెలంగాణ రాష్ట్రాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు లభించాయి.



శుక్రవారం తిరుపతిలో జరిగిన సదస్సులో పాల్గొన్న దక్షిణభారత ఐపిఎస్ అధికారులు

# సమష్టిగా సైబర్ నేరాల కట్టడి

>> తీరప్రాంత భద్రతను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రధాన మౌలిక సదుపాయాలు కల్పించుకుని తీరప్రాంత భద్రతపై ప్రత్యేక దృష్టి సారిద్దామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదేశాలమేరకు ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ (ఆర్‌పిసిసి)సమావేశం తిరుపతిలో శుక్రవారం సాయంత్రం ప్రారంభమైంది. తెలుగురాష్ట్రాల డిజిపిలు, అదనపు డిజిలతోబాటు తమిళనాడు, కర్నాటక, కేరళ, కేంద్రపాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ ,లక్షద్వీప్, పుదుచ్చేరిలకు చెందిన సీనియర్ పోలీసు అధికారులు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు బిఎస్ఎఫ్, సిఆర్‌పిఎఫ్, సిబిఐ, ఎన్ఐఎ, ఎన్‌సిబి, ఇడి, ఎఫ్ఆర్ఆర్ఒ, ఐడి, డిఆర్ఐ, ఐ4సిలకు సంబంధించిన పోలీసు అధికారులు, అనంతపురం రేంజి డిఐజి షీముషి బాజ్‌పేయి, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపి డిజిపి హరీష్‌కుమార్‌గుప్త మాట్లాడుతూ పోలీసు నేర కేసులకు సంబంధించి విచారణ, దర్యాప్తు త్వరితగతిన పూర్తిచేయడానికి ఫోరెన్సిక్ పరిశోధనలు ప్రాధాన్యత ఉందన్నారు. నేడు సమాజంలో ప్రజలను అమాయకులను పీడిస్తున్న సులభంగా మోసంచేస్తున్న సైబర్ నేరస్థులు, మోసాలపై పోలీసుశాఖ సాంకేతికతను వినియోగించుకుని ప్రజలకు న్యాయం చేయడంతోబాటు అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. పలు రకాల నేరాలపై అంతర్‌రాష్ట్రంలోని పోలీసు అధికారులు సమన్వయంగా సమాచారాన్ని అందిపుచ్చుకుని పనిచేయాలని, అప్పుడు అనుకున్న ఫలితాలను రాబట్టవచ్చున్నారు. దక్షిణభారతదేశంలో ఎదుర్కొంటున్న సవాళ్ళను పోలీసుశాఖ ధీటుగా పనిచేయాలన్నారు. అనంతరం ఆయా రాష్ట్రాల డిజిపిలు తమతమ రాష్ట్రాల పరిధిలో నేరాల కట్టడి, నేరస్థులకు చెక్ పెట్టడం వంటి అంశాలపై చర్చించారు. ఇలాంటి సమావేశాల ద్వారా భవిష్యత్తులో రాష్ట్రాల మధ్య సహకారం మరింత బలోపేతం అవుతుందని ,ప్రజల భద్రత పట్ల స్వస్థత, పరిరక్షణలో సమగ్ర ఫలితాలు సాధ్యమవుతాయని డిజిపి గుప్త తెలిపారు. ఈ సమావేశంలో కేరళ డిజిపి రావాడ చంద్రశేఖర్, పుదుచ్చేరి కేంద్రపాలిత డిజిపి శాలినీసింగ్, 8మంది అదనపు డిజిపిలు, 9మంది ఐజిలు, 12మంది డిఐజిలు, 16మంది ఎస్పీలు పాల్గొన్నారు.

# విశాఖ బీచ్‌లో డబుల్ డెక్కర్లు

>> పర్యాటకులు ప్రయాణం చేయవచ్చని సీఎం చంద్రబాబు ప్రకటించారు. పౌరులు, పర్యాటకులు పర్యావరణ హితంగా ప్రవర్తించాలని, తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. విశాఖ బీచ్‌లను ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు పౌరులంతా సహకరించాలని కోరారు. మరోవైపు గత పాలకులు విశాఖను రాజధాని చేస్తామని చెప్పినా, వారి అవసరం లేదని ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. రోడ్లపై గుంతలు పెట్టిన పాలకులు వాటిలోనే కొట్టుకుపోయారని విమర్శించారు. ప్రస్తుతం విశాఖ ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విశాఖలో డేటా సెంటర్, సీ కేబుల్ ఏర్పాటు కాబోతున్నాయని, ఈ కేబుల్ ద్వారా విశాఖ ప్రపంచంతో అనుసంధానం అవుతుందని తెలిపారు. దీని ద్వారా విశాఖ భారత్‌కే టెక్నాలజీ హబ్‌గా ఎదుగుతుందని అన్నారు. మహిళలకు సురక్షిత నగరంగా విశామహిళలకు సురక్షిత నగరంగా విశాఖ ఎంపిక కావడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం తెలిపారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి మెట్రో నగరాలతో పోటీ పడుతూ విశాఖ మహిళలకు సురక్షిత చిరునామాగా మారిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, హోంమంత్రి శ్రీమతి వంగలపూడి అనిత, టూరిజం శాఖ మాత్యులు కందుల దుర్గేష్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ బాబు, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఫిల్మ్ నగర్ భూ కేటాయింపుపై లోకేష్ హామీ

**మధురవాడ, ఆగస్టు 29:** వైజాగ్ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ భూ కేటాయింపు దస్త్రంలో దొర్లిన పొరపాటు సరి చేస్తామని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. మధురవాడ వి కన్వె న్షన్‌లో ఫిల్మ్ నగర్ ప్రతినిధులు శుక్రవారం లోకేష్‌ను కలిశారు. ఫిల్మ్ ఇండస్ట్రీ విశాఖ రావాలనే ఉద్దేశంతో 2015లో ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారని చెప్పారు. తిమ్మాపురం రామానాయుడు స్టూడియో వద్ద 5ఎకరాల భూమిని లీజు పద్ధతిన ఏడాదికి రూ.10లక్షలకు కేటాయించారు. అయితే లీజు గడువును ఆ ఉత్తర్వుల్లో ఎక్కడా పేర్కొనకపోవడంతో సాంకేతక సమస్య వచ్చింది. దీనిపైభీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇప్పటికే తనతో మాట్లాడారని లీజు గడువును నిర్దేశిస్తూ 5 ఎకరాల భూమిని కేటాయిస్తామని లోకేష్ ప్రకటించారు. లోకేష్ ను కలిసిన వారిలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ అధ్యక్షుడు చంద్రమోళి ప్రసాద్ (కిన్ను), కోశాధికారి బాలాజీ, కమిటీ ప్రతినిధులు శ్రీహరి, హరివర్మ ఉన్నారు.

## లబ్ధి చేకూర్చాలి

>>అన్నారు. సంవత్సరానికి 7కోట్లు రాష్ట్రానికి ఆదాయం వచ్చే రుషికొండపై కోటి రూపాయలు కేవలం కరెంటుకే వెచ్చించే స్థితికి తెచ్చారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్యాలెస్ నిర్మాణంలో అవకతవకలు జరిగాయిని తెలుగుదేశం, జనసేన పార్టీలు గతంలో ఆరోపణలు చేశాయన్నారు. ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. భవనంలోని బెడ్‌రూమ్స్ బాత్‌రూమ్ లను ఆయన పరిశీలించారు. గతంలో హరిత రిసార్ట్స్ ఉన్నప్పుడు రూ.7కోట్ల ఆదాయం వచ్చేదని మంత్రి దుర్గేష్ తెలిపారు. నిర్వహణ కింద రూ.కోటి బకాయిలున్నాయన్నారు. ఎన్జీటీ లో కేసు నడుస్తుందని అధికారులు తెలిపారు. రుషికొండ భవనంపై అసెంబ్లీలో చర్చ జరగా లని పవన్ సూచించారు. ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా పరిశీలించాలన్నారు. ప్యాలెస్ ను అలాగే వదిలేస్తే ప్యాడెపోతుందన్నారు. సాధ్యమైనంత త్వరలో దీనిని వినియెాగం లోకి తీసుకు వస్తామన్నారు. నిర్మాణం పూర్తయింది. కనుక దీనియోగిస్తే మంచిదన్నారు. రూ.450 కోట్లు దీనికి వెచ్చించారు. దానికి తగినట్లుగా వచ్చే ఆదాయమార్గాన్ని వెతకాలన్నారు. దీని ద్వారా టూరిజానికి ఆదాయం రావాలని తెలిపారు.

## తాడిపత్రి మాజీ ఎంఎల్‌ఎ కేతిరెడ్డి పెద్దారెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట

**విజయవాడ, ఆగస్టు29, ప్రభాతవార్తప్రతినిధి:** తాడిపత్రి మాజీ ఎంఎల్‌ఏ కేతిరెడ్డి పెద్దారెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. తాడిపత్రికి వెళ్లేందుకు కేతిరెడ్డి పెద్దారెడ్డికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులు కొనసాగుతా యని ఆదేశాలు ఇచ్చింది సుప్రీంకోర్టు. ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇచ్చింది సుప్రీంకోర్టు. కేతిరెడ్డి పెద్దారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాస నం. విచారణ చేపట్టింది ఈ సందర్భంగా పెద్దారెడ్డి పిటిషన్‌పై విచారణను ముగించింది సుప్రీంకోర్టు. పెద్దారెడ్డి భద్రతకు అవసరమైన అన్ని ఖర్చులు తామే భరిస్తామని కోర్టుకు చెప్పారు పెద్దారెడ్డి తరపు న్యాయవాదులు. ఈ విషయాన్ని ధర్మాసనం పరిగణనలోకి తీసుకున్నది. పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు అనుమతి ఇస్తూ ఈ విచారణ ముగించింది.

## వారం - వర్జ్యం

30-08-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
సప్తమి రా.10.46
విశాఖ మ.2.36
వర్జ్యం : రా.7.07-8.51
దు.తె.5.57-7.33
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** శ్రమకు తగిన ఫలితాలు ఎక్కువగా చేతికి అందుతాయి. వాహనయోగం.

**వృషభం :** స్త్రీ సంతాన విషయమై విశేషంగా శ్రమించి సత్ఫలితాలు సాధిస్తారు.

**మిథునం:** చెప్పుకోదగిన మార్పు ఆలోచనాధోరణిలో ఏర్పడుతారు. వృత్తి, ఉద్యోగపరంగా రాణిస్తారు.

**కర్కాటకం :** ఎదుటివారిని బాగా అంచనా వేయగలుగుతారు. తద్వారా లాభపడతారు.

**సింహం:** జీవితభాగస్వామితో రాజీ ధోరణి అవలంభించడం మేలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కన్య :** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. శుభవార్తలు అందుకుంటారు.

**తుల :** సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**వృశ్చికం:** ఆస్తి వ్యవహారాలు మీకు అనుకూలంగా మారే అవకాశాలు సూచిస్తున్నాయి.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలలో స్తబ్ధత ఏర్పడినా చెప్పుకోదగ్గ నష్టం వాటిల్లదు.

**మకరం:** కోర్టుకేసులనుండి బయట పడతారు. దీర్ఘకాలిక సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటారు.

**కుంభం:** సంఘసేవా కార్యక్రమాలపై ఆసక్తి చూపుతారు. వివాదాలకు, కోప తాపాలకు దూరంగా ఉండండి.

**మీనం :** భవిష్యత్తులో వాటి తాలూకా లాభాలు అందుతాయి. వాహనాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## తెలుగు వారిగా గిడుగు రామ్మూర్తికి రుణపడి ఉన్నాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగువారిగా మనమంతా గిడుగు రామ్మూర్తి పంతులు భాషాభ్యుతికి చేసిన సేవలు మరువలేని ఏపీ సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.,'ఎక్స్' వేదికగా తెలుగు వారందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.సామాన్యుల వాడుక భాషలో గ్రంథ రచన జరగాలని ఉద్యమించిన గిడుగు వెంకట రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆ మహానుభావుని కారణంగానే ఈ రోజు మనం ఎన్నో పుస్తకాలు,పత్రికలను మనకు అర్థమయ్యే తెలుగులో చదవగలుగుతున్నామన్నారు. తెలుగు వారిగా మనందరం ఆయనకు రుణపడి ఉన్నామని చెప్పారు. గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకోవాలన్నారు.

**తెలుగు వెలగాలి, తెలుగు భాష వర్ధిల్లాలి : నారా లోకేష్**

తెలుగు వెలగాలి,తెలుగు భాష వర్ధిల్లాలి అని మంత్రి నారా లోకేష్ అన్నారు. తెలుగు భాషా ఉద్యమకర్త గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు వికాసానికి ఆయన చేసిన సేవలను స్మరించుకోవాలన్నారు. ప్రపంచ వ్యాప_ంగా ఉన్న తెలుగువారందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



## సర్పంచ్‌ల ఖాతాల్లో త్వరలో రూ,1,121కోట్లు ఆర్థిక సంఘం నిధులు

- గౌరవవేతనం పెంపునకు సిఎం చంద్రబాబు హామీ

**తిరుపతి,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వం సర్పంచ్‌ల నిధులను రూపాయి కూడా విడుదల చేయకుండా పక్కదారి పట్టించిందని, కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రెండవ విడతగా 1,121 కోట్లరూపాయలు నిధులు సర్పంచ్‌ల ఖాతాల్లో జమకానుందని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వైవి బాబూ రాజేంద్రప్రసాద్ తెలిపారు. అంతేగాక సర్పంచ్‌లకు త్వరలోనే గౌరవవేతనం కూడా పెంచుతామని సిఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. తిరుపతి పర్యటనలో భాగంగా శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. కేంద్రంనుండి ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘంద్వారా పంపిన నిధులు గత ప్రభుత్వం రూపాయి కూడా సర్పంచుల ఖాతాల్లో జమచేయలేదన్నారు. 8,669కోట్ల రూపాయలు దారిమళ్ళించి పంచాయతీలను ,సర్పంచ్‌లను భ్రష్టుపట్టించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తొలివిడతగా 991కోట్ల రూపాయలు నిధులను సర్పంచుల ఖాతాల్లో జమచేసిందన్నారు. రెండోవిడతగా త్వరలోనే 1,121 కోట్ల రూపాయలు సర్పంచుల ఖాతాల్లో జమకానుందని రాజేంద్రప్రసాద్ తెలిపారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులైన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, ఎంపిపిలు, జడ్పీఛైర్మన్‌లు గౌరవ వేతనం కూడా పెంచేందుకు సిఎం హామీ ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలోని సర్పంచులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిధులు విడుదల చేసే వరకు పంచాయతీరాజ్ ఛాంబర్ ,సర్పంచుల సంఘం కృషి చేస్తుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు 4,600కోట్ల రూపాయలతో గ్రామాల్లో రోడ్లు,డ్రైనేజీ పనులుకు నిధులువిడుదల చేయడం పట్ల సిఎం చంద్రబాబుకు,

డిసిఎం పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్య నారాయణరెడ్డి తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ గౌరవ అధ్యక్షుడు పునులూరు నరేంద్ర, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగంశెట్టి సుబ్బరామయ్య, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మురళి, చుక్కా ధనంజయ్‌యాదవ్, అనిల్ పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## శేషాచలంలో ఔషధ వనాల అభివృద్ధి

- యేడాదిలో 20వేల మొక్కలు నాటడం లక్ష్యం

**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంఅటవీప్రాంతాన్ని పూర్తిగా పచ్చదనం పెంపొందించడంతోబాటు పర్యావరణం పరిరక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకారం చుట్టింది. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో శేషాచలంఅడవిని, తిరుమల అటవీప్రాంతాన్ని మరింత పచ్చదనం పెంపొందించే చర్యలు చేపడుతున్నారు. తిరుమలలో అటవీ వృక్షసంపద,మానవ వన్యప్రాణుల సంఘర్షణ నివారణ చర్యలపై టిటిడి జెఇఒ



వీరబ్రహ్మం,డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడుతో ఇఒ శ్యామలరావు సమీక్షించారు. గత ఏడాది తిరుమలలో చేపట్టిన వృక్షారోహణ కార్యక్రమాలు, అకేసియా ఆరికులిఫార్మిస్ వృక్షాల స్థానంలో స్థానిక వృక్షజాతుల పెంపకం, ఔషధవనాల వృద్ధి, సుస్థిర అటవీపునరుద్ధరణ చర్యలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. గత ఏడాదిలో లక్ష్యంగా పెట్టుకున్న 20వేల మొక్కల్లో ఇప్పటివరకు రావి, తాండ్ర, ఉసిరి,వెలగ,జువ్వి, మర్రి,నేరేడు,ఎర్రచందనం వంటి జాతులు 7వేల మొక్కలు నాటడం జరిగిందన్నారు. వన్యప్రాణుల కదలికల్లో భాగంగా అలిపిరి–తిరుమల మార్గాల ఇరువైపులా 60 ట్రాప్‌కెమెరాలు, 31 సౌరశక్తితోనడిచే యాక్టివ్ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వన్యప్రాణుల కదలికలపై పర్యవేక్షణ ఉందన్నారు. తిరుమలకు సమగ్ర పర్యావరణ సుస్థిర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

## తెలుగువారందరికి చిరస్మరణీయుడు గిడుగు

- కథల సంపుటిని ఆవిష్కరించిన ఎపి ఎన్జీఒ అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్



అరవింద కథల సంపుటిని ఆవిష్కరిస్తున్న ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్

**విజయవాడ, ఆగస్టు29,ప్రభాత వార్తప్రతినిధి:** గ్రాంధిక భాషను సరళ భాషగా, జనం వాడుక భాషగా తీర్చిదిద్దిన వ్యావహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి తెలుగువారందరికీ చిరస్మరణీయుడేనని ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. స్థానిక బందరు రోడ్డులో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో గిడుగు జయంతి కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యాసాగర్ గిడుగు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాల్లో వున్న శాసనాల లిపిని స్వతంత్రంగా నేర్చుకుని ఎన్నో చారిత్రక అంశాల్ని వెలికి తీసిన భాషాపండితుడు గిడుగు అన్నారు. మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ మాట్లాడుతూ తెలుగు మాసపత్రికను స్థాపించి శాస్త్రీయ వ్యాసాలతో నడిపి, వీరేశలింగం, చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి వంటి ఉద్దండ కవుల్ని వ్యావహారిక భాషా ఉద్యమం వైపు నడిపించిన పత్రికా భాషోద్యమ నాయకుడు, సంఘసంస్కర్త గిడుగు వెంకట రామమూర్తి అని అన్నారు. ఈ సందర్భంగా కనుమరుగవుతున్న అనుబంధాలను ఉమ్మడి కుటుంబాల్లో పునరుజ్జీవింపజేసే 19 కథలతో జ్యోతి మువ్వల రచించిన అరవింద కథల సంపుటిని అలపర్తి విద్యాసాగర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ చొప్పా రాఘవేంద్రశేఖర్, ఏపీఎన్జీవో పశ్చిమ కృష్ణా అధ్యక్షుడు డి. సత్యనారాయణ రెడ్డి గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా క్రీడాకారులకు భారీగా ప్రోత్సాహకాలు

: మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

విజయవాడ, ఆగస్టు 29, ప్రభాతవార్తప్రతినిధి: అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందచేయనున్నట్లు మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ప్రకటించారు. 43 మంది క్రీడాకారులకు రూ.4.09 కోట్ల ప్రోత్సాహకాలు ప్రభుత్వం ప్రకటించడం పట్ల మంత్రి రాంప్రసాద్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారుల విజయాలకు సిఎం చంద్రబాబునాయుడు పట్టం కట్టాకన్నారు. క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ క్రీడాకారులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ల క్ష్యమని ఆయన ప్రకటించారు. క్రీడాశాఖ తరపున సిఎం చంద్రబాబుకు ఆయన ధ్యవాదాలుతెలిపారు.

## కామన్వెల్త్ దేశాల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో అజయ్‌బాబుకు బంగారు పతకం



వల్లూరు అజయ్ బాబు

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), ఆగస్టు 29 ప్రభాతవార్త:** గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో జరుగుతున్న కామన్వెల్త్ దేశాల వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం కొండవెలగాడ గ్రామానికి చెందిన వల్లూరు అజయ్ బాబు బంగారు పతకం సాధించి భారతదేశ కీర్తి ప్రతిష్టలు పెంచాడు. అజయ్‌బాబు ఈ పోటీలలో 79 కిలోల కేటగిరిలో పాల్గొని స్నాచ్‌లో 152 కేజీలు, క్లీన్ అండ్ జర్క్‌లో 183 కేజీలు మొత్తంగా 335 కిలోలు బరువు ఎత్తి ఈ బంగారు పతకం సాధించాడు. బంగారు పతకం సాధించిన అజయ్ బాబును గ్రామ పెద్దలు దంతులూరి అజయ్ బాబు, మొయిద సత్యనారాయణ (శ్రీను), గదల సన్యాసినాయుడు, బంగారమ్మ, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు బెల్లాన లక్ష్మి, చల్లా రాము, సీనియర్ క్రీడాకారుడు, అంతర్జాతీయ పతక విజేత వల్లూరు శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

## చంద్రబాబు లీడర్ షిప్ వల్లే రాష్ట్రానికి గ్లోబల్ పరిశ్రమలు: నారా లోకేష్

**విశాఖపట్నం, ఆగస్టు 29:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజనరీ లీడర్ షిప్ వల్లే ఆర్సెలర్స్ మిట్టల్, గూగుల్ వంటి గ్లోబల్ కంపెనీలు రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. విడిభాగాల నుంచి పోటీతత్వం వరకు భారతదేశ ఏరో స్పేస్ తయారీ, ఎంఆర్ఓ రంగాలను వేగవంతం చేయడం అనే అంశంపై భారత విమానయాన మంత్రిత్వశాఖ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ), సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మ్యానుఫాక్చరర్స్ సంయుక్త ఆధ్వర్యాన విశాఖ నోవా టెల్ హోటల్ జరిగిన సదస్సులో మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో పరిశ్రమ ప్రముఖులు, గ్లోబల్ ఒరిజినల్ ఎక్విప్ మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ (ఓఇఎమ్స్), ఎంఎస్ఎంఇలు, విద్యావేత్తలు, ఏరోస్పేస్, రక్షణరంగ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... చంద్రబాబు గారు శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని ప్రారంభించినపుడు 5వేల ఎకరాలు ఎందుకని కొందరు విమర్శలుచేశారు, ఈరోజు తెలంగా రాష్ట్ర జిఎస్ డిపిలో 11శాతం ఒక్క శంషాబాద్ ఎయిర్ పోర్టు వల్లే ఆ రాష్ట్రానికి సమకూరుతోంది. ఇప్పుడు అదే విజనరీ నేతృత్వంలో మనకు భోగాపురం ఎయిర్ పోర్టు రాబోతోంది. దీనిద్వారా ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. ప్రధాని మోడీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేతృత్వంలో ప్రస్తుతం ఎపిలో డబుల్ ఇంజన్ సర్కారు పనిచేస్తోంది, సుందరమైన విశాఖనగరంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టమ్ అందుబాటులో ఉంది. విజన్ 2047 లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రతిఏటా 15శాతం వృద్ధిరేటు సాధించాల్సి ఉంది. స్పష్టమైన విజన్ తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం అడుగులు వేస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు మూడు ముఖ్యమైన అనుకూలతలు ఇక్కడ ఉన్నాయి. ఒకటి విజనరీ లీడర్ షిప్, రెండోది అనుభవజ్ఞులైన యువ నాయకత్వం, మూడవది స్టార్టప్ రాష్ట్రం. చంద్రబాబుగారి విజన్, సమర్థ నాయకత్వంలో ఎపి పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతుంది. ఎపి ఏరోస్పేస్, డిఫెన్స్ సలహాదారుగా సతీష్ రెడ్డి లాంటి ప్రముఖులు కీలకమైన సలహాలు అందిస్తుండగా, సాయికాంత్ వర్మ లాంటి యువ ఐఎఎస్ అధికారులు పెట్టుబడులను పర్యవేక్షిస్తున్నారు.

భారతదేశ చరిత్రలో అత్యంత పిన్నవయస్కుడైన రామ్మోహన్ నాయుడు లాంటి యువనాయకత్వం ఎపిలో ఉంది. అక్టోబర్ లో ఆర్సెలర్స్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఆసియా లోనే అతిపెద్దదైన గూగుల్ డాటా సెంటర్ కు రాబోతోంది. పునరుత్పాదక ఇంధన రంగంలో వేగంగా అడుగులు వేస్తున్నాం.

## జగన్ మోడీకి దత్తపుత్రుడు, అందుకే సిబిఐ గొంతు నొక్కేస్తున్నారు : షర్మిల

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ మోదీకి దత్తపుత్రుడని అందుకే సీబీఐ ఆయన విషయంలో మెతక వైఖరిని ప్రదర్శిస్తుందని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఆరోపించారు. మోదీ చేతిలో సీబీఐ కీలు బొమ్మ అని.. జగన్ కోసం మోదీ సీబీఐ గొంతు నొక్కారని అన్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుపైసంచలన కామెంట్స్ చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆమె.. వివేకా హత్య విషయంలో మళ్లీ దర్యాప్తు ఎందుకు చేపట్టవద్దని ప్రశ్నించారు. వై నాట్? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఒకటే పోరాటం అని.. ఇంత వరకు న్యాయం జరుగలేదన్నారు.



## ఎస్సీ వర్గీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం

- మహానాడు జాతీయ అధ్యక్షుడు రత్నాకర్

**రాజాం (విజయనగరం జిల్లా), ఆగస్టు 29 ప్రభాతవార్త:** రాజాం ప్రాంతీయ ప్రెస్ క్లబ్‌లో ఎస్సీలు వర్గీకరణ అంశంపై శుక్రవారం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రత్నాకర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ఎస్సీలను వర్గీకరించడం రాజ్యాంగ విరుద్ధమని, అవేమి లెక్కచేయకుండా రాజకీయ సౌలభ్యం కోసం వారికి ఇష్టం వచ్చినట్లుగా రాజ్యాంగ సవరణ చేస్తూ ఎస్సీ ఉప కులాలుగా విభజించి వారి మధ్య చిచ్చుపెట్టే పరిస్థితులను సృష్టిస్తున్నారని ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఈ ఎస్సీ వర్గీకరణ కుట్రలో భాగంగా కేవలం మాల కులస్తులు మాత్రమే నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఎస్సీ వర్గీకరణ విషయంలో ముఖ్య పాత్ర పోషించిన బిజెపి ముఖ్య నేతలు కక్ష కట్టి ఈ విధంగా చేస్తుండడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వాలపై ధ్వజమెత్తారు.తక్షణమే ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వర్గీకరణ ఆపకపోతే రాష్ట్రంలో వాడవాడలా ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాలకు అల్టిమేటం జారీ చేశారు. ఈ సమావేశంలో దళిత సంఘ నాయకులు జరజాన నీలయ్య, రామప్పడు, తవిటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభిమాని రాజేశ్వరి పట్ల మెగాస్టార్ చిరంజీవి ఆత్మీయ స్పందన



**ఆదోని ఆగస్టు 29 ప్రభాతవార్త :** మహోన్నతమైన వ్యక్తిత్వం, యెనలేని సేవాతత్వంతో కోట్లాది మంది అభిమానుల గుండెల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించిన మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన మానవత్వాన్ని చాటారు.ఆంధ్రప్రదేశ్‌లోని ఆదోని పట్టణానికి చెందిన చిరంజీవి వీరాభిమాని రాజేశ్వరి, మెగాస్టార్ ని కలవాలనే కలతో సైకిల్‌పై హైదరాబాద్‌కు సాహసోపేత ప్రయాణం మొదలుపెట్టారు. ఎన్నో శారీరక, మానసిక సవాళ్లు ఎదురైనా చిరంజీవిపై వున్న అపారమైన అభిమానమే ఆమెను విజయవంతంగా ముందుకు నడిపింది. ఈ విషయం తెలుసుకున్న మెగాస్టార్ చిరంజీవి, రాజేశ్వరిని హృదయపూర్వకంగా ఆహ్వానించారు. ఆమె అంకితభావానికి, తనను చేరుకోవడానికి చేసిన కృషికి చలించిపోయిన చిరు, ఒక చిరస్మరణీయ జ్ఞాపకాన్ని ఇచ్చారు.

ఆ సందర్భంలో రాజేశ్వరి, మెగాస్టార్ కి రాఖీ కట్టగా, ఆమెకు ఆశీస్సులు అందించి అందమైన సాంప్రదాయ చీరను బహుమతిగా ఇచ్చారు.ఈ సమావేశంలో ప్రధాన ఘట్టం చిరంజీవి తన మానవతా విలువలను చాటిన విధానం. రాజేశ్వరి పిల్లల విద్య కోసం, వారి భవిష్యత్ లో వెలుగునింపడం కోసం పూర్తి స్థాయి ఆర్థిక సహాయం అందించనున్నట్లు హామీ ఇచ్చారు చిరు. తన అభిమానులను కేవలం అభిమానులుగానే కాక, కుటుంబ సభ్యుల్లా చూసుకునే చిరంజీవి గొప్ప మనసుకు ఇది మరొక ఉదాహరణగా నిలిచింది. సినిమాల్లోనే కాదు, నిజ జీవితంలో కూడా చిరంజీవి మెగాస్టార్ అని చాటి చెప్పింది.

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధుల నియామకం

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులను నియమించిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ జాబితాను విడుదల చేశారు. వాకాటి నారాయణరెడ్డి(నెల్లూరు),పూడి తిరుపతిరావు(శ్రీకాకుళం),సాదినేని యామినీశర్మ,షేక్ బాజీ(ఎన్టీఆర్), పెద్దిరెడ్డి రవికిరణ్(కాకినాడ),ముళ్ళపూడి రేణుక(పశ్చిమ గోదావరి), వినూషారెడ్డి(కర్నూలు) కె.సుహాసినీ ఆనంద్(విశాఖపట్నం,నల్లా పవన్‌కుమార్(అంబేద్కర్ కోనసీమ),జల్లి మధుసూధన్(తిరుపతి),కెబీఎన్‌బీ నరసింగరావు(కర్నూలు),డి.శ్రీనివాస్(గుంటూరు),వంగల శశిభూషణ్‌రెడ్డి (కడప), చిరువోలు బుచ్చిరాజు(మచిలీపట్నం)లను నియమించినట్లు ప్రకటించారు.

భారత ప్రభుత్వం
ఆర్థిక మంత్రిత్వ శాఖ, రెవెన్యూ శాఖ, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ & కస్టమ్స్,
నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ & నార్కోటిక్స్,
పాలసముద్రం

ప్రకటన
కస్టమ్స్ బ్రోకర్ల పరీక్ష, 2026 కొరకు నోటీసు

ఆగస్టు, 2025

1. సవరించిన కస్టమ్స్ బ్రోకర్ల లైసెన్సింగ్ నిబంధనలు (CBLR), 2018 ప్రకారం కస్టమ్స్ బ్రోకర్‌గా వ్యవహరించడానికి లైసెన్స్‌ల జారీ కోసం ఆన్‌లైన్ రాత పరీక్షకు హాజరు కావడానికి భారతీయ పౌరుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి. నిబంధనల కాపీ www.cbic.gov.in మరియు www.nacin.gov.in లలో అందుబాటులో ఉంది.
2. అన్ని దరఖాస్తులను CBLMS పోర్టల్ (https://cblms.gov.in) లో ఆన్‌లైన్ మోడ్‌లో మాత్రమే సమర్పించాలి. దరఖాస్తుదారులు ఇప్పటికే నమోదు చేసుకోకపోతే CBLMS పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. CBLMS పోర్టల్‌లోకి లాగిన్ అయిన తర్వాత, దరఖాస్తుదారులు "F కేటగిరీ పరీక్ష & లైసెన్స్" దరఖాస్తును సమర్పించాలి. CBLMS లో రిజిస్ట్రేషన్ కోసం మరియు "F కేటగిరీ పరీక్ష & లైసెన్స్" దరఖాస్తు ఫారమ్‌ను పూరించడానికి వివరణాత్మక వినియోగదారు మాన్యువల్‌లు CBLMS పోర్టల్‌లో https://cblms.gov.in -> నాలెడ్జ్ సెంటర్ -> హెల్ప్ మాన్యువల్ & FAQs" పేజీలో **"F కేటగిరీ పరీక్ష మరియు లైసెన్స్ అప్లికేషన్ (పార్ట్ I) కోసం యూజర్ మాన్యువల్" మరియు "F కేటగిరీ పరీక్ష మరియు లైసెన్స్ అప్లికేషన్ (పార్ట్ II) కోసం యూజర్ మాన్యువల్"** అనే శీర్షికలతో అందుబాటులో ఉన్నాయి.
3. దరఖాస్తుదారులు దరఖాస్తు ఫారమ్ నింపేటప్పుడు పాలసీ విభాగాన్ని జాగ్రత్తగా ఎంచుకోవాలి. దరఖాస్తు ఫారమ్‌ను పూర్తి మరియు ఖచ్చితమైన సమాచారంతో నింపి సమర్పించడం చాలా అవసరం, ఎందుకంటే దీనిని ఒకసారి మాత్రమే సమర్పించవచ్చు. **పూర్తి "F కేటగిరీ పరీక్ష & లైసెన్స్" దరఖాస్తును 14.10.2025 నుండి 13.11. 2025 వరకు 24:00 గంటల వరకు సమర్పించాలి.**
4. దరఖాస్తుదారుడు "F కేటగిరీ పరీక్ష & లైసెన్స్" దరఖాస్తు ఫారమ్‌లో ఆన్‌లైన్‌లో లేదా పైన పేరా 3లో సూచించిన విధంగా పాలసీ విభాగంలో మాన్యువల్ చలాన్ ద్వారా రూ.500/- (ఐదు వందల రూపాయలు మాత్రమే) రుసుము చెల్లించాలి మరియు ఈ మాన్యువల్ చలాన్ కాపీని "F కేటగిరీ పరీక్ష & లైసెన్స్" దరఖాస్తులో అప్‌లోడ్ చేయాలి. రుసుము విజయవంతంగా చెల్లించకుండా ఏ దరఖాస్తు అంగీకరించబడదు.
5. దరఖాస్తు చేసుకునే ముందు, దరఖాస్తుదారులు దరఖాస్తు యొక్క పూర్తి వివరాలను నిర్ధారించుకోవాలి. అసంపూర్ణ దరఖాస్తులను సంక్షిప్తంగా తిరస్కరించాలి.
6. దరఖాస్తుదారు సమర్పించిన ఏదైనా సమాచారం తప్పు అని తేలితే, దరఖాస్తు తిరస్కరించబడుతుంది లేదా లైసెన్స్ (జారీ చేయబడితే) రద్దు చేయబడుతుంది.
7. CBLMS పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ లేదా దరఖాస్తు ఫారమ్ నింపడం గురించి ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే, దయచేసి పైన పేరా 3లో పేర్కొన్న విధంగా సంబంధిత పాలసీ విభాగాన్ని వెంటనే సంప్రదించండి. అన్ని పాలసీ విభాగాల సంప్రదింపు వివరాలు CBLMS పోర్టల్‌లోని https://cblms.gov.in మమ్మల్ని సంప్రదించండి" పేజీలో అందించబడ్డాయి.
8. రాత పరీక్ష సిలబస్ CBLR, 2018 యొక్క నిబంధన 6(7) ప్రకారం ఉంటుంది.
9. పరీక్షకు హాజరు కావడానికి అర్హులైన దరఖాస్తుదారుల పేర్లు 08.12.2025 నాటికి సంబంధిత కమిషనరేట్ నోటీసు బోర్డు మరియు/లేదా వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడతాయి.
10. రోల్ నంబర్లు, అడ్మిట్ కార్డులు మరియు పరీక్షా వేదికలకు సంబంధించిన సమాచారం CBIC మరియు NACIN వెబ్‌సైట్‌లలో <GSTP/CBLR Exam> ఐకాన్/ట్యాబ్ కింద అందుబాటులో ఉంచబడుతుంది. అడ్మిట్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవడానికి లింక్ కూడా అందులో అందించబడుతుంది. పరీక్ష తేదీకి 12 రోజుల ముందుగానే అర్హత కలిగిన దరఖాస్తుదారులకు అడ్మిట్ కార్డులను ఇమెయిల్ ద్వారా కూడా పంపుతారు. రాత పరీక్ష మార్చి 2026లో జరుగుతుంది.
11. అభ్యర్థులు హిందీ లేదా ఇంగ్లీషులో సమాధానం రాయవచ్చు.
12. ఉత్తీర్ణులైన అభ్యర్థులను మౌఖిక పరీక్షకు పిలుస్తారు, దీనికి ప్రత్యేక సమాచారం పంపబడుతుంది.
13. అర్హత మరియు దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన ఏవైనా సందేహాల కోసం, దయచేసి వెబ్‌సైట్‌లలో (www.cbic.gov.in మరియు www.nacin.gov.in) అందుబాటులో ఉన్న నిబంధనలను చూడండి లేదా సమీపంలోని కస్టమ్స్ కమిషనరేట్‌ను సంప్రదించండి. CBLMS పోర్టల్‌లో దరఖాస్తుల సమర్పణకు సంబంధించిన సందేహాల కోసం, అభ్యర్థులు పోర్టల్‌లో అందుబాటులో ఉన్న యూజర్ మాన్యువల్‌ను చూడవచ్చు లేదా cblms-helpdesk@gov.in వద్ద CBLMS హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించవచ్చు. అదనంగా, దరఖాస్తు సమర్పణ ప్రారంభ తేదీ నుండి పరీక్ష తేదీ వరకు cblr-nacinpsm@gov.in అనే ఇ-మెయిల్ చిరునామాలో ప్రత్యేక NACIN హెల్ప్‌లైన్ కూడా పనిచేస్తుంది.

Dr. M. సుబ్రమణ్యం
డైరెక్టర్ జనరల్

CBC 15502/11/0005/2526

కెనరా బ్యాంక్ Canara Bank
Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 8331011695.
ఇ-మెయిల్ : armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది.30.09.2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం : తేది.30.09.2025, మ॥02.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 30.09.2025, మ॥ 12.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/ NEFT ద్వారా తేది: 30.09.2025, మ॥ 12.00 గం.లలోగా పొందుపరచి జమ చేయాలి.

| ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్నీ ఖాతాలు ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడకు బదిలీ చేయడమైనవి) | ఆస్తి వివరములు | రిజర్వు ధర (రూ.లలో) | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
|---|---|---|---|
| ఏఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ మెస్సర్స్ బ్రిక్ వరల్డ్, ప్రొప్రయిటర్ : శ్రీ మాగంటి శ్రీమన్నారాయణ, తండ్రి : గోపాలరావు బకాయి మొత్తం : రూ.3,05,59,134.84 పై + వడ్డీ + ఇతర ఖర్చులు | రిజిష్టర్డు గిఫ్ట్ డీడ్ నెం.4578/2015 ప్రకారం శ్రీ మాగంటి శ్రీమన్నారాయణ, తండ్రి : గోపాలరావు గారి పేరున కలదు: కృష్ణాజిల్లా, మచిలీపట్నం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, గూడూరు మండలం, గూడూరు గ్రామం, సర్వే నెం. 443/3, డి.నెం. 6/25 లోని 150 చ॥గ॥లు విస్తీర్ణం గల ఆస్తి. హద్దులు: డీడ్ ప్రకారం. | రూ. 9.50 లక్షలు | రూ. 0.95 లక్షలు |

ఆస్తి తనిఖీ తేది & సమయం : తేది.26.09.2025, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ : 8331011695.

బ్యాంకుకు తెలిసిన / తెలియని బకాయిలు / ట్యాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతో పాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్న వాటికి రూ.10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్న వాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ.50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసే లోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనలు కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి : మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ (baanknet). వెబ్‌పోర్టల్ : "https://baanknet.com/eauction-psb", హెల్ప్‌డెస్క్:7046612345/6354910172/8291220220/9892219848/8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది : 26-08-2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

వార్త


కోపంగా ఉన్నప్పుడు నీవు ఏ పనీ చేయొద్దు,
అప్పుడు అన్నీ పొరపాట్లే చేస్తావు.

-బల్తజాన్

# సుంకాల 'సమరం'!

భారత దేశ వాణిజ్య రంగంలో సుంకాల ప్రహసనం మొదలైంది. రష్యా చమురుతో ముడిపెట్టి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌ను చిన్నబుచ్చాలని చేస్తున్న ప్రయత్నమే ఈ సంకల మోత. అసలు కారణం ఏదైనా అమెరికా వాదన లోప భూయిష్టంగా ఉంది. ఈ విషయమై భారత్ కార్పొరేట్ వర్గాల్లో అసహనం వ్యక్తమోతోంది. ఇదేదీ తేలికగా తీసుకునే విషయం కానే కాదని ఇంటా బయట నుంచి భారత్ కి సూచనలందుతున్నాయి. అమెరికా భారత్ మీద రుద్దనున్న అనేకానేక సుంకాలు భారతీయ వాణిజ్యానికి పక్కలో బల్లెంలా గుచ్చుకుంటున్న విషయం సర్వులకూ విదితమే. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితికి ట్రంప్ సుంకాల పోటీయే కారణం. ఈ భారీ సుంకాలు స్టాక్ మార్కెట్‌ను విపరీతంగా కుదిపేస్తు న్నాయి. నిన్న మొన్నటి వరకు భారత్ ఎగుమతులపై 25 సరిపెట్టుకున్న ట్రంప్ బుధవారం నుంచి మరో 25 శాతం వడ్డించారు. దాంతో గత రెండు రోజులుగా సెన్సెక్స్ 1555 పాయింట్లు పతనమయ్యాయి. రూ69 లక్షల కోట్లు మార్కెట్ సంపద ఆవిరైంది. ట్రంప్ టారిఫ్‌ల ప్రభావంతో ప్రస్తుతం మార్కెట్లో అన్నీ ప్రతికూలతలే ఎదురవుతున్న తరుణంలో కార్పొరేట్ వర్గాలను నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆశిష్ కుమార్ చౌహాన్ ఊరడించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధానంగా అమెరికా సుంకాల పోటుతో రొయ్యలు, తోలు, జెమ్స్, జ్యువెలరీ కంపెనీల షేర్లు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. త్వరలో భారత్ ప్రపంచం లోనే మూడో ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న తరుణంలో అమెరికా సుంకాలు ఆశనిపాతంలా పరిణమించాయి. ఇలాంటి పరిస్థితుల్లో కూడా కార్పొరేట్ కంపెనీలు అమెరికా సుంకాలను తట్టుకుని నిలబడగలమన్న భరోసాతో ఉన్నాయి. అమెరికా భారత్ ఎగుమతులపై సుంకాలు వేసి ఇబ్బంది పెట్టడం ఒక విధంగా భారత మేలుకొలుపు అని రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ వ్యక్తం చేశారు. ఏ ఒక్క దేశం మీద అతిగా ఆధారపడకూడదని ఈ ఉదంతం సూచిస్తోందని ఆయన అభిప్రాయం. అందుకే కేవలం భారత్‌నే సుంకాలతో వేధించడం అమెరికా అవివేకాన్ని తెలియ చేస్తోందని పలువురు ఆర్థిక శాస్త్రవేత్తలు సైతం వ్యాఖ్యా నిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చైనా, జపాన్, యూరప్, వంటి అన్ని దేశాల్లోనూ సమాన స్థాయిలో వాణిజ్య సంబంధాలు ఏర్పరచుకోవడం ద్వారా భారత్ ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుంతుంతుందన్నది వారి విశ్వా సం. మాస్కో యుద్ధానికి భారత్ పరీక్ష సహకారం అందిస్తోందని ట్రంప్ ప్రధాన సలహాదారు, ప్రముఖ ఆర్థిక వేత నవారో వ్యాఖ్యానించడాన్ని చూస్తే భారత విస్మయం చెందుతోంది. రష్యా ఉక్రెయిన్ యుద్ధం భారత అండదండలతోనే జరుగుతోందన్న అపవాదు కూడా ఆశ్చర్యపరుస్తోంది. రష్యా నుంచి చౌకగా చమురు కొనుగోలు చేస్తూ రష్యాకు భారత్ ఆర్థిక అవసరాలు తీరుస్తోందని అమెరికా ఆరోపణ. అందుచేతనే రష్యా అధ్యక్షుడు పుతిన్ దిగి రావడం లేదని, ట్రంప్ వంది మాగదులు అమెరికన్లలో విస్తృత వ్యాప్తి చేస్తున్నారు. రష్యా నుంచి భారత చమురు కొనడం ఆపివేస్తే భారతపై ట్రంప్ వడ్డించిన సుంకాలు ఉపసంహారణకుఅవకాశం ఉందని వారు భారత్ కు సూచిస్తున్నారు. ఈ టారిఫ్ ల సమస్య పరిష్కారానికి ఇరు దేశాల మధ్య సంప్రదింపులకు ఇప్పటికీ మార్గాలు తెరిచే ఉన్నాయని అమెరికన్ చట్టసభ విదేశీ వ్యవహారాల కమిటీ పేర్కొంది. రష్యా నుంచి చౌకగా చమురు లభిస్తున్నందునే కొనుగోలు చేస్తున్నామని భారత్ వివరించిన అమెరికా వితండ వాదం తగ్గనే లేదు. అమెరికాతో ద్వైపాక్షిక ఒప్పందం పేరిట వాణిజ్య ఒప్పందం ఖరారైనా అందులో వినాశకర అంశాలుండవన్న గ్యారంటీ ఏమీ లేదు. ఆ ఒప్పందంలో భారతీయ రైతాంగానికి నష్టం చేసే అంశాలను అనుమతించేదిలేదని ప్రధాని నరేంద్ర మోదీ ఏనాడో స్పష్టం చేశారు. అమెరికాకు రైతన్న ప్రయోజనాలు తాకట్టు పెట్టబోమని చెప్పారు. ఇదిలా ఉండగా అందుకే దేశ గౌరవం మర్యాదలే ముఖ్యమని, దౌత్య విధానాలను పాటించకుండా ట్రంపు సుంకాల వడ్డింపు ఆయుధాన్ని ఎన్నుకోవడం తప్పని మారుతి సుజుకి ఇండియా ఛైర్మన్ ఆర్ సి భార్గవ్ విమర్శించారు. ట్రంపు సుంకాలతో దెబ్బతిన్న నఎగుమతి కంపెనీలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవడం ఆహ్వానించదగిన పరిణామం. దీనికోసం ఆరేళ్ల పాటు అమలులో ఉండే విధంగా రూ. 25 వేల కోట్ల నిధులతో ఎగుమతుల ప్రోత్సాహక కమిషన్ ను ఏర్పాటు చేయబోతున్నారు. ఒకపక్క పాకిస్థాన్‌కు సర్వవేళలా అభయహస్తమందిస్తూ భారతను చీకాకు పెట్టడంలో అమెరికా పాత్ర తక్కువేమీ కాదు. రష్యా చమురుకూ, ఉక్రెయిన్ యుద్ధానికి మోకాలికి బోడి గుండుకు ముడిపెట్టినట్లు బ్లాక్ మెయిలింగ్, బెదిరింపు ధోరణిని అవలంబిస్తున్న ట్రంప్ మార్గాన్ని ఎవరూ హర్షించడం లేదు. రష్యా నుంచి చమురు కొనుగోలు భారత్ ఆపనూ లేదు. అమెరికాకు తలొగ్గి భారత మార్కెట్ కు అత్యంత వినాశకర వాణిజ్య ఒప్పందాన్ని అంగీకరించను లేదు. దౌత్యపర సంబంధాల ద్వారానే అమెరికాను ఒప్పించగల చాణక్యాన్ని ప్రదర్శించి సానుకూల ఫలితాలను దేశానికి అందివ్వగలుగుతుంది. ట్రంప్ ధోరణి ఆత్మహత్య సదృశ మని అమెరికన్ ఆర్థిక వేత్త రిచర్డ్ వోల్ఫ్ కూడా హెచ్చరిం చారు. ఈ నేపథ్యంలో భారత్ అమెరికా మైత్రి కొనసాగించే దౌత్యవేత్తలను రంగంలోకి దింపాల్సిన అవసరం ఉంది.

చదరంగంలో మాదిరిగానే
జీవితంలో కూడా ముందు చూపు
ఎంతో అవసరం.



వి.జాన్సన్

ధైర్యం ఒక ఆయుధం. దాన్ని
పట్టుకుంటే అసాధ్యాలన్నీ
సుసాధ్యాలౌతాయి.



జార్జి. ఎలియట్

## ప్రజావాక్కు



### మార్వాడీ గోబ్యాక్ నినాదం సరికాదు

దేశంలో ప్రజలు, వ్యాపారులు ఏ రాష్ట్రంలోనైనా ఉపాధి పొందే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది. భారత పౌర సత్వం కలిగిన వారు తిరిగి ఏ రాష్ట్రంలో కూడా స్థానిక పౌరసత్వం పొందవలసిన అవసరం లేదు. నిరుద్యోగులు, వ్యాపారులు, సాంకేతిక నిపుణులు తమకు ఎక్కడైతే మెరుగైన ఉపాధి లభిస్తుందో అక్కడికి వెళ్లి చట్టాలకు లోబడి తమ కార్య కలాపాలను కొనసాగించుకోవచ్చు. ఈ విషయంలో ఎటువంటి అనుమానాలు అవసరం లేదు. అయితే ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మార్వాడీ గోబ్యాక్ అనే నినాదం పుట్టుకువచ్చింది. ఈ నినాదానికి రాజకీయాలు తోడు కావడంతో ప్రస్తుతం ఈ అంశం ఎక్కువగా అం దరి ప్రచారంలో ఉంది. గతంలో ఒక మాజీ న్యాయ మూర్తి వైశ్యులు స్మగ్లర్లుగా పేర్కొన్నారు. అప్పట్లో ఈ అంశం తెగ వైరల్ అయ్యింది. కొందరు వైశ్యులు తమ వ్యాపారాల విషయంలో కొంత భయాం దోళనలకు గురైయ్యారు. కొంతకాలానికి ఇది సద్దుమణిగింది. ప్రస్తుతం అదే వైశ్యులను రెచ్చగొడుతూ మార్వాడీలపై గోబ్యాక్ నినాదాన్ని లేవనెత్తారు. ఇటు వైశ్యులు కాని, అటు మార్వాడీలు కాని నిబంధనలకు వ్యతిరేకంగా వ్యాపారాలు నిర్వహించినా, వ్యవహరించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి అనేక దర్యాప్తు సంస్థలు ఉన్నాయి. న్యాయస్థానాలు ఉన్నాయి. ఇటు మార్వాడీల్లో, అటు వైశ్యులు ఒకరిద్దరు అక్రమాలకు పాల్పడి ఉండవచ్చు. అయితే దీనిని మొత్తం ఆయా కులాలకు వర్తింపచేయడం సరికాదు. వ్యాపారులు ప్రజలకు మోసం చేసే విధంగా వ్యాపారం చేస్తే కనుక్కోలేని అమాయకత్వం ప్రస్తుతం ప్రజల్లో లేదు. ఎక్కడైతే తక్కువ ధరలకు, నాణ్యత కలిగిన వస్తువులు దొరుకుతాయో ప్రజలు అక్కడికి వెళతారు. డీమార్ట్, రిలయన్స్, అమేజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఎన్ని కార్పొరేట్ సంస్థలు వచ్చిన స్థానిక వ్యాపారులను దెబ్బతీసిన సందర్భాలు లేవు. ఎవరి వ్యాపారం వారిది. వ్యాపారాల్లో ముఖ్యంగా కావాల్సింది నాణ్యత, ప్రజల నమ్మకం. దీనిని ప్రామాణికంగా తీసుకుని చేసే ఏ వ్యాపారమైనా, కార్యకలాపాలైనా ఏ ఒక్కరూ అడ్డుకోలేరు. ఇది చరిత్ర చెప్పిన సత్యం.

- మోహన్‌రాయ్, హైదరాబాద్

### టివిలు కట్టెయవలసి వస్తోంది

టి.వి. లలో ప్రసారమయ్యే డిబేట్లలో అన్ని పార్టీల ప్రతినిధులు, రాజకీయ విశ్లేషకులు పాల్గొంటారు. యాంకర్లు అడిగే ప్రశ్నలకు వారు సమాధానం చెప్పాలి. కానీ వారిలో క్రమశిక్షణ లోపిస్తోంది. ఒకరు మాట్లాడుతుంటే మరోకరు అనవసరంగా కలగజేసుకుని గట్టిగా మాట్లాడుతుంటారు. అప్పుడప్పుడు మూడో వ్యక్తి కూడా తన అభిప్రాయాన్ని వెలుబుచ్చు తుంటారు. ఒకరి తరువాత ఒకరు మాట్లాడాలని తాను వారికి మరల అవకాశమిస్తానని యాంకర్లు మర్యాదగా మందలిస్తున్నా వినిపించుకోరు. టి.వి.ల ముందు కూర్చుని వినేవారికి ఈ గోల భరించ లేనంతగా ఉన్నది. టి.వి.లు కట్టెయవలసి వస్తోంది. వినేవారి మనోభావాలు యిలా ఉన్నాయని యాంకర్లు ముందుగా యీ లేఖను వారికి చదివి చెప్పి దారిలోకి తేవటానికి ప్రయత్నించవలెను.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### రైళ్ల సంఖ్యను పెంచాలి

ప్రపంచంలో ఎక్కువ జనాభా కలిగిన దేశం మన భారతదేశం 1853 వ సంవత్సరంలో భారతదేశంలో రైలు ప్రయాణం ప్రారంభం అయినది. 140 కోట్లకు పైగా జనాభా కలిగిన దేశంలోని ప్రజలు వివిధ పనుల నిమిత్తం ప్రయాణ సాధనాలలో ప్రధానమైన రైలు మార్గం ముఖ్యమైనది. జనాభా పెరిగిన నిష్పత్తిలో వారి ప్రయాణాల అవసరాల నిమిత్తం ప్రస్తుతం ఉన్న రైళ్ల సంఖ్యతో పాటుగా మరికొన్ని రైళ్లను ప్రారంభించాలి. ప్రతి రైల్వే స్టేషన్ లో ప్రస్తుతం ఆగుతున్న రైళ్లతోపాటుగా ప్రజల యొక్క ప్రయాణ అవస రాల నిమిత్తం నూతన రైళ్లకు ప్రతి రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ ఉండాలి. ప్రతి రైళ్లకు రైలు భోల సంఖ్య కూడా పెంచాలి. గ్రామాల విస్తీర్ణాన్ని బట్టి రైల్వే ట్రాక్ కు సమీపంలో ఉన్న గ్రామాలలో కొన్ని చోట్ల కూడా నూతనంగా రైల్వే స్టేషన్ లను ఏర్పాటు చేసి మరికొన్ని గ్రామాలకు రైలు ప్రయాణ సౌకర్యం కల్పించాలి.

-డా. ఈ. వెంకటేశ్వర్లు . నెక్కొండ

### సమస్యలను తక్షణం పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోప్రతీసోమవారం కలెక్టర్లు, ఎస్పీలు నిర్వ హించే స్పందనకు వచ్చే సమస్యలను తక్షణం తక్కువ సమ యంలో పరిష్కరించేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకో వాలి. ప్రజలు వారివారి ఎన్నో సమస్యలను పరిష్కరించుకునేందుకు స్పందనకు వస్తూ ఉంటారు.

-డి. చాంద్ బాషా, కర్నూలు

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# ప్రకృతితో పరాచికాలు వద్దు

*మొన్న ఆ మధ్య చైనాలో ప్రకృతి సృష్టించిన విలయం ఇందుకు సజీవ సాక్ష్యంగా చెప్పవచ్చు. సాంకేతికంగా, ఆర్థికంగా, ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతి ముందు తలవచక తప్పలేదు. ఒక్క చైనాయే కాదు ప్రపంచంలోని అనేక దేశాలు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్నా చితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతుంది. ముంబాయి నగరానికి అయితే ప్రతి వర్షాకాలంలోనూ వరద ముంపు తప్పడం లేదు. రోజుల తరబడి జీవనం స్తంభించిపోతున్నది. అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌ల భారి నుంచి తీరప్రాంత ప్రజలు తప్పించుకోలేకపోతున్నారు. గత రెండు నెలలుగా బంగాళాఖాతలంలో అల్పపీడనమో, వాయుగుండమో, తుఫాన్‌లతో కురుస్తున్న వర్షాలతో తదితర రాష్ట్రాల ప్రజలు వణికిపోతున్నారు.*

దామెర్ల సాయిబాబ

తమలపాకుతో నువ్విట్లంటే తలుపు చెక్కతో నేనట్లంటా అన్నట్టుగా వ్యవహరిస్తున్నది మానవాళితో ప్రకృతి.

విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ, ఆస్తుల నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు తప్పుపట్టాల్సింది మానవుడినే. మానవుడి పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. గత నెల రోజులుగా భారత్‌లో కురుస్తున్న కుండపోత వర్షాలు దేశంలోని కొన్ని ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరభారత్‌లోని జమ్ము కశ్మీర్, హిమాచలప్రదేశ్, ఉత్తరాఖండ్, అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్ తదితర రాష్ట్రాలతోపాటు తెలుగురాష్ట్రాల్లో కూడా బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. కొండచరియలు విరిగిపడుతుండంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్థంబించిపోతున్నది. పురాతన భవనాలు కూలిపోతున్నాయి. ఎందరి ప్రాణాలో నీటిలో కలిసిపోతున్నాయి. మరెందరో గల్లంతైపోతున్నారు. వ్యవసాయ రంగానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతాకాదు. ఇక తెలుగు రాష్ట్రాల్లో గత వారం పది రోజులుగా కురిసిన, కురుస్తున్న కుంభవృష్టి తెలంగాణాలో కామారెడ్డి, నిర్మల్, అదిలాబాద్, మెదక్ తదితర జిల్లాలలో జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నది. ముఖ్యంగా కామారెడి, నిర్మల్, అదిలాబాద్ ప్రాంతాల్లో బుధ, గురువారాల్లో ఇటీవల కాలంలో ఎన్నడు లేని విధంగా రికార్డు స్థాయిలో నలభైఅయిదు సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదు అయింది. ఆయా ప్రాంతాల్లో ప్రజాజీవనం స్థంభించి పోయింది. కొన్ని గ్రామాలకు బయట ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ప్రకృతి పగబట్టితే ఎంతటి విధ్వంసం సృష్టించగలదో చూపిస్తున్నది. ఇంకా వర్షాకాలం మరో మూడు నెలలు వరకు ఉంది. మరెన్ని వాయు గుండాలు, తుఫాన్లు రానున్నాయో చెప్పలేం. ఇప్పటికే భారీ ప్రాజెక్టులతో సహ చిన్ననీటి వనరులన్నీ పొంగిపొర్లుతున్నాయి. మరికొన్ని ప్రమాదకర స్థాయిలో ఉన్నాయి. పర్యావరణానికి మానవుడు చేస్తున్న చేటుతోనే ఈ పరిస్థితి దాపురిస్తున్నదనీ, ఇదే కానసాగితే అసలు మానవుడి జీవనమే ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, దశాబ్దాల తరబడి పదేపదే హెచ్చరిస్తున్నా, వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా పర్యావరణ పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారుతున్నది. ముఖ్యంగా అడవులు తరిగిపోవడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుంది. వాస్తవంగా భూమ్మీద ముప్పై శాతానికి పైగా అడవులు విస్తరించి ఉన్నాయి. ప్రపంచ జనాభాలో మూడోవంతు ప్రజలు వంటచెరుకు కోసం ఇప్పటికీ అడవుల మీదనే ఆధారపడుతున్నారు. అంతేకాదు అటవీరంగంపై ప్రత్యక్షంగానో, పరక్షంగానో ఉపాధి పొందుతున్నవారు భారీ ఎత్తునే ఉన్నారు. అటవీ ప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లో నాలుగోవంతు ప్రజలు వాటి నుంచే ఆదాయాన్ని పొందుతూ జీవనం సాగిస్తున్నారు. కోట్లాది వన్యప్రాణులకు అడవులు ఆవాసం కల్పిస్తున్నాయి. మానవాళికే కాదు సమస్త జీవకోటికి వివిధ రకాలుగా ఉపయుక్తమవుతున్న అటవీ సంపద అంతకంతకు తరిగిపోతున్నది. రెండేళ్ల క్రితం నాటి ప్రపంచ అడవుల స్థితిగతుల నివేదిక ప్రకారం గత రెండున్నర శతాబ్ధాల కాలంలో నూటనాలుగు కోట్ల

## ఒక్క మాట

ఎకరాలకుపైగా అడవులు కనుమరుగైనట్లు వెల్లడయింది. ఇక భారతదేశానికి సంబంధించి 2021 నివేదిక ప్రకారం దేశంలో దట్టమైన ఈ అరణ్యాలు కొంతమేరకు పెరిగినప్పటికీ మధ్యస్థసాంద్రమైన అడవులు క్షీణిస్తున్నాయి. భారత్‌లో ముప్పైశాతం మేర కార్చిచ్చులకు గురవుతున్నాయి. ఈశాన్య ప్రాంతాలు పశ్చిమ, మహారాష్ట్ర, దక్షిణ ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తదితర రాష్ట్రాల్లో వివిధ జిల్లాల పరిధిలో ఉన్న అడవుల్లో కారుచిచ్చుల ముప్పు అధికంగా ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఇకపోతే అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలు పెట్టి కొండలు తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాలు పంట పొలాలు జనావాసాలుగా మార్చడం ఇలా ఒక్కటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతున్నారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉంది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో పదేళ్లలో ఇండియా జనాభా నూట నలభైఐదు కోట్లకు చేరుకుంటుందని, అందుకు తగినట్లుగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి పెరుగుతుందని ప్రధానంగా అటవీ సంపద అత్యంత వేగంగా హరించుకు పోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్‌లో రోజుకూ దాదాపు మూడువందల ముప్పై ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతుందని ఐక్యరాజ్యసమితి నివేదికలో స్పష్టం చేసింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులు నరికివేస్తున్నారు. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అయినా ఆ రహదారులే అడవులను అక్రమంగా నరికివేసి రవాణా చేసేందుకు స్మగ్లర్లకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఇక ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించలేక పోతున్నాం. ఇందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. ఒక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసి పోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు వదులుతున్న పొగ అన్నీ కలిపి వాయు కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదు. ఇలా ప్రకృతితో ఎన్నో రకాలుగా మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతీకగా ప్రకృతి తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురవకపోవడం, కురిస్తే ఒకేసారి ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫాన్లతో పాటు భూకంపాలు లాంటి ఉపద్రవాలు తరచుగా మాన వాళిపైదాడి చేస్తున్నాయి. యేటా దాదాపు ప్రపంచ వ్యాప్తంగా మూడువందల ఎనభైకిపైగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఈ ఉపద్రవాలతో ప్రాణాలు వదులుకుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో అనారోగ్యం పాలవుతున్నారు. ఆస్తుల నష్టాల గురించి చెప్పాల్సిన పనిలేదు. అయితే పాలకులు తీసుకుంటే ముందు జాగ్రత్త చర్యల వల్ల ప్రాణ, ఆస్తుల నష్టం కొంతమేరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణం సమతుల్యం దెబ్బతిన్నకారణంగా విజృంభిస్తున్న ప్రకృతికి అడ్డుకట్టవేయలేకపోతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత సంపాదించినా ఆధునికంగా ఎంత పురోభివృద్ధివైపు పయనించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుంచి మానవుడు బయటపడలేక పోతున్నారు. మొన్న ఆ మధ్య చైనాలో ప్రకృతి సృష్టించిన విలయం ఇందుకు సజీవ సాక్ష్యంగా చెప్పవచ్చు. సాంకేతికంగా, ఆర్థికంగా, ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతి ముందు తలవచక తప్పలేదు. ఒక్క చైనాయే కాదు ప్రపంచంలోని అనేక దేశాలు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్నాచితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతుంది. ముంబాయి నగరానికి అయితే ప్రతి వర్షాకాలంలోనూ వరద ముంపు తప్పడం లేదు. రోజుల తరబడి జీవనం స్తంభించిపోతున్నది. అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌ల భారి నుంచి తీరప్రాంత ప్రజలు తప్పించుకోలేకపోతున్నారు. గత రెండు నెలలుగా బంగాళాఖాతలంలో అల్పపీడనమో, వాయుగుండమో, తుఫాన్‌లతో కురుస్తున్న వర్షాలతో తదితర రాష్ట్రాల ప్రజలు వణికిపోతున్నారు. 1993లో మహారాష్ట్ర లాతూర్‌లో సంభవించిన భూకంపం ఎన్నో కుటుంబాలను చిదిమేసింది. 2004లో సునామీ, ఇటీవల తరచుగా వస్తున్న భూకంపాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉత్తరాఖండ్ పరిస్థితి అయితే అంచనాలకు అందదు. ఎప్పుడు ఏ రూపంలో వరదలు, భూకంపాలు ముంచుకు వస్తాయో చెప్పలేని పరిస్థితి. ఏదిఏమైనా ఈ ఉపద్రవాలను నియంత్రించి పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణ శుద్ధిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా భారీమూల్యం చెల్లించక తప్పదు. •

# ఉపాధ్యాయుల 'దండన ధోరణులు' మారాలి


శ్రీ శ్రీకుమార్

ఉపాధ్యాయులే విద్యార్థులకు మార్గదర్శకులౌతారు. వారి జీవితాలను తీర్చిదిద్ది, వారికి బంగారు భవిష్యత్తు కల్పించడానికి తమ వంతు కృషి చేసే ఆదర్శవంతులూ వారే! అన్ని సందర్భాలలో తల్లిదండ్రులతో సంప్రదించి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిది. మరపు రానిది. అం దుకే తల్లి, తండ్రీ, గురువు, దైవం అంటూ తల్లి తండ్రుల తర్వాత గురువుకు ప్రధాన స్థానం కల్పించ బడింది. ప్రతి జీవితానికి బలమైన పునాది వేయగల సౌజన్యశీలురుగా ఉపాధ్యాయుల సేవలు ప్రశస్త్యమైనవి. తద్వారా సమాజానికి, దేశానికి ఉపయోగకరమైన పౌరులను తయారు చేస్తారు. తల్లిదండ్రుల ఆకాంక్షలను విద్యార్థుల ఆశయాలను సాకారం చేయడంలో వారికి వారే సాటి. పరిస్థితులు ఎన్ని మారినా ఉపాధ్యాయులకు అందే గౌరవం, గుర్తింపు తరతరాలుగా చెక్కుచెదరడం లేదు. అంతటి గౌరవప్రదమైన వృత్తి జీవితంలోనూ నేడు అక్క డక్కడ వింత ధోరణులు, విచిత్ర పోకడలు పొడసూపుతు న్నాయి. తమ విద్యార్థులు తప్పు చేస్తే మందలించడం సహజం. తప్పు చెప్పడం ఉపాధ్యాయుని బాధ్యత. తప్పని సరి అయితేనే వారిని మందలిస్తుంటారు. అవసరాన్ని బట్టి ఒక దెబ్బ వేస్తారు. ఇలాంటి చర్యలు కేవలం విద్యార్థిని సక్రమ మార్గంలో నడపడానికి మాత్రమే. అంటే దిద్దుబాటు చర్యగానే భావించాలి. తల్లి తండ్రుల తర్వాత ఆ బాధ్యత తనదేనన్న మమకారంతో విద్యార్థులను సత్ప్రవర్తన దారిలోకి మళ్ళిస్తారు. ఇవన్నీ సమంజసమే! కానీ అవి కొన్ని సార్లు దారి తప్పుతున్నాయి. హైదరాబాద్లోని ఒక ప్రైవేట్ స్కూల్లో విద్యార్థిని మనసు మార్చాలి లేదా సరైన దిశగా నడిపించే ఆలోచన చేయడం మంచిది. కానీ ఏ బెత్తంతోనో చూసే చూడకుండా కొట్టబోవడం కరెక్ట్ కాదని ఇటీవల జరిగిన ఒక సంఘటనను పరిశీలిస్తే అర్థమోతుంది. ఒక చర్యలో విద్యార్థికి పొరపాటున కంటికి గాయమైంది. దీనిని చేయడం ఏ రకంగానూ సమర్థించలేం. ఏ విధమైన శిక్షగా మనం పరిగణించాలి? విద్యార్థిని కన్ను కోల్పోతే అది జీవితాంతము నరకమే కదా! తగిలేది, తప్పేది తెలియకుండా, ప్రవర్తించడం దేనికి?. అసలు విద్యార్థులను కొట్టద్దు. తిట్టద్దు. మానసికంగా హింసించవద్దు అంటూ చట్టాలు ఘోషిస్తుంటే ఉపాధ్యాయులు అలాంటి శిక్షలు వేయడం ఆమోదయోగ్యం కాదు. విద్యార్థులను విచక్షణా రహితంగా కొట్టడం ఏ మాత్రం సమంజసం కాదు. చట్టబద్ధం అసలే కాదు. ఆవేశంతో దండించడం కాదు. ఆలోచన ప్రధానం. దేనికైనా ఉపాధ్యాయునికి సహనం అవసరం. ఉపాధ్యాయులు సహనశీలురుగా వర్తించాలి. క్లాసుకు ఆలస్యంగా వచ్చాడనో, హోం వర్క్ చేయలేదనో, తరగతి గదిలో క్రమశిక్షణారాహిత్యంతో అల్లరి చేశాడనో మందలించడం సహజంగా జరిగేది. ఏదైనా కావచ్చు. వీటికి అంత పెద్ద శిక్షలు అవసరం లేదు. ఆ మధ్య ఒక ఉపాధ్యాయురాలు వేడి కత్తితో విద్యార్థినికి వాత పెట్టడం మనం చదివాం. ఎంత అమానుషమైన చర్య? ఇవన్నీ విద్యార్థుల మేలుకోరి ఇచ్చే దండనలైనా, అవి వికటిస్తే పరిస్థితులు దుష్పరిణామాలకు కారకు లౌతాయి. తరగతి గదిలో కులతత్వాన్ని, మతతత్వాన్ని ప్రబోధించే వారు, ఆచరించేవారు, పక్షపాత ధోరణులు ప్రదర్శించే ఉపాధ్యాయులు కూడా ఉంటారని కొన్ని సందర్భాలు చెబుతుంటారు. ఇవన్నీ లౌకిక రాజ్యంలో సహించలేని అంశాలు. తమ పదోన్నతుల కోసం రికార్డులు తారుమారు చేయడం ఉపాధ్యాయులు నీచానికి ఒడిగట్టడం కాదా? వీరేనా రేపటి బాధ్యతగల పౌరులను తయారు చేసేది? వీరేనా దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మిం చేది? ఆలోచించదగిన విషయం. నిన్న మొన్న భూపాల పల్లి జిల్లాలో మరొక దుర్మార్గాన్ని చదివాం. ప్రధానోపాధ్యాయుడిపై కక్షతో విద్యార్థులు తినే మధ్యాహ్న భోజనంలో విషం కలపడం, ఇందుకు మరి కొంతమంది ఉపాధ్యాయులు, సిబ్బంది సహకరించడం. కథ ఎవరి పైన, శిక్ష ఎవరికి? విద్యార్థుల్లో ఎవరికైనా ప్రాణహాని వాటిల్లితే మొత్తం ఉపాధ్యాయ లోకం తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీరు మరింత పతనం అయితే అది సామాజిక స్థితిగతులు పాతాళానికి దిగజారడానికి దోహదం చేస్తాయి. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఇలాంటి విషయాలపై ఉపాధ్యాయుల్లో సద్భావనను కలుగచేయగలదు. •

# ఉద్యోగాల కల్పనలో ఎఐదే కీలక పాత్ర

ఎస్.సీతారామయ్య

దేశంలో రానున్న కాలంలో ఉద్యోగాల స్వరూపమే అనూహ్యంగా మారిపోయే పరిణామాలు కనిపిస్తున్నాయి. ఇదివరకు డిగ్రీలుంటేకానీ సరైన ఉద్యోగాలు రాని పరిస్థితి ఉండగా, ఇప్పుడు సాంకేతిక నైపుణ్యం ముందు డిగ్రీలు చిన్నబోతున్నాయి. దేశంలో ఎఐ(కృత్రిమ మేధ) నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతోంది. ప్రపంచ స్థాయిలో 88 వరకు ఎఐ ప్రోగ్రాములు అమలవుతున్నాయి, ఉత్పాదక ఆధారిత ఎఐ శిక్షణ నమోదులో అమెరికా, భారత దేశాలు ముందుండడంతో ప్రపంచ వ్యాప్తంగా ఎఐ నైపుణ్యాలకు డిమాండ్ పెరిగింది. జనరల్ ఏఐ శిక్షణను పెంచడంలో కార్పొరేట్ సంస్థలు ముందుంటున్నాయి. ఈ కార్పొరేట్ సంస్థలకు ప్రపంచ వ్యాప్తంగా 14 మిలియన్ల కన్నా ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్నారు. జనరల్ ఏఐ వినియోగం ప్రస్తుతం అన్ని రంగాల్లో పెరుగుతోంది. అందుబాటులో ఉన్న సమాచారాన్ని వినియోగించుకుని సరికొత్త చిత్రాలు, పాఠ్యాంశాలు, సంగీతం తదితర అంశాలను సృజించే వ్యవస్థలను జనరేటివ్ ఎఐగా వ్యవహరిస్తున్నారు. ఎఐ నైపుణ్యానికి సంబంధించి దేశంలో 67 కంపెనీలు కొత్త విభిన్న నైపుణ్య ప్రతిభపై దృష్టి సారిస్తున్నాయి. 2030 నాటికి దేశంలో 17 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడగా, మరోవైపు 9.2 కోట్ల ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని, అలాగే ప్రపంచంలో 170 మిలియన్ కొత్త ఉద్యోగాలు సృష్టించబడగా, 92 మిలియన్ ఉద్యోగాలు కోల్పోవడమవుతుందని ఎరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్లుఇఎఫ్) నివేదిక వెల్లడించింది. కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భారతీయ కంపెనీలు: ప్రపంచాన్ని అధిగమించేందుకు సిద్ధంగా ఉన్నాయి, ఎఐ, రోబోటిక్స్, ఎనర్జీ టెక్నాలజీ వంటి రంగాల్లో భారీగా పెట్టుబడులు పడుతున్నాయి. దేశంలో బిగడేటా, ఎఐ, మెషిన్ లెర్నింగ్, సైబర్ నిర్వహణ వంటి ఉద్యోగాలు దేశంలో వృద్ధి చెందే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత దేశంలోని ఐటి రంగం ప్రస్తుతం 5.4 మిలియన్ మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది. 2030 నాటికి ఈ సంఖ్యను 10 మిలియన్ వరకు రెట్టింపు. చేయాలన్న టార్గెట్ ఉండగా, కేవలం 7.5 మిలియన్ వరకి సాదించగలమని ఆయా రంగ నిపుణులు




చెబుతున్నారు. దీనికి కారణం ఎఐ విస్తరించడం వల్ల ఇప్పుడున్న ఉద్యోగాలు పోతాయన్న భయం వెంటాడుతుండడమే. ప్రస్తుతం ఈ వృద్ధి అంతా డిజిటల్ సాంకేతికత వైపు దూసుకెళ్తాంది, ఎఐ, క్లౌడ్, కంప్యూటింగ్, ఆటోమేషన్ తదితర సాంకేతిక ప్రక్రియలు పారిశ్రామిక, వాణిజ్య సంస్థల ప్రోత్సాహంతో విస్తరిస్తున్నాయి. ఇది వరకటి 10 మిలియన్ ఉద్యోగాల బార్గెట్ను 7.5 మిలియన్ ఉద్యోగాలకు సవరించినప్పటికీ, ఉద్యోగాల రాశి కన్నా నైపుణ్యం, నాణ్యతలకు పట్టం కడుతున్నారు. ఈ ఆధునిక సాంకేతిక నైపుణ్య ప్రక్రియలను అందిపుచ్చుకోగలిగితేనె ఇప్పుడు ఉద్యోగాలు లభిస్తాయి. ఈ మేరకు ఉద్యోగ అవకాశాలు 80 వరకు సాంకేతిక నిపుణులతో 2025 26 వాటికి 20 వరకు పెరుగుతాయని ఐటి రంగ వర్గాలు పేర్కొంటున్నాయి. అత్యంత అధునిక సాంకేతికతల వల్ల 2030 నాటికి దేశంలో 150 బిలియన్ డాలర్ల వరకు ఆర్థిక ప్రయోజనం సిద్ధిస్తుందని అంచనా వేస్తున్నారు. జనరేటివ్ ఎఐ వంటి సాంకేతికతలో ఐటి రంగంలో 2030 నాటికి రెండు మిలియన్ల వరకు కొత్త ఉద్యోగాలను సృష్టిస్తాయని నివేదికల వల్ల తెలుస్తోంది. దేశంలో ప్రస్తుతం 1700 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఉన్నాయి. వీటి వల్ల 1.9 మిలియన్ మంది ఉద్యోగాలు పొందుతున్నారు. 2030 నాటికి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల సంఖ్య 2200 వరకు చేరుకుంటుందని, వాటి ద్వారా 2.5 మిలియన్ నుంచి 2.8 మిలియన్ వరకు ఉద్యోగాలు లభించే అవకాశాలు ఉన్నాయని ఐటి నిపుణులు చెబుతున్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు అనేవి ఎదురవుతున్న సవాళ్లకు అనుగుణంగా అనేక రకాల వ్యూహాత్మక విధులను నిర్వహించడానికి బహుళజాతి సంస్థలు స్థాపించే కేంద్రాలు, ఆవిష్కరణ కార్యక్రమాలు, పరిశోధనలు, సాఫ్ట్వేర్ డెవలప్మెంట్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ పరివర్తన కార్యక్రమాలను వేగవంతం చేయడం, వనరుల వినియోగాన్ని పెంచడం తదితర విధులను ఈ కేంద్రాలు నిర్వహిస్తుంటాయి. ఐటి రంగంలో ఒప్పందం ప్రకారం ఉద్యోగులను నియమించుకునే విధానంలో 43.5 డిమాండ్తో బెంగళూరు కేంద్ర స్థానంగా ఉన్నప్పటికీ, 13.4 డిమాండ్తో రెండో అత్యధిక స్థానంలో హైదరాబాద్ ఉంది. ఈ ఉద్యోగాల కల్పనలో విద్యార్హతల కన్నా సాంకేతిక నైపుణ్యమే కీలక పాత్ర వహిస్తోందన్నది ఉద్యోగార్థులు గమనించవలసిన కీలకాంశం. •

# రాష్ట్రంలో మహిళా సాధికారతకు 'కూటమి' ప్రభుత్వం పెద్దపీట!

### -సీశక్తి..తో తిరుగులేని శక్తిగా ఆడబిడ్డలు!

### - స్త్రీశక్తి విజయోత్సవ సభలో మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే జూలకంటి

కారంపూడి, ఆగస్టు 29 ప్రభాతవార్త: మహిళాసాధికారతకు కూటమి ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పునరుద్ఘాటించారు. సూపర్‌సిక్స్-సూపర్‌హిట్‌లో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లా ఎదురు ఏర్పాటు చేసిన స్త్రీశక్తి- మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం విజయోత్సవ సభలో మంత్రి గొట్టిపాటి, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 8 వేల



మందికిపైగా మహిళలు ఈ సభకు తరలివచ్చి, మహిళల ఆర్థిక చేయూతకు సంస్కరణాత్మక సంక్షేమాన్ని అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ ఇది మహిళా పక్షపాత ప్రభుత్వమని, మహిళల ఆర్థిక చేయూతకే తల్లికి వందనం, స్త్రీ శక్తి-మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం 1, 2 పథకాలను చెప్పుకొచ్చారు. అర్హులుగా ఉండి ఎవరికైనా పింఛన్ రాకుంటే వారు ప్రభుత్వాధికారులను సంప్రదిస్తే కచ్చితంగా పింఛన్‌ను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. స్త్రీ శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసినందుకు కృతజ్ఞతగా ఇంతమంది మహిళలు రావడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

**స్త్రీశక్తి..తో తిరుగులేని శక్తిగా ఆడబిడ్డలు: ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి**

స్త్రీశక్తితో తిరుగులేని శక్తిగా రాష్ట్ర ఆడబిడ్డలు ఎదుగుతారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళల ఆర్థిక ఉన్నతికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆనాడు అన్న ఎన్టీఆర్ నాయకత్వంలో ఆడబిడ్డలకు ఆస్తిలో సమానహక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో సమానత్వం, మహిళా యూనివర్శిటీ వంటి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని వివరించారు. అదేబాటలో సీఎం చంద్రబాబు కూడా సంస్కరణాత్మక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ఆర్థిక ప్రగతికి బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ శిల్పారామం, హస్తకళల అభివృద్ధి ఛైర్మన్ మంజుల రెడ్డి, మాచర్ల సీడీపీఓ కృష్ణవేణి, ఎస్సై సంధ్యారాణి, ఏపీఓ కృపారాణి, పలు మండలాల నుంచి వైద్యారోగ్యశాఖ, వెలుగు ప్రాజెక్టు మహిళా అధికారులు, టీడీపీ నాయకులు పంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య, ఎంపీపీలు గాడిపర్తి రమాదేవి, బొల్నేడి కనకదుర్గ, నియోజకవర్గస్థాయి మహిళా నాయకులు, కార్యకర్తలు, కూటమి పెద్దలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ప్రచార రథానికి హరికృష్ణ చరిష్మా అమోఘం.. ఎమ్మెల్యే కొలికపూడి



ఎ కొండూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టిరామారావు 1982లో పార్టీ ప్రారంబించినపుడు ఎన్టిఆర్ ప్రచార రథానికి రథసారధిగా ఉండి తెలుగుజాతి ఔనత్యాన్ని ఎన్టిఆర్ ద్వారా చరిష్మా చాటి చెప్పిన మాజీ మంత్రి రాజ్యసభ మాజీ మెంబర్ నందమూరి హరికృష్ణ అని ఎన్టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. తిరువూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగిన హరికృష్ణ వర్ధంతి కార్యక్రమంలో మాజీ ఎంపిపి వాసం మునియ్య గడ్డి కృష్ణారెడ్డి పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి హరికృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి తెదేపాకు చేసిన సేవలను కొనియాడుతూ ఘనంగా నివాళులర్పించారు.

## యూరియా పక్కదారి పట్టించిన ఏవోపై చర్యలు తీసుకోవాలి.. సిపిఐ డిమాండ్

ఎ కొండూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త :ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియాను పత్తి వరి మిర్చి మొక్కజొన్న తదితర పంటలు సాగుచేసిన చిన్న సన్నకారు రైతులకు పంపిణీ చేయకుండా పక్కదారి పట్టించి అక్రమాలకు పాల్పడిన ఎన్టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల వ్యవసాయ అధికారిపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు శుక్రవారం మీడియా



సమావేశంలో మండల కేంద్రమైన ఎ కొండూరు సుందరయ్య భవన్‌లో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి పానెం ఆనందరావు మాట్లాడుతూ మార్క్‌ఫెడ్ ద్వారా సరఫరా చేసిన యూరియా ఖరీఫ్ జీన్ ప్రారంభంలో రైతు సేవా కేంద్రాలు పిఎసిఎస్‌ల ద్వారా పంపిణీచేయాల్సిన ఏవో ఎ కొండూరు, చీమలపాడు గ్రామాల్లోని కొన్ని ప్రయివేటు షాపులకు అక్రమంగా తరలించడం ద్వారా అవినీతికి పాల్పడి రైతులకు తీరని నష్టం కలించాడని ఆనందరావు విమర్శించారు. రైతులు యూరియా దొరక్క నానా ఇబ్బందులు పడుతున్న సమయంలో బైట షాపుల్లో రూ.266.66 పైలకు విక్రయించాల్సిన యూరియా కట్ట అధిక ధరకట్టి ఎంఆర్‌పి ధర కంటే ఎక్కువగా రూ.350కు విక్రయించి రైతులకు తీరని అన్యాయం చేశాడని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా నిల్వలను ముందుగా ప్రభుత్వ గోదాములో దిగుమతి చేసి ఉంటే రైతులకు ఈ పరిస్థితి వచ్చేదికాదని అలాగే యూరియా కట్టకు కాంప్లెక్స్ ఎరువు కొంటేనే ఇస్తానని లింకు పెట్టడం సరైన పద్ధతి కాదని ఇకనైనా ఆర్ఎస్‌కె ద్వారా విక్రయించాల్సిన యూరియాను పక్కదారి పట్టించి సన్న చిన్నకారు రైతులకు తీరని నష్టం కలిగించిన ఏవోపై చర్యలు తీసుకుని రైతులకు ఆదుకోవాలని ఆనందరావు డిమాండ్ చేశారు. వెంకటేశ్వరరావు, అమ్మిరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు



విజయవాడ, ఆగస్టు 29, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌లో జరిగిన మైనార్టీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ మైనార్టీ డిపార్ట్‌మెంట్ జాతీయ కోఆర్డినేటర్ కోఇన్చార్జ్ జనాబ్ జావేద్ హెచ్ ముళ్ల మాట్లాడుతూ పార్టిని బలోపేతం చేయడానికి తన వంతు కృషిగా జిల్లాలో ఉన్న మైనార్టీ సోదరులు క్రిస్టియన్ జైన్ పార్సీ సిక్కు సోదరులందరం కలిసి పార్టీ ఉన్నతికి పనిచేద్దామని, ఏ సమయంలోనైనా నన్ను సంప్రదించవచ్చున్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాస్, పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గ కంటెస్టెడ్ క్యాండేట్ వెలిశెల సుబ్రహ్మణ్యం తెలంగాణ కాంగ్రెస్ నాయకులు శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

## సుస్వరాలు పల్లవించిన ధూళిపాళ వీణావాదనం

విజయవాడ, ఆగస్టు 29, ప్రభాతవార్త :తన వీణావాద్యనాదంతో సుస్వరాలను పల్లవింపచేస్తూ ధూళిపాళ శ్రీనివాస్ సాగించిన వీణావాద్యం ఆద్యంతం ఆకట్టుకుంది. శ్రీసుబ్రహ్మణ్య మహతిసంగీత సమితి పదవ వార్షికోత్సవం సందర్భంగా గురువారం దుర్గాపురంలోని సమితి కార్యాలయంలో సంస్థ



కార్యదర్శి సివి రావు పర్యవేక్షణలో జరిగినకార్యక్రమంలో గౌళరాగంలో శ్రీ మహాగణపతి రవతు మామ్ కృతితో ప్రారంభించిన శ్రీనివాస్ పిబరేరామరసం, తదితర కీర్తనలను తన ప్రతిభతో పండించారు. ముఖ్య అతిథి మోదుమూడి సుధాకర్ విధ్వాంసులను అభినందించారు.

## రైతులకు విశ్వాసనీయమైన సుస్థిర జల పరిష్కారాలు

విజయవాడ, ఆగస్టు 29, ప్రభాతవార్త :పునరుత్పాదక ఇంధన జల పరిష్కారాల్లో అగ్రగామి అయిన సిఆర్ఐ పంప్స్ విభాగం 3హెచ్‌పి, 5హెచ్‌పి, 7హెచ్‌పి సామర్థ్యాలతో 10714 ఆఫ్‌గ్రిడ్ డిసి సోలార్ ఫొటోవోల్టాయిక్ వాటర్ పంపింగ్ డిజైన్ సరఫరా ఇన్‌స్టాలేషన్ కమీషనింగ్ కోసం మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటి డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ నుంచి లెటర్ ఆఫ్ ఎంప్యానెల్‌మెంట్ పొందిందని సంస్థ చైర్మన్ జి సౌందరాజన్ తెలిపారు.

## ఎస్సీ,ఎస్టీ సంక్షేమ కమిటీ అధ్యక్షుల జాతీయ సదస్సులో పాల్గొన్న వర్ల కుమార్‌రాజా

పామర్రు, ఆగస్టు 29, ప్రభాతవార్త: పార్లమెంట్ మరియు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల శాసనసభలో ఎస్సీ,ఎస్టీ సంక్షేమ కమిటీ అధ్యక్షుల జాతీయ సదస్సు ఒడిశా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌లోని లోక్ సేవా భవన్ రాష్ట్ర కన్వెన్షన్ సెంటర్‌లో "ఆల్ ఇండియా శీది వెల్ఫేర్ అసెంబ్లీ కమిటీ చైర్మన్ల" సదస్సులో లోక్ సభ స్పీకర్ ఓమ్ బిర్లా ,ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, క్యాబినెట్ మినిస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ధర్మేంద్ర ప్రధాన్,చైర్మన్ ల తో కలిసి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు.



# విజయవాడ వార్త



# రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం సిఆర్డిఏ కార్యాలయంలో గ్రీవెన్స్ డే

### -'గ్రీవెన్స్ డే"లో అర్జీలు స్వీకరించిన సిఆర్డిఏ అడిషనల్ కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్

గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, ఆగస్టు 29: రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సిఆర్డిఏ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. వార్షిక కౌలు చెల్లింపు, ల్యాండ్ పూలింగ్ స్కీం, నెగోషియేటెడ్ సెటిల్మెంట్ పాలసీ(విలీశ), రిటర్నబుల్ ప్లాట్ల



అలాట్‌మెంట్, రిజిస్ట్రేషన్, అసైన్డ్ ల్యాండ్ సమస్యలు, గ్రామకంతాలు తదితర సమస్యల గురించి పలువురు రాజధాని ప్రాంతవాసులు తమ అర్జీలను "గ్రీవెన్స్ డే"లో అడిషనల్ కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ గారికి అందజేశారు. అర్జీదారులు అందజేసిన సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని అదనపు కమిషనర్ గారు అర్జీదారులకు తెలియజేశారు. వార్షిక కౌలు సంబంధిత అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఏపీ సిఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై అర్జీదారులు తెలియజేసిన పలు ఫిర్యాదులకు అక్కడికక్కడే పరిష్కారం చూపారు. సమస్యలు పరిష్కరించటంలో అలసత్వం వద్దని అదనపు కమిషనర్ గారు సూచించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. గ్రీవెన్స్ డేలో 59 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు.

**గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఇవి:**

1.అమరావతిలో భూమి వ్యవహారాలు 55 , సామాజిక సంక్షేమం 2 , డెవలప్మెంట్ ప్రమోషన్ 14. ఎస్టేట్స్ 1 గ్రీవెన్స్ డేలో గ్రీవెన్స్ నోడల్ అధికారి పి.జయశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.శేషిరెడ్డి, కే.ఎస్.భాగ్యరేఖ, పి. పద్మావతి, ఏ.జి.చిన్ని కృష్ణ, జి. రవీందర్, జి. భీమారావు, సిఆర్డిఏ సామాజిక సంక్షేమ విభాగ బొర్రా శ్రీనివాసరావు, సర్వే విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ జి.పాండురంగ రావు రామకృష్ణన్, డెవలప్మెంట్ ప్రమోషన్ విభాగ జోనల్ జాయింట్ డైరెక్టర్ సి.హెచ్. మధుసూధనరావు, విభాగ ప్రాజెక్టు మేనేజర్ ఎం.లక్ష్మీప్రసన్న, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సిఆర్డిఏ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకున్న రాజధాని యువత

గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, ఆగస్టు 29: ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ సౌజన్యంతో తుళ్లూరులోని సిఆర్డిఏ స్కిల్ హబ్ ప్రాంగణంలో జాబ్ మేళా జరిగింది. ఈ మేళాలో సెన్స్ సెమికండక్టర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, తీలీళి ఇన్‌ప్రాటెక్ ఇండియా లిమిటెడ్, లైఫ్ ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్, భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్



లిమిటెడ్, సంతోష్ ఆటోమోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, సీతారామ ఆటోమోటివ్స్, క్వెస్ కార్ప్ లిమిటెడ్ సంస్థలు పాల్గొన్నాయి. 300కి పైగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. జాబ్ మేళాకు 301 మంది అభ్యర్థులు హాజరు కాగా..జాబ్ మేళాలో 91 మందికి ఉద్యోగాలు లభించాయి. ఉద్యోగాలకు ఎంపికైన పలువురు అభ్యర్థులకు ఆయా కంపెనీల బీళి విభాగ ప్రతినిధులతో కలసి సిఆర్డిఏ అడిషనల్ కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ గారు ఆఫర్ లెటర్లు అందజేశారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి అరుణ కుమారి, సిఆర్డిఏ బి. శ్రీనివాసరావు పాల్గొన్నారు. సిఆర్డిఏ సీనియర్ లైవ్‌లీహుడ్ ఆఫీసర్ శంకర్, జూనియర్ లైవ్‌లీహుడ్ స్పెషలిస్టులు క్రాంతికుమార్, నరసింహం, వెంకటేశ్వర్లు పాల్గొని జాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించారు. జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థుల సౌకర్యార్థం ప్రత్యేక సిబ్బందిని నియమించి రిజిస్ట్రేషన్, ఇంటర్వ్యూల నిర్వహణ ప్రక్రియను సాఫీగా నిర్వహించడం జరిగింది.

## పుల్లేటి కట్ట డ్రెయిన్‌పై ఆక్రమణల తొలగింపు

### కమీషనర్ ఆదేశాల మేరకు వర్షపు నీరు సజావుగా ప్రవహించేలా చర్యలు

### దశాబ్దాల సమస్యకు పరిష్కారం

### డ్రైన్‌కు పూర్వ వైభవం తీసుకొచ్చిన 'వసీం బేగ్' ఇతర అధికారులు


విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 29,ప్రభాతవార్త: విజయవాడ మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ఆక్రమణలకు గురై తన అసలు రూపాన్ని కోల్పోయిన పుల్లేటి కట్ట డ్రైన్‌పై ఉన్న ఆక్రమణలను టిపిఓ వసీం బేగ్ శుక్రవారం తొలగించారు. భారీ వర్షాల నేపథ్యంలో విజయవాడ నగరం ముంపుకు గురి కాకుండా నగరపాలక సంస్థ అధికారులు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా తూర్పు నియోజక వర్గం,3వ డివిన్ లోని కీలకమైన పుల్లేటి కట్ట డ్రైన్‌పై దృష్టి సారించారు. దశాబ్దాలుగా ఆక్రమణలు గురై,అసలు రూపాన్ని కోల్పోయిన ఈ డ్రైన్,వర్షపు నీరు సజావుగా ప్రవహించకుండా అడ్డుకుంటోంది. దీని ఫలితంగా డ్రైన్ పరిసర ప్రాంతాలైన లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురై ప్రజా జీవనం అస్తవ్యస్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ సమస్యపై తీవ్రంగా స్పందించిన కమీషనర్ ధ్యానచంద్ర ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, యుద్ధప్రాతికన



ఆక్రమణలు తొలగించి డ్రైన్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని ఆదేశించారు. ఈ మేరకు విఎంసి ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్,హార్టికల్చర్ విభాగాల సమన్వయంతో ఆక్రమణల తొలగింపు ప్రక్రియను చేపట్టారు.ఈ తొలగింపు కార్యక్రమంలో సిపి సంజయ్‌కుమార్,ఏసిపి మోహన్‌బాబు,టిపిఓ వసీం బేగ్‌లతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అక్రమంగా నిర్మించిన కట్టడాలను కట్టడాలను,చెత్తా చెదారాన్ని యంత్రాల సహాయంతో తొలగించి,డ్రైన్ ప్రవాహానికి మార్గాన్ని సుగమం చేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ముంపు నివారణకు శాశ్వత పరిష్కారాలను అమలు చేస్తామని విఎంసి అధికారులు తెలిపారు. నగర ప్రగతిలో ప్రజలు కూడ భాగస్వాములు కావాలని వారు ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## టిడిపి పట్టణ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

తిరువూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త :తిరువూరు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాస్ జన్మదిన వేడుకలను పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తిరువూరు ఫ్యాక్టరీ సెంటర్ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద పార్టీ సీనియర్ నాయకులు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో



కూటమి నేతలు ఎన్టిఆర్ జిల్లా రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, తిరువూరు మండల అధ్యక్షులు దుబ్బాకు వెంకటేశ్వర్లు, సుంకర కృష్ణమోహన్, కందిమళ్ల శేషగిరిరావు, కౌన్సిలర్ నాళ ం సురేంద్ర మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



తిరువూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త : తిరువూరు పట్టణంలో సిద్దార్ధ స్కూల్లో తెలుగు భాషా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తిరువూరు మండల సాహితీ సమితి అధ్యక్షులు తోట ఉమా మహేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఆ క్రమంలో ఆయన తెలుగు బాష గొప్పదనాన్ని గిడుగు రామూర్తి జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియపరిచారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఉప్పలపాటి చక్రపాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## సేకరించిన వ్యర్థాల నుండి సంపదను సృష్టించాలి : కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 29,ప్రభాతవార్త: ప్రతి రోజు సేకరిస్తున్న వ్యర్థాలను సక్రమంగా నిర్వహించి వ్యర్థాల నుంచి సంపదను సృష్టించే ప్రక్రియలో ఎటువంటి లోపం,అంతరాయం ఉండకూడదని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం తన పర్యటనలో భాగంగా ఆయన దుర్గాపురం,భానునగర్,అజిత్‌సింగ్‌నగర్ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్,దోర్నకల్



రోడ్,లబ్బీపేట వాటర్ ట్యాంకు రోడ్డు,విశాలాంధ్ర రోడ్డు ప్రాంతాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యర్థాల నిర్వహణ ఖచ్చితంగా జరగాలని,వ్యర్థాల నుంచి సంపదను సృ ష్టించే కార్యక్రమ ంలో భాగంగా గార్బేజ్ స్టేషన్‌లో సేకరించిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు జిందాల్ ప్లాంట్‌కు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు వ్యర్థాల సేకరణ సక్రమంగా జరగాలని,రహదారులను పరిశుభ్రంగా ఉంచాలని, కాలువల్లో పూడికలు ప్రతి రోజు తొలగించాలని ప్రజారోగ్య సిబ్బందిని ఆదేశించారు. తదుపరి అజిత్‌సింగ్‌నగర్‌లో గల అన్న క్యాంటీన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడున్న విజయవాడ నగరపాలక సంస్థ వారుకల్పించిన సౌకర్యాలన్నింటినీ పరిశీలించి ఎటువంటి మరమ్మత్తులు ఉన్నా వెంటనే సరి చేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని, అన్న క్యాంటీన్ లోకి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ పరిశీలిస్తూ ఏదైనా చర్యలు తీసుకోవాల్సి ఉంటే వెంటనే తీసుకోవాలని,అన్న క్యాంటీన్‌లో వస్తున్న ప్రజలను వారి అభిప్రాయాలు తెలుసుకొని అన్న క్యాంటీన్ వసతులను మరింత మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్ ప్రభుదాస్,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబూ శ్రీనివాస్,సిబ్బంది పాల్గొన్నారు.

## కాంపాక్టర్ బిన్నులు 75 శాతం నిండగానే వాటిని తొలగించండి : చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అర్జునరావు

విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 29,ప్రభాతవార్త: కాంపాక్టర్ బిన్నులలో 75 శాతం నిండిన వెంటనే వెహికిల్స్‌లో వాటిని తొలగించాలని చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రధాన కార్యాలయం లోని నూతన భవనం,మీటింగ్ హాల్లో ఆయన సిబ్బందితో నగర పారిశుద్ధ్య నిర్వాహణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 శాతం డోర్ టు డోర్ కలెక్షన్ జరగాలని,




ప్రతి రోజు సైడ్ కాల్వల్లో పూడికలు తీయాలని, కంపాక్టర్ బీనసలో 75 శాతం వ్యర్థాలు నిండిన వెంటనే వాటిని తొలగించే ఏర్పాట్లు చేయాలని, ప్రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌లతో 50 శాతం ఏర్పాట్లను ప్రోత్సహించాలని, ప్రస్తుతం నాలుగు ప్రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్ అమలులో ఉండగా మిగతా వాటిని కూడ అదే విధంగా ప్రోత్సహించాలన్నారు. సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకూడదని,అనుమతితోనే వారు సెలవు తీసుకోవాలని, వ్యాపారస్థులు రోడ్డుపైన వ్యర్థాలను పారవేయకుండా అవగాహన కలిపంచే విధంగా శానిటరీ ఇనస్పెక్టర్ చర్యలు తీసుకోవాలని, ప్రతి షాపు ముందు వారు చెత్తబుట్టను ఏర్పాటు చేసే విధంగా వాళ్ళకు తెలియపర్చాలని లేకపోతే అపరాధ రుసుం విధించాలన్నారు. అక్టోబరు రెండవ తేదీ నాటికి సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయాల్సిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజిమెంట్ రూల్స్ 2021 అమలు చేయాలని తెలిపారు. ట్రేడ్ లైసెన్సు లేనిదే వ్యాపారం చేయకూడదని,ప్రతి ఒక్కరూ ట్రైడ్ లైసెన్సు పొందే విధంగా ఎప్పటికప్పుడు పరిశీలించాలని, తీసుకున్న వారు క్రమం తప్పకుండా రెన్యువల్స్ చేయించుకునే విధంగా చర్యలు తీసుకోవలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రధాన రహదారులను పరిశుభ్రపర్చే సమయంలో వారి రక్షణ దృష్ట్యా రెడ్ కోట్లు వాడాలని, యూనిఫాం హ్యాండ్ గ్లౌజెస్ ఖచ్చితంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ,డాక్టర్ బాబూ శ్రీనివాసన్,డాక్టర్ గోపాలకృష్ణ నాయక్,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సోమశేఖర్,రెడ్డి బయాలజిస్ట్ కేశవరావు,శానిటరీ సూపర్‌వైజర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## మెటల్ మ్యానుఫ్యాక్చరింగ్ వినియోగాలపై అవగాహన సదస్సు

పెనమలూరు ఆగస్టు29,ప్రభాతవార్త : పరిశ్రమలలో మెటల్‌యాడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ వినియోగాలపై అవగాహన పొంది ఆధునిక సాంకేతిక పరిశోధనా అవకాశాలలో విద్యార్థులు ఈ




వర్క్‌షాపును వినియోగించుకోవాలని సిద్దార్థ డీమ్డ్ యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ పి.వెంకటేశ్వరరావు అన్నారు. సిద్దార్థ యూనివర్సిటీలో మెకానిక్ విభాగం ఆధ్వర్యంలో 29,30 తేదీలలో జరిగే రెండురోజుల అంతర్జాతీయ సదస్సును శుక్రవారం ఆయన ఘనంగా ప్రారంభించారు.ముఖ్యఅతిథిగా ఐఐటి ఎం.గోపీనాథ్ పాల్గొని ఆధునిక ఇంజనీరింగు ఏరోస్పేస్,ఆటోమొబైల్,బయోమెడికల్ రంగాలలో వినియోగాలను ఆయన విద్యార్థులకు వివరించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రోవైస్ ఛాన్స్‌లర్ ఏ.వి.రత్నప్రసాద్,డి.వెంకటరావు, మెకానికల్ ఇంజనీరింగు విభాగాధిపతి నర్రా రవికుమార్,ఢిల్లీబాబు పాల్గొన్నారు.

## ఎఐ డిజిటల్ నైపుణ్యాలపై ఉపాధ్యాయులకు శిక్షణ

విజయవాడ, ఆగస్టు 29, ప్రభాతవార్త :భారతదేశపు అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ ముంబైలో గెలాక్సీ సాధికారత కార్యక్రమాన్ని ప్రారంబించి, ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల నిర్వాహకులు ఆధునిక డిజిటల్ సాధనాలు బోధన పద్ధతుల్లో నైపుణ్యం పొందే లక్ష్యంగా నూఢిల్లీలో విజయవంతమైన తర్వాత 250కిపైగా పాఠశాలల్లో 2700 మందికి పైగా ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చింది.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR MEDCHAL- MALKAJGIRI DIST AT: MEDCHAL.
A.C.P. NO : 691 OF 2024

Between :
KAPIL CHITS (HYD) PVT. LTD.
KHYT09Z-27, HABSIGUDA-2 Branch, ...DISPUTANT
AND
Mr. T. PULLAIAH & OTHERS ...OPPONENTS

To
1. Mr. THURAKA PULLAIAH, S/o. DIBBAIAH, AGED ABOUT 62 YEARS. occ: HEAD MASTER-LFL(TEL), EMP ID 0527576, CFMS ID 14122399, DEPT OF EDUCATION, GOVT OF ANDHRA PRADESH, MPPS UMAMAHESWARAM, BAPULAPADU MANDAL-AM, KRISHNDIST. R/o. D.NO. 4-135/5, NEAR KS TAKIS ROAD, BAPULPADU, HANUMAN JUNCTION, KRISHNA DIST, ANDHRAPRADESH.
2. Mr. GODEY KRANTHI KIRAN, S/o. SABASTIEN, AGED ABOUT 43 YEARS, occ: SECONDARY GRADE TEACHER, HRMS ID 0311685, CFMS ID 14056233, DEPT OF EDUCATION, GOVT OF ANDHRAPRADESH, MPPS GOPAVARAM(SC), MUSUNOOR MANDALAM,KRISHNA DIST. R/o. D NO. 8-82/8/2, BAPULAPADU, HANUMAN JUNCTION, KRISHNA DIST, TELANGANA.
3. Mr. DARAPUREDDY SURESH CHANDRA KUMAR RAJA, S/o. GOPALA KRISHNA, AGED ABOUT 41 YEARS, occ: SECONDARY GRAD TEACHER, HRMS ID 0512813, CFMIS ID 14117429, DEPT OF EDUCATION, GOVT OF ANDHRAPRADESH, MPMPS MG NAGAR,BAPULAPADU, HANUMANJUNCTION, KRISHNA DIST, R/o. D.NO. 4-34/2, BEHIND CURRENT OFFICE ROAD, NUZIVID ROAD,BAPULAPADU, HANUMANJUNCTION, KRISHNA DIST, ANDHRAPRADESH.
4. Mr. SIKHA SUNADH, S/o. JACOB, AGED ABOUT 46 YEARS, occ: SECONDARY GRADE TEACHER, HRMS ID 0531955, CFMS ID.14123891, DEPT OF EDUCATION, GOVT OF ANDHRA PRADESH, MPUPS BOMMALURU, BAPULAPADU MANDALAM, KRISHNA DIST.R/o. D.NO. 3-103, NEAR CSI CHURCH, KS TAKES ROAD, BAPULAPADU, HANUMANJUNCTION, KRISHNA DIST, ANDHRA PRADESH.
5. Mr TURAKA VENKATA RATNALA ASHOK RAJU, S/o. PULLAIAH, AGED ABOUT 37 YEARS, occ: MANAGING DIRECTOR, SRILAKSHMI VENKATESWARA CHIT FUNDS, HANUMANJUNCTION, KRISHNA DIST, R/o. D.NO. 4-135/5, NEAR KS TAKIES ROAD,BAPULAPADU, HANUMANJUNTION, KRISHNA DIST, ANDHRAPRADESH.
6. Mr. DIDLA KORNELI VISHAL, S/o. PERRAJU, AGED ABOUT 51 YEARS, occ: MUSIC TEACHER, HRMS ID 0527108, CFMS ID 14122084, DEPT OF EDUCATION, GOVT OF ANDHRA PRADESH, Z.P.H.S. GIRLS GANNAVARAM, R/o. D.NO. 13/358-6, BASAVAYYAKALYANA MANDAPAM, SATYANARAYANAPURAM, GUDIVADA, KRISHNA DIST, ANDHRAPRADESH.

Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 37,03,805 /-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 07-10-2025 at 1:00 PM failing which the matter will be decided exparte in accordance with law.

By order of the court.
J. SRINIVAS REDDY
Advocate
Hyderabad

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR MEDCHAL- MALKAJGIRI DIST AT: MEDCHAL.
A.C.P. NO : 802 OF 2024

Between :
KAPIL CHITS (HYD) PVT. LTD.
KKPT03T-40 , KPHB Branch, ...DISPUTANT
AND
Mr. K. GOPI & OTHERS ...OPPONENTS

To,
1. Mr. KOMERA GOPI, S/o. K. KOTESWARA RAO, AGED ABOUT 36 YEARS, Occ: SENIOR SOFTWARE TEST ENGINEER, EMP CODE 20398312, WIPRO LIMITED, HYDERABAD, R/o. H.NO.19-339-1, BETHAVOLU, CHINNAPETA, GUDIWADA, ANDHRAPRADESH.
2. Mr. VEERANKI SRINIVASA RAO, S/o. V. VEERARAGHAVAIAH, AGED ABOUT 53 YEARS, Occ: DRIVER GR-1, HRMS ID 5043736, CFMS ID.14943014, A.P.S.R.T.C. GOVT OF ANDHRAPRADESH, AVANIGADDA DEPOT, R/o. H.NO.1-1-100, RAMANNAPET, GUDUR, KRISHNA DIST ANDHRAPRADESH.
3. Mr. BELLAMKONDA NAGESWARA RAO, S/o. B. MALLIKARJUNA RAO, AGED ABOUT 60 YEARS, Occ: TRANSPORT CONSTABLE, HRMS ID.0533921, CFMS ID.14124508, DEPT OF TRANSPORT, GOVT OF ANDHRA PRADESH, VIJAYAWADA, R/o. H.NO.19/339/1, BETHAVOLU, CHINNAPET, GUDIWADA, KRISHNA DIST ANDHRAPRADESH.
4. Ms. JANNU DURGA MALLESWARI, S/o. B. NAGESWARA RAO, AGED ABOUT 34 YEARS, Occ: BUSINESS - RAJAA VAARI RUCHULU, R/o. H.NO.3/220, MAREDUVARI VEEDHI, GUDIWADA, KRISHNA DIST, ANDHRA PRADESH.
5. Mr. NARAYANA PRASAD, S/o. N. VENKAIAH, AGED ABOUT 51 YEARS, Occ: BUSINESS - SRI SAI ELECTRICAL SHOP AT CHINTAL, R/o. H.NO.43-453, NEAR JANAHITHA HOSPITAL, GANESH NAGAR, CHINTAL, HYDERABAD, TELANGANA.
6. Mr. MEDIBOINA R SUBRAHMANYAM, S/o. M. SRINIVASA RAO, AGED ABOUT 35 YEARS, Occ: SOFTWARE TEST ENGINEER, EMP NO.10039, BARONE BUDGE AND DOMINICK INDIA PVT. LTD, PUNE, R/o. H.NO.35, LIG BHARATHI NAGAR, BHEL, LINGAMPALLY, HYDERABAD, TELANGANA.
7. Ms. TALLURU NIKHILA, D/o. T. KRISHNA MOORTHY, AGED ABOUT 30 YEARS, Occ: PROCESS DEVELOPER, EMP CODE.565065, GENPACT INDIA PRIVATE LIMITED, UPPAL, HYD, R/o. H.NO.4-4-1040, NEHRU NAGAR, THIRUPATHI URBAN, ANDHRAPRADESH.

Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs.8,22,252/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 07-10-2025 at 1:00 PM failing which the matter will be decided exparte in accordance with law.

By order of the court.
J. SRINIVAS REDDY
Advocate
Hyderabad

పల్నాడు జిల్లా వార్త



## తల్లిదండ్రులపై దాడి చేసి గాయపరిచిన కుమారునికి జైలు

గురజాల, ఆగస్టు 29 ప్రభాతవార్తః గురజాలకు చెందిన నల్లబెదరాములు తనకున్న ఐదు ఎకరాలలో తనకు కొంత పొలం ఇవ్వాలని 2015 జూలై 12వ తేదీ ఇంట్లో నిద్రిస్తున్న తల్లిదండ్రులపై కర్రతో దాడి చేసిన నల్ల శ్రీనివాసరావుకు దిగువ కోర్టు విధించిన శిక్షను ఖరారు చేస్తూ శుక్రవారం గురజాల పదో అదనపు జిల్లా న్యాయమూర్తి ప్రియదర్శిని తీర్పునిచ్చారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కందిమళ్ల సూర్యరాజు వాదనలు వినిపించారు.

## గణనాథుని మండపాల్లో అన్నదానం



గురజాల, ఆగస్టు 29 ప్రభాతవార్తః పట్టణంలో వినాయక చవితిని పురస్కరించుకొని పాతపాటేశ్వరి అమ్మవారి దేవస్థానం వెనుకబజారులో గణేష్ ఉత్సవ మిత్రమండలి ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద శుక్రవారం అన్నదానం నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీధరరెడ్డి పాల్గొని విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మున్సుబ్ బజారులో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన అన్నదానం నిర్వహిచారు. అనంతరం లడ్డు వేలంపాట జరిపారు. విగ్రహాలను నిమజ్జనం చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## సబ్‌జైల్‌ను తనిఖీ చేసిన సివిల్ జడ్జి ప్రవళ్లిక



గురజాల, ఆగస్టు 29 ప్రభాతవార్తః గురజాల మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ గంట ప్రియదర్శిని సూచనల మేరకు శుక్రవారం పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి ప్రవళ్లిక గురజాల సబ్‌జైల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగది, టాయిలెట్స్, బ్యారెక్స్ స్టోర్ రూం పరిశీలించారు. భోజన, వైద్య సదుపాయాలను ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదులు లేకుంటే ఉచిత న్యాయ సహాయ చేస్తామన్నారు. రాజీపడదగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలన్నారు.

## దేవస్థానం భూములను అక్రమంగా అమ్మితే కఠిన చర్యలు: ఇఒ

మాచర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్తః దేవస్థాన భూములను ఆక్రమించినా, అక్రమంగా అమ్మకాలు జరిపినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కార్యనిర్వహణాధికారి పూర్ణచంద్రరావు అన్నారు. శుక్రవారం మాచర్ల శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయానికి చెందిన రెవెన్యూ సర్వే నంబర్ 404లో



ఉన్న భూమిని కొంతమంది అనుమతి లేకుండా వెంచర్ వేస్తుండగా, సమాచారం తెలిసిన దేవాలయ అధికారులు అడ్డుకున్నారు. దేవస్థానానికి చెందిన భూములు కొనడానికి గానీ, అమ్మడానికి గానీ వీల్లేదన్నారు. దేవస్థానాలకు సంబంధించి సర్వీస్ కింద ఇచ్చిన భూముల్ని వారి వారసులు అనుభవించడానికి తప్పితే వారు అమ్మడానికి కానీ, కొనడానికి గానీ యాక్ట్ 16 ఆఫ్ 2013 ప్రకారం నిషేధమన్నారు. సర్వేనంబరు 404 అర్చక స్వాములకు సర్వీసు కింద భూమిని ఇచ్చారన్నారు. వారు దేవాదాయ అనుమతి లేకుండా వెంచర్ వేసినట్లు తెలిసిందన్నారు. నిందితులపై తదుపరి చర్యల కోసం ఉన్నతాధికారులకు నివేదికను పంపామన్నారు. చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## నేడు మాచర్ల మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

మాచర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్తః మాచర్ల పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశం 30న ఉదయం 11 గంటలకు మున్సిపల్ ఛైర్మన్ మదార్‌సాహెబ్ అధ్యక్షతన జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు అన్నారు. సమావేశానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. కావున కౌన్సిల్ సభ్యులు హాజరు కావాలని కోరారు.

## ఘనంగా గణేష్ ఉత్సవాలు



వినుకొండ,ఆగస్టు29,ప్రభాతవార్తః పట్టణంలోని నిమ్మలబావి బజారు నందు గల కందుకూరి అంకమ్మ దేవస్థానం ఆవరణంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం భక్తుల కోసం భారీ అన్నదానం నిర్వహించారు. మహిళాభక్తులు ప్రదర్శించిన కోలాటం విశేషంగా ఆకట్టుకుంది. ఐదవ రోజు స్వామివారి లడ్డు వేలం పాట నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మి నరసింహస్వామి సేవా సమితి సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీయోగానంద లక్ష్మీనృశింహస్వామి దేవాలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త : పట్టణంలోని కోట సెంటర్ పులుపులవారి వీధిలో వేంచేసియున్న వీరాంజనేయ సహిత శ్రీయోగానంద లక్ష్మీనృశింహస్వామి దేవాలయ నిర్మాణానికి



రూ.లక్ష విరాళాన్ని మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్ వద్ద బార్బర్ షాపు యజమాని కె.మంగేశ్వరరావు – సామ్రాజ్యం దంపతులు అందజేశారు. శుక్రవారం ఈ మొత్తాన్ని కమిటీ సభ్యులకు అందించి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగానంద శ్రీలక్ష్మి నృశింహస్వామి దేవాలయ రాతి నిర్మాణానికి తమవంతుగా విరాళం అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో అన్ని కుటుంబాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

## పట్టణంలో ఘనంగా వినాయకచవితి వేడుకలు

నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త : పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చవితి పందిళ్లలో వేడుకలను ఆయా కమిటీలు ఘనంగా నిర్వహిస్తున్నాయి. ప్రకాష్‌నగర్‌లోని 10వ వార్డులో ఏర్పాటు చేసిన గణపతి మందిరంలో



ప్రత్యేక కార్యక్రమాలను కమిటీ సభ్యులు మాగులూరి రమణారెడ్డి, కె.లక్ష్మారెడ్డి, తియ్యగూర వీరారెడ్డి, ఆరేకూటి శ్రీనివాసరెడ్డి, నిమ్మకాయల శేఖర్‌రెడ్డి, వల్లభ పెద్దిరెడ్డి, శివాజీరెడ్డి, సంజీవరెడ్డి, వెంకటేశ్వరరావు, మల్లికార్జునరావు, మస్తాన్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు. వంద మంది మహిళలతో కుంకుమ పూజను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా కోటప్పకొండరోడ్డులోని గణేష్ సెంటర్‌లో ప్రత్యేక కార్యక్రమాలను గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ అల్లంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31వ తేదీన ఐదు వేల మంది భక్తులకు అన్నదానం జరుగుతుందన్నారు. 1వతేదీన అయ్యప్పస్వామి పడిపూజ జరుగుతుందని కన్వీనర్ అల్లంశెట్టి కిషోర్‌బాబుతో పాటు జలసూత్రం సృజన్ తెలియజేశారు.

## కృష్ణవేణి కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన

నకరికల్లు, ఆగస్టు 29 ప్రభాతవార్త : పట్టణంలోని కృష్ణవేణి నర్సింగ్ కళాశాలలో శుక్రవారం మాదకద్రవ్యాల ప్రమాదంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిసిపివో శౌరిరాజు, ఎస్.ఐ. జి.రాజీవ్‌కుమార్, సుభాని, కౌన్సిలర్ కె.శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ జోత్స్న విద్యార్థులకు పలు అంశాలను తెలియజేశారు. ఏ దేశానికైనా యువత శక్తి చాలా కీలకమన్నారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర ప్రధానమైందన్నారు. మాదకద్రవ్య రహిత దేశాన్ని సాధించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం వంటి అంశాలను తెలియజేసి సమాచారం ఏదైనా ఉంటే పోలీసులకు తెలియజేయాలన్నారు. మత్తు పదార్థాలతో యువత తమ భవిష్యత్తును చీకటిమయం చేసుకోవద్దన్నారు. ఈ సందర్భంగా ఈగల్ టీములను ఏర్పాటు చేసి మాట్లాడారు. మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను వివరించారు.

## పాఠశాల విద్యాశాఖ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతిభా అవార్డులు

నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త : పాఠశాల విద్యాశాఖ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిభా అవార్డులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శుక్రవారం అందజేశారు. పాఠశాల విద్యార్థులు సాధించిన విజయాల ఆధారంగా ఐదు పాఠశాలలను అవార్డులను ఎంపిక చేశారు. క్రీడా ప్రతిభా అవార్డులు 2025 అవార్డులను ఏఎంజి చిలకలూరిపేట ప్రథమస్థానం, నందిగామ జెడ్పీ పాఠశాల ద్వితీయ స్థానం, వినుకొండ గుడ్‌షెఫర్డ్ హైస్కూల్ తృతీయస్థానం, పెద్దమక్కెన జెడ్పీ పాఠశాల నాల్గవ స్థానం, మద్దికామయ్య జెడ్పీ పాఠశాల 5వ స్థానం సాధించాయి. ఏఎంజీ హై



స్కూల్ జిల్లాలో ప్రథమ స్థానంలో, రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడలకు సంబంధించి అందిస్తున్న ప్రోత్సాహకాలను తెలియజేశారు. క్రీడాకారులకు తమవంతు సహకారం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఉదయ్‌భాస్కర్, హుస్సేన్, ఎన్.సురేష్‌కుమార్, పి.డి. చిన్నరామయ్య, ఖాదర్‌మస్తాన్, నాగరాజు, అనీల్‌దత్త, సాంబశివరావు పాల్గొన్నారు.

# వెనుకబడిన మాచర్లకు మరింత సాయం!

## ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలపై కఠిన చర్యలు
## దమ్ము ట్రాక్టర్లను సీజ్ చేయండి
## మీడియా సమావేశంలో మంత్రి గొట్టిపాటి

కారంపూడి, ఆగస్టు 29 ప్రభాతవార్త: వెనుకబడిన మాచర్ల నియోజకవర్గానికి కూటమి ప్రభుత్వం ద్వారా మరింత సాయం అందుతుందని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. స్త్రీశక్తి పథకం విజయోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో



నూతన విద్యుత్తు సబ్‌స్టేషన్ల నిర్మాణం, సోలార్, విండ్ విద్యుత్తు ఉత్పత్తికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అన్ని విధాలుగా సహకారం అందుతుందన్నారు. మాచర్ల నియోజకవర్గానికి 10 వేల సోలార్ కనెక్షన్లు అందజేస్తామని, రానున్న రోజుల్లో విద్యుత్తు ఉత్పత్తిలో పల్నాడు జిల్లా ముందుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లాలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ల చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. దొంగలను గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు, రికవరీ యాక్టు ద్వారా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

**దమ్ము చక్రాలతో రోడ్డుపైకి వస్తే సీజ్ చేయండి: మంత్రి**

రైతులు దమ్ము చక్రాలతో రోడ్డుపైకి వస్తే ట్రాక్టర్లను సీజ్ చేయాలని మాచర్ల మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ శేషిరెడ్డిని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. రోడ్డు నిర్మాణాలకు పలు కార్యాలయాలు తిరిగి నిధులు సాధించి నిర్మిస్తుంటే, కనీస బాధ్యత లేకుండా ట్రాక్టర్ యజమానులు దమ్ము చక్రాలతో రోడ్లపైకి వచ్చి నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. రోడ్ల నిర్మాణాలు చేపట్టిన ఆరు నెలలకే రోడ్లు పాడైపోతున్నాయన్నారు. ఈ సమావేశంలో విద్యుత్తు శాఖ ఈఈ సింగయ్య, ఏడీఈ వీరేశ్వరరావు, ఇన్‌ఛార్జి ఏఈ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## భూమాయపాలెంలో ఘనంగా గణేష్ ఉత్సవాలు
### -హోరాహోరీగా సాగిన స్వామివారి లడ్డూ ప్రసాదం వేలం
### -రూ.1,51,000తో వేలంపాటలో దక్కించుకున్న మాజీ సర్పంచ్ ఏసుబాబు

నూజెండ్ల,ఆగస్టు29,ప్రభాతవార్త: మండలంలోని భూమాయపాలెం గ్రామంలో గణేష్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం స్వామివారి లడ్డు వేలం పాట నిర్వహించారు. గ్రామస్తులతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. హోరా హోరీగా సాగిన





స్వామివారి లడ్డు వేలంలో భూమాయపాలెం మాజీ సర్పంచ్,పారిశ్రామికవేత్త అయిన రాజవరపు ఏసుబాబు రూ. 1,51,000తో స్వామివారి లడ్డు దక్కించుకున్నారు. స్వామివారి లడ్డు వేలం పాటలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని స్వామివారి ఆశీస్సులు గ్రామస్తులతోపాటు ప్రజలందరిపై ఉండాలని ఏసుబాబు ఆకాంక్షించారు.

## డాక్టర్ బి.ఆర్.సుషీల్‌కుమార్‌కు తెలుగు కీర్తి పురస్కారం



నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణానికి చెందిన డాక్టర్ బి.ఆర్.సుషీల్‌కుమార్‌కు పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ తెలుగు కీర్తి పురస్కారాన్ని అందజేసింది. శుక్రవారం తెలుగుభాష దినోత్సవం సందర్భంగా తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో పురస్కారం అందజేశారు. వ్యవస్థాపకులు అద్దంకి రాజా మాట్లాడుతూ పురస్కార గ్రహీత సుషీల్‌కుమార్ విద్యావేత్తగా, సామాజికవేత్తగా, సంరక్ష సొసైటీతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. అదే విధంగా మాతృభాష సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణలో భాగంగా విశేషమైన సేవలను అందిస్తూ దశాబ్దాలుగా తెలుగుభాషకు ఎంతో సేవను చేస్తున్నారని వివరించారు. డాక్టర్ బి.ఆర్.సుషీల్‌కుమార్ మాట్లాడుతూ తనకు వచ్చిన అవార్డును బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. తెలుగుభాష సంస్కృతికి అందించే సేవలు భవిష్యత్తులోనూ కొనసాగించేందుకు తనకు ఈ పురస్కారం ప్రోత్సాహకం అందించిందని తెలియజేశారు.

## అక్రమ కేసులతో వైకాపా కార్యకర్తలను వేధించడం అన్యాయం : డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త : నరసరావుపేట నియోజకవర్గంలో వైకాపా కార్యకర్తలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని వైకాపా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సబ్‌జైల్లోని కార్యకర్తలు ఈశ్వరరెడ్డి, మల్లి, సాంబశివరావు, గోపిలను పరామర్శించి ధైర్యం



చెప్పారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. శ్రీనివాస గిరిజనకాలనీలో టిడిపికి చెందిన శివకృష్ణ అనే కార్యకర్త తన ఇంటిపై తానే పెట్రోల్ బాంబులు వేసుకొని పోలీస్ కేసు పెట్టడం జరిగిందన్నారు. తెల్లవారుజామున ఇళ్ళల్లో నిద్రిస్తున్న తమ పార్టీకి చెందిన నలుగురు కార్యకర్తలను పోలీసులు అన్యాయంగా అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఆ రోజే తాము పోలీసులకు ఫోన్ చేసి సిసి ఫుటేజ్ వివరాలను అందించామని, సిసి కెమేరాలలో ఎక్కడా తమ కార్యకర్తలు కనిపించలేదన్నారు. దీంతో పోలీసులు చిన్న కేసు పెట్టి పంపిస్తామని చెప్పారన్నారు. అయితే నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి సబ్‌జైలుకు పంపడం దారుణమన్నారు. తమకంటూ ఒక రోజు వస్తుందని, ఆ రోజు ఖచ్చితంగా వైకాపా కార్యకర్తలను వేధించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు.

## ‘ఛలో విశాఖ’కు తరలి వెళ్ళిన ‘జనసేన’ నేతలు

నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త : డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో విశాఖపట్నంలో జరుగుతున్న జనసేన పార్టీ సేనాతో జనసేనాని ప్లీనరీకి నరసరావుపేట నియోజకవర్గం నుండి 51 మంది క్రియాశీలక సభ్యులు, వీర మహిళలు శుక్రవారం తరలివెళ్ళారు.



ఈ కార్యక్రమంలో నాయకులు షేక్.అద్రూఫ్ మాట్లాడుతూ విశాఖపట్నంలో ఈ నెల 30వతేదీన జరగబోయే కార్యక్రమానికి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి సయ్యద్ జిలానీ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు హాజరౌతున్నారని తెలిపారు. జనసేన పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి వెన్నుదన్నుగా నిలిచిన కార్యకర్తలతో నేరుగా డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ భేటీ అవుతున్నారని, వారి అభిప్రాయాలను తెలుసుకుంటారని ఈ సందర్భంగా నాయకులు ఎస్.కె.అద్రూఫ్ వివరించారు.

## సాగర్ డ్యామ్‌ను సందర్శించిన మంత్రి ‘గొట్టిపాటి’, ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి



విజయపురిసౌత్, ఆగస్టు 29 ప్రభాతవార్త: నాగార్జునసాగర్ డ్యామ్‌ను విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవి, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం సందర్శించారు. సాగర్ ప్రాజెక్ట్ 26 క్రస్టుగేట్ల ద్వారా విడుదలవుతున్న నీటి ప్రవాహాన్ని నూతన వంతెన వద్ద నుంచి తిలకించారు. సాగర్ డ్యామ్‌కు ఈ ఏడాది ముందుగానే వరద నీరు రావడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. మంత్రి వెంట ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, యువనాయకుడు జూలకంటి అక్కిరెడ్డి, చిరంజీవిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఏపీఆర్‌డీసీ కళాశాలలో ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

విజయపురిసౌత్, ఆగస్టు 29 ప్రభాతవార్త: విజయపురిసౌత్‌లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలుగుభాషా వికాసానికి విశేష సేవలందించిన గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటారని ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ నయీమ్‌భాను పేర్కొన్నారు. ఈ



సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు సేవలను కొనియాడారు. అనంతరం ఆంగ్ల భాషా అధ్యాపకులు బాషా మాట్లాడుతూ వృత్తిపరంగా ఆంగ్లం బోధించినప్పటికీ తెలుగు భాషంటే ఇష్టమని, తెలుగు భాషాభివృద్ధికై తెలుగును అభ్యసించాలన్నారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ రత్నశేఖర్ మాట్లాడుతూ తెలుగుభాష ప్రాధాన్యతను, తెలుగు శాసనాల ఆధారాలను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## రహదారిపై దమ్ము ట్రాక్టర్లకు రూ.20 వేలు జరిమానా: ఎస్సై వాసు

కారంపూడి, ఆగస్టు 29 ప్రభాతవార్త: ప్రధాన రహదారులపై దమ్ము ట్రాక్టర్లు తిప్పితే కఠిన చర్యలు తప్పవని కారంపూడి ఎస్సై వాసు అన్నారు. గురువారం సాయంత్రం దాచేపల్లి రహదారిలో వెళ్తున్న



రెండు దమ్ము ట్రాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాచర్ల వెహికల్ ఇన్‌స్పెక్టర్ శేషిరెడ్డి శుక్రవారం రూ.20 వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై వాసు మాట్లాడుతూ ప్రధాన రహదారులపై దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు తిప్పితే జరిమానా విధిస్తామన్నారు. దమ్ము ట్రాక్టర్లు రహదారులపై కనపడితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.

## కారంపూడిలో ఘనంగా తెలుగుభాషా దినోత్సవం





కారంపూడి, ఆగస్టు 29 ప్రభాతవార్త: కారంపూడి మండలంలో పలు పాఠశాలలు, సేవాసంస్థల ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కారంపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్‌లో గిడుగు వెంకట రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.పుల్లమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

**ఒప్పిచర్లలో జాతీయ క్రీడా దినోత్సవం**



ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడ, తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆగస్టు 29న మేజర్ ధ్యాన్‌చంద్, గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా వేడుకలు నిర్వహించారు. హెచ్‌ఎం విలియం శౌరిబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆటల పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల టీచర్లు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

**సెయింట్ జోన్స్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ సంబరాలు**

తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు పుట్టినరోజునే తెలుగు భాషకి పండుగ రోజుగా జరుపుకున్నారు. తెలుగు భాష గొప్పతనాన్ని రెవరెండ్ ఫాదర్ మర్రి అనిల్‌కుమార్ వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ బినోమా, టీచర్లు పాల్గొన్నారు. విద్యార్థుల ఆటల పోటీలు, పొడుపు కథలు, వేషధారణ, తెలుగు వస్త్రాలంకరణ, సంప్రదాయాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్: చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ,ఆగస్టు29,ప్రభాతవార్త: ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కొత్తపేట నందు చీఫ్‌విప్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జీ.వీ పాల్గొన్నారు. వివిధ సమస్యలపై



పట్టణంతోపాటు నియోజకవర్గంలోని గ్రామాలకు చెందిన ప్రజలు అర్జీలు జీ.వీకి అందజేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ గత వైకాపా పాలనలో ప్రజలు సమస్యలతో సతమతమయ్యారన్నారు. కూటమి ప్రభుత్వం పూర్తిగా ప్రజల పక్షపాతి అని ప్రజాదర్బార్‌కు వచ్చే ప్రతి అర్జీని అధికారులు త్వరితగతిన పరిష్కారించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ‘సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం లాంటిది’

వినుకొండ,ఆగస్టు29,ప్రభాతవార్త: సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్న పేదలకు వరం లాంటిదని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కొత్తపేట నందు గల చీఫ్‌విప్ కార్యాలయం నందు నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులైన 73 మందికి రూ.38.43 లక్షలు చెక్కులు జీ.వీ అందజేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ పేదలకు సహాయం




చేయాలనే సంకల్పంతో సీఎం చంద్రబాబునాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 832 మందికిగాను రూ.5.79 కోట్లు సాయం చేశామని పేర్కొన్నారు. గత వైకాపా పాలనలో సీఎంఆర్‌ఎఫ్ పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. పేదలకు మంచి చేసే ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారాలు చేయడం తగదన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హత్యకు గురైన పుష్పలత కుటుంబానికి జీవి పరామర్శ



వినుకొండ,ఆగస్టు29,ప్రభాతవార్త: ఇటీవల పట్టణంలోని కళ్యాణపురి కాలనీలో హత్యకు గురైన ఆలపాటి పుష్పలత కుటుంబాన్ని ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు శుక్రవారం పరామర్శించారు. మృతురాలి భర్త ఆలపాటి రవితో మాట్లాడి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షిస్తుందన్నారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట పలువురు కూటమి నాయకులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ తెలుగుభాషా,క్రీడా దినోత్సవం



నూజెండ్ల,ఆగస్టు29,ప్రభాతవార్త: మండలంలోని కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ క్రీడా దినోత్సవం, జాతీయ తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేజర్ ధ్యాన్‌చంద్, గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిడుగు రామ్మూర్తి వాడుక భాషకు ప్రాచుర్యం కల్పించారని ఆయన సేవలు ఎనలేనివని కొనియాడారు. క్రీడా రంగంలో ధ్యాన్‌చంద్ చేసిన సేవలు యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట నాగ బసవయ్య,ఉపాధ్యాయులు చిన్న గోవిందు,ఎల్ అంజిరెడ్డి,టి.శ్రీనివాసరావు, సూర్య ప్రకాష్‌రావు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన

రొంపిచర్ల, ఆగస్టు 29 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో శుక్రవారం హెచ్ఐవి/ ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్, టార్గేటెడ్, ఇంటర్వెన్షన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక సదస్సును నిర్వహించారు. హెచ్ఐవి/ ఎయిడ్స్ వ్యాధుల గురించి తెలియజేశారు. అదే విధంగా మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే అనర్థాలను తెలియజేశారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, తమ భవిష్యత్తును చీకటిమయం చేసుకోవద్దని, డ్రగ్స్ వినియోగం చట్టరీత్యా నేరమని తెలిపారు. అదే విధంగా టోల్‌ఫ్రీ నెంబర్లు 1097 గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి.కృష్ణ, ప్రిన్సిపాల్ అశోక్, అధ్యాపకులు త్రినాథ్, నరేష్, రమ్య, శ్రీను, ఓఆర్‌డబ్ల్యూ మేరీ, మీరా, పిఈలు విజయరజిని, షహన్వ, బాజీ, మణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు జెడ్పీ పాఠశాలలో తెలుగుభాష, క్రీడా దినోత్సవాలు

నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త : మండలంలోని ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగుభాష, క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. వివరాలను సైన్స్ ఉపాధ్యాయులు ఏఏ మధుకుమార్ తెలియజేశారు. జాతీయ క్రీడా దినోత్సవంతో పాటు తెలుగుభాష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించామన్నారు. అదే విధంగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలు జరిగాయన్నారు. ఆయా పోటీలలో విజేతలకు పాఠశాల హెచ్ఎం సుందరరావు బహుమతులను అందజేశారని తెలియజేశారు. తెలుగుభాష ప్రాధాన్యతను, క్రీడా దినోత్సవ విశిష్టతను సభలో ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.వి.సుబ్బారెడ్డి, పి.డి. సి.హెచ్.కోటేశ్వరరావు, సుధాకరరెడ్డి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి అంబటి వ్యాఖ్యలను ఖండించిన టిడిపి నాయకులు

నకరికల్లు, ఆగస్టు 29 ప్రభాతవార్త : మాజీమంత్రి అంబటి రాంబాబు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణపై చేసిన వ్యాఖ్యలను టిడిపి నాయకులు శుక్రవారం ఖండించారు. న్యాయవాది ఆలీభాష, బి.శ్రీనివాసరావు, టి.వెంకట ఆంజనేయులు, అనుమోలు శ్రీనులు విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మాజీమంత్రి అంబటి రాంబాబు తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎంత అవినీతికి పాల్పడ్డారో అందరికీ తెలుసునన్నారు. చివరికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీలోనూ కమీషన్లు తీసుకున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తన గెస్ట్‌హౌస్ కట్టిన తాపీ మేస్త్రీకి సైతం డబ్బులు ఇవ్వలేదని విమర్శించారు. అభివృద్ధిని ఓర్వలేక మాజీమంత్రి అంబటి రాంబాబు ఇటువంటి దిగజారుడు విమర్శలు చేస్తున్నారని టిడిపి నాయకులు అన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితునికి జైలు, జరిమానా

నరసరావుపేట క్రైం, ఆగస్టు 29 ప్రభాతవార్త : హత్యాయత్నం కేసులో నిందితునికి జైలు, జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. నిందితులు వీరశ్రీ నాగ వెంకటసత్యమూర్తి, చేగొంది నానితో పాటు తొమ్మిది మంది ముద్దాయిలకు సంబంధించి శుక్రవారం న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఫిర్యాదు చేసిన తోట నాగవేణు చిలకలూరిపేట పట్టణంలో వాటర్‌ప్లాంట్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. వేణును ఫేస్‌బుక్ గ్రూపులో ఏ-2గా ఉన్న నాని చేర్చడం జరిగిందన్నారు. ఆ గ్రూపులో జరిగే అన్యాయాలను ఫిర్యాది ప్రశ్నించడంతో 2021 జనవరి 29న వాటర్‌ప్లాంట్‌లోకి పది మందితో కలిసి రాళ్ళు, కర్రలతో తీవ్రంగా కొట్టి వేణును గాయపరిచారు. అప్పటి టౌన్ ఎస్.ఐ. మోహన్ ఛార్జిషీట్ దాఖలు చేసి నిందితులకు సంబంధించిన సాక్ష్యాలతో వారిని కోర్టులో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి లావణ్య ముద్దాయిలకు మూడేళ్ళు జైలు, జరిమానా విధించారు.

## తెలుగుతల్లికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ప్రత్యేక పూజలు

నరసరావుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త : తెలుగుతల్లికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శుక్రవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్థానిక గాంధీపార్కులోని తెలుగుతల్లి విగ్రహాన్ని సందర్శించి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుభాషా దినోత్సవ



ప్రాముఖ్యతను తెలియజేశారు. తెలుగుభాష ఎంతో మాధుర్యమని తెలిపారు. తెలుగుభాష గొప్పతనాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని స్మరించుకునే రోజు అని తెలిపారు. బాషా ఉద్యమ నాయకుడు గిడుగు వెంకట రమామూర్తి జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం జరగడం సంతోషమన్నారు. కృష్ణదేవరాయలు వంటి రాజులు తెలుగుభాషకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. డిజిటల్ యుగంలోనూ ఇంగ్లీష్ భాష ప్రాధాన్యత పెరిగిన నేపథ్యంలో తెలుగు తన ప్రాముఖ్యతను మాత్రం చాటుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

**నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటన...**

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శుక్రవారం నియోజకవర్గంలో పర్యటించారు. ఇస్సపాలెం నుండి జొన్నలగడ్డ వైపు వెళ్ళే మేజర్ కాలువలో చెత్త పేరుకుపోవడంతో నీటి ప్రవాహం నిలిచిపోయింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మున్సిపల్ సిబ్బందితో అక్కడకు చేరుకొని చెత్తను తొలగించి కాలువ సజావుగా పారే విధంగా చర్యలు తీసుకున్నారు. అదే విధంగా స్టేషన్‌రోడ్డులో డ్రైయినేజీ సమస్యపై స్వయంగా పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు డ్రైన్లు శుభ్రం చేసుకోవాలని, అంటువ్యాధులు ప్రభలే రోజుల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## పాఠశాలల్లో తెలుగుభాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు








చిలకలూరిపేట,ఆగస్టు29,ప్రభాతవార్త: పట్టణంలో పలు పాఠశాలల్లో శుక్రవారం తెలుగుభాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. వేద పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా మా తెలుగుతల్లికి మల్లెపూదండ అనే పాటతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ శ్రీగిరి స్వరూప విద్యార్థులందరిని ప్రత్యేకంగా అభినందించారు. ఇంటిగెలిచి రచ్చ గెలవాలనే సూక్తి మనం గుర్తుకు తెచ్చుకోవాలని,మాతృభాషలో ప్రతిభ సాధించినట్లయితే ఉన్నతమైనటువంటి శిఖరాలను అధిరోహించడం సులభమవుతుందని తెలిపారు. అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యవర్ధి తెలుగుభాష గొప్పదనాన్ని తెలియచేస్తూ మాతృభాషలో ప్రతిభలేనిదే ఇతర భాషలలో రాణించలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డానియేల్, ఆపరేషనల్ డైరక్టర్ జోసెఫ్, తెలుగు హెచ్ఓడి వేదాంతం పార్థసారథి, వ్యాయామోపాధ్యాయుడు మనోహర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఏయంజి పాఠశాలలో జాతీయ క్రీడోత్సవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు రోజులుగా నిర్వహించిన ఆటలపోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏయంజి డైరక్టర్ డాక్టర్ అరుణకుమార్ కె మహంతి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం కె కృపాదానం,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా వాసవి కన్యకాపరమేశ్వరి ధర్మసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల విజేతలకు భామా ఫ్యాషన్ అధినేత కొంజేటి వెంకటరత్నం దంపతుల సహకారంతో బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసంఘం అధ్యక్షుడు పసుమర్తి సూర్యప్రకాశరావు, గౌరవ అధ్యక్షుడు గుర్రం సాంబశివరావు, సాహితీ విమర్శకులు డాక్టర్ పివి సుబ్బారావు,జెవివి రాష్ట్ర కార్యదర్శి దార్ల బుజ్జిబాబు, విశ్రాంత ఉపాధ్యాయులు బొప్పూడి వెంకటేశ్వర్లు,బి అజయ్ బాబులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్ష కార్యదర్శులుగా గట్టినేని సాయి మాణిక్యరావు



నాదెండ్ల,ఆగస్టు29,ప్రభాతవార్త: నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షునిగా ఎండుగుంపాలెంకు చెందిన గట్టినేని సాయి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గట్టుపల్లి మాణిక్యరావు, ఉపాధ్యక్షులుగా మద్దిబోయిన చంద్రశేఖర్, జి కళ్యాణ్, షేక్ అన్వర్‌లు ఎన్నికయ్యారు. అదేవిధంగా నాదెండ్ల మండల తెలుగుయువత అధ్యక్షులుగా నాతాని వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ఒంగోలు కృష్ణమూర్తిలను ఎన్నుకున్నారు. ఎన్నిక కాబడిన నేతలు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మురకొండ మల్లిబాబు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

## హోటళ్లు, లాడ్జీలు, మాంసం దుకాణాల్లో తనిఖీ



చిలకలూరిపేటటౌన్,ఆగస్టు29,ప్రభాతవార్త: పురపాలక సంఘ పరిధిలోని 1వ డివిజన్ పారిశుధ్య అధికారి సిహెచ్ రమణరావు శుక్రవారం పట్టణంలోని లాడ్జీలు, హోటళ్ళు, మాంసం దుకాణాలు, విశ్రాంత భవనాలపై మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా పట్టణంలో విషజ్వరాలు, వైరల్ ఫీవర్లు విజృంభిస్తున్నాయని అదేవిధంగా ఫుడ్ పాయిజన్‌తో పలువురు విద్యార్థులు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని ఈ విషయాన్నంతటిని దృష్టిలో ఉంచుకొని ప్రజారోగ్యం, పరిసరాలు పరిశుభ్రత, పరిశుభ్రమైన ఆహారం అందించే విషయంలో నియమనిబంధనలు పాటించకుండా వ్యవహరించినట్లయితే కఠినంగా వ్యవహరించాలని కమిషనర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు శానిటరీ ఇన్స్పెక్టర్ రమణరావు తెలిపారు.

## సిఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే 'కన్నా'



సత్తెనపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వివరించారు. అదే విధంగా సమస్యలను తెలియజేసి పరిష్కారానికి సంబంధించి నిధులు విడుదల చేయాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.

## సత్తెనపల్లి గణపతి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే 'కన్నా'

సత్తెనపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త : పట్టణంలోని గణపతి ఉత్సవాల్లో శుక్రవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గణనాధుని మండపాలను సందర్శించి స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముందుగా ఆయనకు ఆయా కమిటీలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాధుని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. కుల,మతాలకు అతీతంగా ఈ కార్యక్రమం జరగడం సంతోషమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.



## అంబటి వ్యాఖ్యలను ఖండించిన టిడిపి నాయకులు

సత్తెనపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త : సత్తెనపల్లి నియోజకవర్గంలో విద్యుత్‌శాఖలోని షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగులను తొలగించారని మాజీమంత్రి అంబటి రాంబాబు ఆరోపించడం, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను విమర్శించడాన్ని టిడిపి నాయకులు శక్రవారం ఖండించారు. ఈ సందర్భంగా



నాయకులు నాగోతు శౌరయ్య, అవంచేశ్వరరావు, విజయభాస్కరరెడ్డి, రాఘవరావు, వెంకటేశ్వరరావు మాట్లాడారు. అంబటి చరిత్ర అందరికీ తెలుసునన్నారు. వైకాపా హయాంలోనే రమేష్ అనే ఉద్యోగిని ఆయన తొలగించారని గుర్తు చేశారు. అయితే టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయనకు తిరిగి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజి స్ట్రేషన్ చేసుకొని అంబటి రాంబాబు అనుభవిస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా డప్పు రాంబాబుగా ఆయనకు నామకరణం ఉందన్నారు. మరోసారి సత్తెనపల్లి వైపు తిరిగి చూస్తే సహించబోమని నాయకులు హెచ్చరించారు.

## హరికృష్ణకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కన్నా



సత్తెనపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త : కీర్తిశేషులు నందమూరి హరికృష్ణ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి శుక్రవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు నాగోతు శౌరయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, నియోజకవర్గ, మండల, పట్టణ తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ టిడిపి పొలిట్ బ్యూరోసభ్యునిగా, మంత్రిగా, ఎం.పి.గా హరికృష్ణ ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలను ఎంతో ఆప్యాయంగా పలకరించేవారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. అదే విధంగా మాజీ ఎంపిపి నాగోతు శౌరయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయ వారసత్వం, నటనా వారసత్వాన్ని హరికృష్ణ అందిపుచ్చుకున్నారని తెలిపారు. తెలుగు సినిమా పరిశ్రమకు ఎంతో కృషి చేశారన్నారు.

## గణేష్ మండప ఊరేగింపులో అసభ్యకర నృత్యాలు!

పెదకూరపాడు, ఆగస్టు 29 ప్రభాతవార్త : మొదటి రోజు పూజలు అందుకున్న బొజ్జ గణపయ్య ను మండపాల నుంచి నిమజ్జనానికి ఊరేగింపుగా తరలించారు. గురువారం రాత్రి ఉత్సవాల పేరుతో



కమిటీ సభ్యులు అత్యుత్సాహం ప్రదర్శించారని భక్తులు వాపోతున్నారు. భక్తి పూర్వకంగా పండుగ జరుపుకోవాల్సింది పోయి దేవుడి ఊరేగింపులు అసభ్యకర నృత్యాలు ఏర్పాటు చేయడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. గణేష్‌ని దర్శించుకునేందుకు కుటుంబ సమేతంగా గ్రామాల నుంచి మహిళలు, ప్రజలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పలు ప్రదేశాల నుంచి డ్యాన్సర్లను రప్పించి ఐటెం సాంగ్స్‌కు నృత్యాలు చేయించడంపై తిలకించేందుకు వచ్చిన భక్తులు ఇదెక్కడి చోద్యం అని నివ్వెరపోయారు.


## గణేష్ ఉత్సవాల్లో భాగంగా భారీఎత్తున మహా అన్నదానం

రాజుపాలెం, ఆగస్టు 29 ప్రభాతవార్త : రాజుపాలెంలో జై గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 11వ వార్షికోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని విగ్రహం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని కూటమి నాయకులు ప్రారంభించారు. మహా అన్నదానం సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి కమిటీ సభ్యులు అన్నదానానికి ఆహ్వానించారు. కేవలం దాతల సహకారంతో 11వ సారి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. నాయకులు పగడాల శ్రీనివాసరావు, చొక్కా మల్లికార్జునరావు, రామారావు, వీరయ్య, వాసా వెంకటేశ్వర్లు, కుందురు పేతురు, జంగం రాజేశ్వరరావు, సకినాల ధర్మారావు, రమేష్, గంగారావు, తిలక్ తదితరులు పాల్గొన్నారు.



## మేజర్ ధ్యాన్ చంద్, గిడుగు వెంకట రామమూర్తికి నివాళులు

పెదకూరపాడు, ఆగస్టు 29 ప్రభాతవార్త : హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్, తెలుగుభాష, వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి దంపతులు జయంతి



సందర్భంగా పెదకూరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేవీ రమణ మాట్లాడుతూ ధ్యాన్ చంద్ హాకీ క్రీడల్లో వరుసగా 1928, 1932, 1936లో ఒలింపిక్ గేమ్స్‌లో స్వర్ణ పతాకం తెచ్చి పెట్టారన్నారు. ఆయన పేరా క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డును బహూకరిస్తారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరచాలని కోరారు. గిడుగు వెంకట రామమూర్తి భాషా ఉద్యమాలకు గొడుగు లాంటి వారిని కొనియాడారు. వాడుక భాషను వ్యతిరేకించే వారికి ఆయన పిడుగు లాంటి వారని అన్నారు. తెలుగు వాడుక భాషకై ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. మాతృభాషను మృత భాష కాదని తెలిపారు. గిడుగు జయంతి తెలుగు భాషా దినోత్సవం జరపటం ఆంధ్రులకు గర్వకారణం అని అన్నారు. తెలుగుతో పాటు ఇంగ్లీషులో కూడా విద్యార్థులు రాణించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బలుసుపాడులో లక్ష్మీగణపతికి ప్రత్యేక పూజలు

పెదకూరపాడు, ఆగస్టు 29 ప్రభాతవార్త : మండలంలోని బలుసుపాడు గ్రామంలో వేంచేసియున్న లక్ష్మీగణపతి ఆలయం 2004 లో ప్రతిష్ఠించారని ఆలయ అర్చకులు నుదురుపాటి శర్మ తెలిపారు. ప్రతిష్ఠ అనంతరం 22 సంవత్సరాలుగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వినాయకచవితి



నిర్వహిస్తున్నామని తెలిపారు. వినాయక చవితి మహోత్సవాలను ఐదు రోజులుగా పాంచానిక దీక్షతో నిర్వహించుకుంటూ భక్తులు కోర్కెలు తీర్చే దైవంగా లక్ష్మీ గణపతి స్వామిని కొలవబడుతున్నారు. మూడవ రోజు శుక్రవారం లక్ష్మీగణపతి స్వామివారిగా అలంకరణ చేసి హోమాలు నిర్వహించారు. అలాగే ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించడంతో పాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బచ్చు హనుమంతరావు, ఎల్ఐసి హనుమంతరావు, మారెళ్ళ కోటేశ్వరరావు, అంబటి వెంకట నరసింహారావు, గుండా గుమ్మల సాంబశివరావు, మందపల్లి సుబ్బారావు, ఏపూరి శివయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి శ్రేణులపై నమోదైన తప్పుడు కేసుల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సిఎంకు 'ప్రత్తిపాటి' వినతి



చిలకలూరిపేట,ఆగస్టు29,ప్రభాతవార్త: జగన్ ప్రభుత్వంలో టిడిపి శ్రేణులపై నమోదయిన అక్రమ కేసుల పరిష్కారంతో పాటు, ప్రధానంగా రైతాంగం ఎదుర్కొంటున్న ఇతర సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని కలసి విజ్ఞప్తి చేశారు. జగన్ రెడ్డి కక్ష్య సాదింపులో బాగంగా గతంలో నంద్యాలలో జరిగిన చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ నాడు నియోజకవర్గంలో చేపట్టిన ధర్నాలు, ఆందోళనలపై నాటి పాలకులు, తనతో సహ టిడిపి శ్రేణులపై తప్పుడు కేసులు నమోదు చేశారని, వాటి విచారణలోబాగంగా ఇప్పటికీ కోర్టులకు హజరవుతున్నట్లు ప్రత్తిపాటి ముఖ్యమంత్రికి తెలియచేశారు. నేడు కూడా 54మంది టిడిపి శ్రేణులో కోర్టుకు హజరయ్యామని ప్రత్తిపాటి వివరించారు. ఎన్ఆర్ఈజిఎస్ నిధుల విడుదలతో పాటు, సియంఆర్ఎఫ్ సాయం విషయంలో ఉదారంగా వ్యవహరించాలని, పొగాకు కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, ఎరువులు, విత్తనాల సరఫరాల జాప్యాన్ని నివారించి రైతులకు సకాలంలో అవి అందేలా చూడాలని ముఖ్యమంత్రిని ప్రత్తిపాటి కోరారు. కొండవీడు కోట అభివృద్ధిలో బాగంగా చేపట్టాల్సిన పనులను ఇదివరకే ముఖ్యమంత్రికి ప్రత్తిపాటి తెలియచేశారు. అదే విషయాన్ని మరోసారి గుర్తుచేశారు. కొండవీడు కోటను జాతీయస్థాయి పర్యాటక కేంద్రంలా తీర్చి దిద్దేలా, కేంద్ర ప్రభుత్వ సహయ సహకారాలు అందేలా చూడాలని ప్రత్తిపాటి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో వనరులు, భూలభ్యతను దృష్టిలో పెట్టుకొని అవసరమైన పారిశ్రామిక ప్రాజెక్ట్‌ల కేటాయింపులపై దృష్టి పెట్టాలని కోరారు. చిలకలూరిపేట పట్టణాభివృద్ధితో పాటు మున్సిపల్ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారానికి సకాలంలో నిధులు అందేలా చూడాలని ప్రత్తిపాటి సియంకు విజ్ఞప్తి చేశారు. తప్పుడు కేసుల నమోదుపై అధికారులతో చర్చించి సరైన పరిష్కారం దిశగా నిర్ణయం తీసుకున్నామని ముఖ్యమంత్రి ప్రత్తిపాటికి తెలియచేశారు. కక్ష్యసాధింపులలో బాగంగా నమోదయిన కేసులను చట్టపరంగానే పరిష్కరించి పార్టీ శ్రేణులకు న్యాయం చేద్దామని ముఖ్యమంత్రి చెప్పటంపై ప్రత్తిపాటి సంతోషం వ్యక్తం చేశారు. ప్రత్తిపాటి తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ముఖ్యంగా రైతాంగ సమస్యలపై అధికారులతో మాట్లాడతానని, పొగాకు కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై అధికారులతో మాట్లాతానని ముఖ్యమంత్రి చెప్పినట్లు ప్రత్తిపాటి తెలిపారు. కొండవీటి కోట అభివృద్ధి పనులపై కేంద్రంతో మాట్లాడి వీలైనంత త్వరగా నిధులు అందేలా చూస్తామని, పట్టణాభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయింపుపై కేంద్ర మంత్రితో మాట్లాడతానని ముఖ్యమంత్రి తెలియచేశారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజా సమస్యలు, నియోజకవర్గ ప్రగతికి సంబందించిన అంశాలపై ముఖ్యమంత్రి సత్వర స్పందనపై ప్రత్తిపాటి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, టిడిపి నాయకులు



చిలకలూరిపేట,ఆగస్టు29,ప్రభాతవార్త: శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆయన అనుచరులపై వైసిపి ప్రభుత్వంలో పెట్టిన కేసులకు సంబంధించి జూనియర్ సివిల్‌కోర్టులో ప్రత్తిపాటి అనుచరులతో కలసి హజరయ్యారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి సెప్టెంబర్ 1వ తేదిన తీర్పు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. జగన్ ప్రభుత్వ హయంలో 2023 సెప్టెంబర్‌లో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ నియోజకవర్గంలో టిడిపి శ్రేణులు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పిలుపుమేరకు జాతీయ రహదారిపై తిమ్మాపురం వద్ద ధర్నా చేశారని యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. ఈ కేసుకు సంబంధించి యడ్లపాడు మండలానికి చెందిన 20మంది టిడిపి నాయకులపై కేసు నమోదయింది. అదేవిధంగా అర్బన్ పోలీస్ స్టేషన్‌లో నమోదయిన మరొ కేసుకు సంబంధించి కూడా ప్రత్తిపాటితో పాటు మరో 29మంది టిడిపి సీనియర్ నాయకులు కోర్టుకు హజరయ్యారు. అప్పటి మంత్రి విడదల రజిని, ఆమె మరిది విడదల గోపి, అతని అనుచరులు, పలువురు వైసిపి నేతలు కోటప్పకొండ వద్ద టిడిపి నేతలు, కార్యకర్తలతో ఘర్షణకు పాల్పడిన అనంతరం చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన ఘటనపై టిడిపి నేతలు, కార్యకర్తలతో పాటు ప్రత్తిపాటిపై కేసు నమోదైంది. ఈ కేసులో ఉన్న మొత్తం 30మంది కూడా కోర్టుకు హజరయ్యారు. వీరిలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పఠాన్ సమద్‌ఖాన్, కుర్రా అప్పారావు, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, ముద్దన నాగేశ్వరరావు, జంగా వినాయకరావు, తూబాటి శ్రీహరి, పిల్లి కోటి, జవ్వాజి బుచ్చిబాబు, మారెళ్ల అప్పారావు, స్టీఫెన్ కరుణాకర్, పోపూరి వెంకయ్య తదితరులు ఉన్నారు. వీరి తరుపున న్యాయవాదులు ఈపూరి బ్రహ్మానందం, తూబాటి పూర్ణచంద్రరావు, జివిహెచ్ ప్రసాద్, టిడిపి లీగల్ టీమ్ విచారణకు హజరయ్యారు.

## ప్రత్తిపాటి నారాయణమ్మకు ఘననివాళి



చిలకలూరిపేట,ఆగస్టు29,ప్రభాతవార్త: చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి ప్రత్తిపాటి చిన నారాయణమ్మ ప్రధమ వర్ధంతిని శుక్రవారం ప్రత్తిపాటి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఆయన సతీమణి వెంకటకుమారి, నియోజకవర్గ టిడిపి సమన్వయర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మూడు మండలాల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ,కామినేని సాయిబాబు, పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి,టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా, గౌడ కార్పోరేషన్ డైరక్టర్ కందుల రమణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలకు చెందిన అధికారులు, నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలు, పట్టణానికి చెందిన వివిధ స్థాయిలలో, వివిద పదవులలో ఉన్న టిడిపి నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## భాస్కర్‌కు నివాళులర్పించిన 'ప్రత్తిపాటి'



చిలకలూరిపేట,ఆగస్టు29,ప్రభాతవార్త: పట్టణంలోని ప్రముఖ వ్యాపారసంస్థ మమ్మిడాడీ షోరూం అధినేత కొత్తమాసు భాస్కర్ గురువారం రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి విదితమే. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వారి నివాసానికి వెళ్లి భాస్కర్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి సోదరుడు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొత్తమాసు శ్రీనివాసరావును పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి ఆరెకట్ల కోటేశ్వరరావు, టిడిపి నాయకులు మురకొండ మల్లిబాబు, మద్దుమాల రవి, కె కోటేశ్వరరావు, ఎస్‌కె అజారుద్దిన్, కనమర్లపూడి రమేష్, రియాజ్ తదితరులు పాల్గొని భాస్కర్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు.


## భాస్కర్ భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ రాజశేఖర్





చిలకలూరిపేట,ఆగస్టు29,ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మమ్మిడాడి షోరూం అధినేత కొత్తమాసు భాస్కర్ భౌతికకాయాన్ని శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ శుక్రవారం సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కొండ్రగుంట రామకృష్ణ, తియ్యగూర నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగా ప్రముఖ న్యాయవాది సాలె పీటర్‌పాల్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాదపడుతూ తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ తూర్పు దళితవాడలో ఉన్న వారి నివాసానికి వెళ్లి పీటర్‌పాల్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గేరా లింకన్, సాతులూరి కోటి, కె రామకృష్ణ, డి ఏలియా, చుక్కా డేవిడ్, గ్రంధి అంజనేయులు, షేక్ కరిముల్లా, సాతులూరి రాజు, దాసు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## మున్సిపల్ కమీషనర్ శ్రీహరిబాబుకు భాజపా నేతల సత్కారం



చిలకలూరిపేట,ఆగస్టు29,ప్రభాతవార్త: ఉత్తమ మున్సిపల్ కమీషనర్‌గా జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్న పి శ్రీహరిబాబును శుక్రవారం మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో బిజెపి నాయకులు కలసి సత్కరించి అభినందనలు తెలియచేశారు. పల్నాడుజిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివనాగేశ్వరరావు, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు నెల్లూరి ఈశ్వర రంజిత్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్ పోలయ్య, వరికూటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపాడులో ఒంగోలు జాతి పశు ప్రదర్శన ప్రారంభించిన ఎమ్మెల్యే రామాంజనేయులు

పత్తిపాడు ఆగస్టు 29 (ప్రభాతవార్త) నియోజకవర్గమైనప్రత్తిపాడు లో ఎన్టీఆర్ మెమోరియల్ ఒంగోలు



జాతి (బండలాగు)పశు ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు శుక్రవారం ప్రారంభించారు. ప్రారంభం సందర్భంగా పాల పళ్ళు విభాగంలో 22 జతలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో కూటమి సభ్యులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 'సుందరకాండ'కు అద్భుతమైన రెస్పాన్స్




సుందరకాండకు అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చిన ఆడియన్స్‌కు థాంక్ యూ. ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో కలసి థియేటర్స్ చూడండి. ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు: ప్రెస్ మీట్ లో హీరో నారా రోహిత్

హీరో నారా రోహిత్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ ఖిసుందరకాండఖి. వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వంలో సందీప్ పిక్చర్ ప్యాలెస్ (ళీశి) బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మించారు. వృతి వాఘాని, శ్రీ దేవి విజయ్ కుమార్ హీరోయిన్స్ గా నటించారు. ఆగస్టు 27న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన విజయం సాధించి, సక్సెస్ ఫుల్ గా రన్ అవుతుంది. ఈ సందర్భంగా మేకర్స్ థాంక్ యూ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో హీరో నారా రోహిత్ మాట్లాడుతూ..అందరికి నమస్కారం. ఖిసుందరకాండఖి కి వచ్చిన అద్భుతమైన రివ్యూలు చాలా ఆనందాన్నిచ్చాయి. థియేటర్స్ వచ్చి చాలా అద్భుతంగా ఎంజాయ్ చేస్తున్న ఆడియన్స్ కి థాంక్యూ సో మచ్. సినిమాకి చాలా అద్భుతమైన పాజిటివ్ ఫీడ్ బ్యాక్ ఉంది. ఇంకా చూడని వాళ్ళు తప్పకుండా ఈ సినిమా చూడండి. టికెట్స్ అన్నీ కూడా చాలా రీజనబుల్ రేట్స్ లో ఉంచాము. ఫ్యామిలీతో ఈ వీకెండ్ వెళ్లి హ్యాపీగా చూడండి. ఫ్రెండ్స్ ఫ్యామిలీతో ఎంజాయ్ చేసే మంచి చిత్రం ఇది. మా టీమ్ అందరికీ పేరుపేరునా థాంక్యూ. వారి సపోర్టు చాలా ఇంపార్టెంట్. మా నిర్మాతలు చాలా అద్భుతమైన సహకారాన్ని అందించారు. సత్యకి నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను. తన క్యారెక్టర్ కి చాలా మంచి పేరు వచ్చింది. సత్య వల్ల థియేటర్స్ లో చాలా ఎంజాయ్ చేస్తున్నారు అని చెబుతుంటే చాలా ఆనందంగా అనిపించింది. వెంకీ రాసిన డైలాగ్ గురించి చాలామంది ప్రత్యేకంగా చెప్పారు. ఈ సినిమా విషయంలో మేమంతా చాలా హ్యాపీగా ఉన్నాం. ఇంకా చూడని వాళ్ళు కూడా ఈ వీకెండ్ చూసి మీ ఫీడ్ బ్యాక్ మాకు అందిస్తారని ఆశిస్తున్నాను. థాంక్యూ సో మచ్. డైరెక్టర్ వెంకటేష్ నిమ్మలపూడి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సక్సెస్ లో భాగమైన మీ అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమాని యాక్సెప్ట్ చేసిన ఆడియన్స్ కి థాంక్యూ. ఆడియన్స్ రెస్పాన్స్ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. సినిమా చూసి అందరూ నవ్వుకుంటున్నారని తెలిసి చాలా ఆనందంగా అనిపించింది. నవ్వించడం అంత ఈజీ కాదు. నా రైటింగ్ కి మంచి అప్రిసియేషన్ రావడం చాలా ఆనందాన్నిచ్చింది. హీరో రోహిత్ అన్న, నిర్మాత సంతోష్ అన్న.. వాళ్ళిద్దరూ బిలీవ్ చేయకపోతే ఈ సినిమా మీ ముందు ఉండేది కాదు. ఎక్కడ రాజీ పడకుండా ఈ సినిమాని నిర్మించారు. చాలా క్రియేటివ్ ఫ్రీడమ్ ఇచ్చారు. ఇలాంటి నిర్మాతలు దొరకడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నేను ఇండస్ట్రీలో ప్రతి విషయం రోహిత్ గారి దగ్గర నేర్చుకున్నాను. సినిమా విషయంలో ఎంత నిజాయితీగా ఉండాలో నేర్పించారు. ఈరోజు నాకు వస్తున్న అభినందనలకు కారణం రోహిత్ అన్న గైడెన్స్. సత్య ఈ సినిమాకి చాలా హెల్ప్ అయ్యారు. ఆయన గురించి పాజిటివ్గా రాస్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. తప్పకుండా సినిమాని థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేయాలని కోరుతున్నాను.

హీరోయిన్ విర్తి వాఘాని మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమాకి అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చిన ఆడియన్స్ అందరికీ ధన్యవాదాలు. సినిమాకి చాలా అద్భుతమైన రివ్యూస్ వస్తున్నాయి. ఐరా పాత్ర గురించి చాలా ప్రత్యేకంగా చెబుతున్నారు. వారి ప్రోత్సాహం నాకు ఎంతగానో ఉత్సాహాన్ని ఇస్తుంది. రోహిత్ గారితో కలిసి వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ ఇంత మంచి రెస్పాన్స్ ఇచ్చిన ఆడియన్స్ కి మరోసారి కృతజ్ఞతలు. నిర్మాత సంతోష్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. సినిమాకి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. రెస్పాన్స్ రోజు రోజుకి పెరుగుతుంది. యూఎస్ లో డే వన్ కంటే డే టు ఎక్కువ ఉంది. అది మాకు గొప్ప ఎనర్జీని ఇస్తుంది.

# 'జటాధర' ఫస్ట్‌లుక్



సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా, జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా, ఎస్ కే గీ ఎంటర్టైన్మెంట్ జటాధర నుంచి శోభగా శిల్పా శిరోద్కర్ ఫస్ట్ లుక్ రిలీజ్ నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అందించే ఈ పాన్‌ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. హై ఆక్టేన్ విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది. ఇటివల రిలీజ్ అయిన టీజర్ నేషనల్ వైడ్ గా వైరల్ అయ్యింది. మూవీ మేకర్స్ ఒక కీలకమైన కొత్త క్యారెక్టర్‌ని ఇంట్రడ్యూస్ చేశారు. శోభగా శిల్పా శిరోద్కర్ ని పరిచయం చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఆమె బ్లాక్ చీర కట్టుకుని, హోమగుండం ముందు కూర్చొని కనిపించారు. ఆ పోస్టర్ మొత్తం మిస్టికల్ ఎనర్జీతో తాంత్రిక శక్తులని సింబలైజ్ చేస్తోంది. శిరోద్కర్ ఇచ్చిన ఇంటెన్స్, సీరియస్ ప్రెజెన్స్ సినిమా సూపర్‌నాచురల్, స్పిరిచువల్ టోన్‌కి పర్ఫెక్ట్‌గా సూట్ అయింది. జీ స్టూడియోస్, ప్రెర్ణా అరోరా ప్రెజెంట్ చేస్తున్న ఈ సినిమాను ఉమేష్ కుమార్ బన్సాల్, ప్రెర్ణా అరోరా ప్రొడ్యూస్ చేస్తున్నారు. మ్యూజిక్ జీ మ్యూజిక్ కో., క్రియేటివ్ డైరెక్షన్ దివ్య విజయ్. జీ స్టూడియోస్ స్ట్రాటజిక్ విజనరీ ఉమేష్ కుమార్ బన్సాల్ మద్దతుతో, ప్రొడ్యూసర్స్ శివిన్ నారంగ్, నిఖిల్ నందా, అరుణ అగర్వాల్, శిల్ప సింగాల్, కో ప్రొడ్యూసర్స్ అక్షయ్ కేజ్రీవాల్, కుస్సుం అరోరా ఈ ప్రాజెక్ట్ కు మద్దత్తు ఇస్తున్నారు. టాయిలెట్: ఎక్ ప్రేమ్ కథ, ప్యాడ్‌మాన్, పరి వంటి హిట్స్ ఇచ్చిన ప్రెర్ణా అరోరా మళ్లీ హైకాన్సెప్ట్ సినిమాను రూపొందిస్తున్నారు. విజనరీ టీమ్, అద్భుతమైన కాన్సెప్ట్‌తో 'జటాధర్ణ ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ థియేట్రికల్ రిలీజ్‌లలో ఒకటిగా వస్తోంది. దేశవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ ప్లాన్ చేస్తున్న 'జటాధర్ణ ఇండియా సినిమాలో నెక్స్ట్ మైథాలజికల్ ఎపిక్ కాబోతుంది.

# మైథలాజికల్ థ్రిల్లర్ 'మయూఖం'

..పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైన భారీ పాన్ ఇండియా మైథలాజికల్ థ్రిల్లర్ మూవీ
100 ఇన్ ఫిల్మ్ బ్రాండింగ్ తో వస్తున్న తొలి ఇండియన్ సినిమా "మయూఖం"..

కుశలవ్, తన్మయి హీరో హీరోయిన్లుగా దర్శకుడు వెంకట్ బులెమోని రూపొందిస్తున్న భారీ పాన్ ఇండియా మైథలాజికల్ థ్రిల్లర్ మూవీ "మయూఖం".

'మయూఖం" చిత్రాన్ని సినెటేరియా మీడియా వర్క్స్ బ్యానర్ పై శ్రీమతి శ్రీలత వెంకట్ నిర్మిస్తున్నారు. వంద శాతం ఇన్ ఫిల్మ్ బ్రాండింగ్ తో వస్తున్న తొలి ఇండియన్ మూవీగా "మయూఖం" అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఈ రోజు పూజా కార్యక్రమాలతో ఈ సినిమా ప్రారంభోత్సవం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి టీ సిరీస్ మ్యూజిక్ నుంచి ప్రియాంక మన్యాల్ క్లాప్ నివ్వగా, సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుల సంఘం ప్రెసిడెంట్ వీర శంకర్ ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు. నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మూవీ టీమ్ కు బెస్ట్ విషెస్ అందించారు. ఈ కార్యక్రమంలో యాక్టర్ రాంకీ, బ్యాంకింగ్ కమిటీ చైర్మన్ హరి గోవింద్, రెడ్ ఎఫ్ఎం నుంచి మాజీ మార్కెటింగ్ మేనేజర్ బద్రినాథ్, ఫోర్స్ మోటార్స్ సంస్థ నుంచి శివకుమార్, మామ్ కంపెనీ సీఈవో రాహుల్, హీరో, నిర్మాత రాంకీ, తదితరులు పాల్గొన్నారు.



అనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో

డైరెక్టర్ వెంకట్ బులెమోని మాట్లాడుతూ మా సినెటేరియా మీడియా వర్క్స్ సంస్థ ఎన్నో సూపర్ హిట్ చిత్రాలకు ఇన్ ఫిల్మ్ బ్రాండింగ్ చేసింది. అందులో ప్రస్తుతం రాజా సాబ్ మూవీ ఉంది. మనమే, అహింస, ఆడవాళ్లు మీకు జోహార్లు..ఇలా దాదాపు 140 చిత్రాలకు మేము ఇన్ ఫిల్మ్ బ్రాండింగ్ చేశాం. ఇటీవలే డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి కూడా అడుగుపెట్టాం. మా సినెటేరియా మీడియా వర్క్స్ సంస్థ నుంచి "మయూఖం" అనే భారీ పాన్ ఇండియా మూవీని రూపొందిస్తున్నాం. ఈ రోజు ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మైథలాజికల్ థ్రిల్లర్ మూవీ ఇది. ఆరేళ్లుగా కష్టపడి ఈ స్క్రిప్ట్ రెడీ చేశాను. దీన్నొక ఫ్రాంఛైజీలా, ఒక యూనివర్స్ లా క్రియేట్ చేయబోతున్నాం. వందశాతం ఇన్ ఫిల్మ్ బ్రాండింగ్ తో వస్తున్న తొలి ఇండియన్ మూవీ ఇదే. బాలీవుడ్ లో 60శాతం ఇన్ ఫిల్మ్ బ్రాండింగ్ తో గతంలో "తాల్" అనే మూవీ చేశారు. హాలీవుడ్ లో ఈ పద్ధతిలో మూవీస్ చేస్తుంటారు. మా సినిమాలో వందశాతం ఇన్ ఫిల్మ్ బ్రాండింగ్ చేసినా ఏ బ్రాండ్ కూడా మీకు ప్రొమోట్ చేసినట్లుగా కనిపించదు. హిస్టారికల్, మైథలాజికల్ అంశాలతో వాస్తవాల ఆధారంగా ఈ సినిమాను రూపొందిస్తున్నాం. అన్నారు.

డీవోపీ సిద్ధం మనోహర్ మాట్లాడుతూ వెంకట్ గారు నాకు చాలా కాలంగా పరిచయం. ఆయన ఒకరోజు పిలిచి జాతిరత్నాలు తర్వాత ఎందుకు ఎక్కువ సినిమాలు చేయలేకపోయావ్ అని అడిగారు. ఆ తర్వాత "మయూఖం" కథ వినిపించారు. కథ వినగానే సార్ మనం ఈ సినిమా చేస్తున్నాం. మిగతావి తర్వాత మాట్లాడుకుందాం అని చెప్పాను. ఆయన కథను చెప్పిన విధానం, చేసిన ప్రెజెంటేషన్ చూశాక ఇదొక గొప్ప సినిమా అవుతుందనే నమ్మకం ఏర్పడింది. సినిమా కోసం ప్యాషనేట్ గా కష్టపడే వెంకట్ గారికి ఈ సినిమా పెద్ద సక్సెస్ ఇస్తుంది. ఈ సినిమాకు పనిచేయడం కోసం ఎగ్జైటింగ్ గా ఎదురుచూస్తున్నా అన్నారు. హీరో కుశ్ లవ్ మాట్లాడుతూ "మయూఖం" చిత్రంతో నా లైఫ్ లో మరో ఫేజ్ లోకి ఎంటర్ అవుతున్నా. డైరెక్టర్ వెంకట్ గారు ఎంత హార్డ్ వర్కర్ అనేది నాకు తెలుసు. ఈ చిత్రంలో బిజినెస్ పరంగానే కాదు టెక్నికల్ గా కూడా కొత్తగా ప్రయత్నిస్తున్నాం. మీ అందరికీ మా పర్ ఫార్మెన్స్ నచ్చుతుంది, మా సినిమాను మీరంతా ప్రేమిస్తారని నమ్ముతున్నాం. మా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్ అన్నారు. హీరోయిన్ తన్మయి మాట్లాడుతూ "మయూఖం" సినిమాలో హీరోయిన్ గా నేను పర్ఫెక్ట్ గా సెట్ అవుతానని నమ్మి నాకు అవకాశం ఇచ్చిన డైరెక్టర్ వెంకట్ గారికి థ్యాంక్స్.




# విశాల్, సాయి ధన్సికల నిశ్చితార్థం

కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా విశాల్, సాయి ధన్సికల నిశ్చితార్థం.. విశాల్, సాయి ధన్సిక నిశ్చితార్థం ఆగస్ట్ 29న ఘనంగా జరిగింది. విశాల్, ధన్సిక ప్రేమ, పెళ్లి గురించి ఇప్పటికే అధికారిక ప్రకటన వచ్చిన సంగతి తెలిసిందే. విశాల్, ధన్సిక ఇద్దరూ కూడా స్టేజ్ మీదే తమ ప్రేమ, పెళ్లికి సంబంధించిన విషయాల్ని ప్రకటించారు. ముందు చెప్పినట్టుగానే ఆగస్ట్ 29న ఈ ఇద్దరి పెళ్లికి అడుగులు పడ్డాయి.

కుటుంబ సభ్యుల సమక్షంలో విశాల్, సాయి ధన్సికల నిశ్చితార్థం ఘనంగా జరిగింది. ఈ మేరకు ఎంగేజ్మెంట్ ఫోటోల్ని విశాల్ సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో నేడు మా ఎంగేజ్మెంట్ ఘనంగా జరిగింది.. అందరి ఆశీర్వాదం మాకు కావాలి అంటూ సోషల్ మీడియాలో విశాల్ తాజాగా వేసిన ట్వీట్, షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.



విశాల్ ప్రస్తుతం 'మకుటం' అనే మూవీ షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. విశాల్ కెరీర్‌లో 35వ చిత్రంగా రానున్న ఈ మూవీని సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద ఆర్ బి చౌదరి నిర్మిస్తున్నారు. 'మకుటం' మూవీకి రవి అరసు దర్శకత్వం వహిస్తున్నారు. సీ బ్యాక్ డ్రాప్, మాఫియా కథతో విశాల్ సరికొత్త యాక్షన్ ఎంటర్టైనర్‌గా మకుటం రూపొందుతోందని సమాచారం.

ఇక త్వరలోనే పెళ్లికి సంబంధించిన ఇతర వివరాల్ని విశాల్ ప్రకటించనున్నారు. ప్రస్తుతం విశాల్, ధన్సిక ఎంగేజ్మెంట్ సందర్భంగా కోలీవుడ్, టాలీవుడ్ ప్రముఖులు విషెస్ అందిస్తున్నారు.

# ధర్మవరం పోస్టర్ లాంచ్




వినాయక చవితి శుభపర్వదినం సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమలో ఆసక్తిని రేకెత్తిస్తున్న ధర్మవరం' సినిమా పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి గారు ఘనంగా ఆవిష్కరించారు.

ఈ చిత్రంలో రాజ్ వేంకటాచ్ఛ హీరోగా నటించడంతో పాటు కథ, చిత్రకథ, దర్శకత్వం వహించి, ఒ విభిన్నమైన కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు.

కథానాయకుడిగా తన అద్భుతమైన నటనతో పాటు దర్శకుడిగా తన ప్రత్యేకమైన ముద్రను వేసేందుకు రాజ్ వేంకటాచ్ఛ ప్రయత్నిస్తున్నారు.

ప్రధాన పాత్రల్లో అజయ్, నవీన్ రెడ్డి, సంయోగీత, ఏశాన్ ఖాన్ కీలక పాత్రల్లో నటించారు. గ్రామీణ సాంప్రదాయాలు, సాంస్కృతిక విలువలు, కుటుంబ బంధాలు, భావోద్వేగాలతో నిండిన ఈ సినిమా ప్రేక్షకుల మనసులను అలరించనుందనే నమ్మకాన్ని యూనిట్ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు రాజ్ వేంకటాచ్ఛ మాట్లాడుతూ –

'ధర్మవరం సినిమా నాకు ఎంతో ప్రాణమైన ప్రాజెక్ట్.

ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం మనసుకు హత్తుకునేలా ఉండేలా కష్టపడ్డాం. వినాయక చవితి పర్వదినం సందర్భంగా పోస్టర్ విడుదల కావడం మాకు ఒక శుభసూచకం. ప్రేక్షకుల ఆశీర్వాదాలు మాకుంటే ఈ సినిమా ఖచ్చితంగా విజయవంతం అవుతుంది" అని తెలిపారు.

అనిల్ రావిపూడి గారు మాట్లాడుతూ –

'ధర్మవరం పోస్టర్ చాలా బాగుంది. కొత్త ప్రయత్నం కనబడుతోంది. రాజ్ వేంకటాచ్ఛ హీరోగా, దర్శకుడిగా చేస్తున్న ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందని నమ్ముతున్నాను" అన్నారు. ధర్మవరం" సినిమాను త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.


# నాగచైతన్య ఎన్‌సి 24లో స్పర్శ్ శ్రీవాత్సవ

యువ సామ్రాట్ నాగ చైతన్య, కార్తీక్ దండు, ఎన్‌విసిసి, సుకుమార్ రైటింగ్స్ నెవర్ బిఫోర్ మిథికల్ థ్రిల్లర్ ఎన్‌సి 24 కీలక పాత్రలో లాపతా లేడీస్ ఫేమ్ స్పర్ష్ శ్రీవాస్తవ

తండేల్ బ్లాక్ బస్టర్ సక్సెస్ తో అదరగొట్టిన యువ సామ్రాట్ నాగ చైతన్య, విరూపాక్ష దర్శకుడు కార్తీక్ దండుతో కలిసి నెవర్ బిఫోర్ మిథికల్ థ్రిల్లర్ థ్రిల్లర్ విది24 చేస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పి (ఎస్‌విసిసి), సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బివిఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ బి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. బాపినీడు సమర్పిస్తున్నారు.

లాపతా లేడీస్ ఫేమ్ స్పార్ష్ శ్రీవాస్తవను అఫీషియల్ గా ఈ చిత్రానికి స్వాగతించారు మేకర్స్. కిరణ్ రావు దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న శ్రీవాస్తవ, ఇప్పుడు తొలిసారి తెలుగు సినిమాతో ఎంట్రీ ఇస్తున్నాడు. ఈ పాత్ర ఆయన కెరీర్‌లో పాత్‌బ్రేకింగ్ అవుతుందని శ్రీవాస్తవకి టీమ్ బెస్ట్ విషెస్ తెలిపింది.

ఫస్ట్ గ్లింప్స్ విడుదలైన వెంటనే బిగ్ బజ్ క్రియేట్ చేసింది. సినిమా స్కేలు, ఇంటెన్స్ మూడ్‌ని ప్రజెంట్ ఫ్యాన్స్, సినిమా లవర్స్ అందరినీ ఆకట్టుకుంది.



# గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ 'పెద్ది'



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పెద్ది కోసం మైసూర్‌లో జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో 1000+ మంది డ్యాన్సర్స్ తో సాంగ్ షూటింగ్ ప్రారంభం. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పాన్ ఇండియా స్పెక్టకిల్ "పెద్ది", ఈ సినిమా కోసం స్టైలిష్ మేకోవర్స్, పవర్‌ఫుల్ ఫిజికల్ ట్రాన్స్‌ఫార్మేషన్, స్పెషల్ ట్రైనింగ్.. ఇలా అన్ని రకాలుగా క్యారెక్టర్‌కి పర్ఫెక్ట్‌గా సెట్ అవ్వడానికి తన బెస్ట్ ఇస్తున్నారు రామ్ చరణ్. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు భారీగా నిర్మిస్తున్న ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ ప్రెజెంట్ చేస్తున్నారు. టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ లుక్, రామ్ చరణ్ మేకోవర్ ఫ్యాన్స్‌లో, సినిమా లవర్స్‌లో అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లాయి.

ఇప్పుడు మేకర్స్ మైసూర్‌లో రామ్ చరణ్ మీద ఒక గ్రాండ్ సాంగ్ షూట్ స్టార్ట్ చేశారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్న ఈ సాంగ్‌కి ఆస్కార్ అవార్డ్ విన్నర్ ఏఆర్ రహ్మాన్ మ్యాసీవ్ సాంగ్ ని అందించారు. వెయ్యి మందికి పైగా డ్యాన్సర్లతో పిక్చరైజ్ అవుతున్న ఈ సాంగ్ కచ్చితంగా ఒక విజువల్ ఫీస్ట్ లా ఉంటుంది. రామ్ చరణ్ తన ట్రేడ్‌మార్క్ ఎనర్జీ, గ్రేస్‌తో చేసిన మాస్ స్టెప్స్ ఈ సాంగ్ ని హైలైట్‌గా నిలపడం ఖాయం. దేశం మొత్తం వినాయక చవితి పండుగ ఉత్సాహంలో వునప్పటికీ "పెద్ది" టీమ్ మాత్రం షూటింగ్‌లో బిజీగా ఉండి నిబద్ధతతో పనిచేస్తూనే ఉంది. ఈ డెడికేషన్ ని ఖచ్చితంగా అభినందించాలి.

ఈ చిత్రంలో జాన్వి కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నారు. జగపతి బాబు, దివ్యేందు శర్మ కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ రత్నవేలు, నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్. పెద్ది మార్చి 27, 2026న పాన్ ఇండియా గా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. నటీనటులు: గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్, శివ రాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ.

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బుచ్చిబాబు సాన సమర్పకులు: మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్. నిర్మాత: వృద్ధి సినిమాస్ నిర్మాత: వెంకట సతీష్ కిలారు, సంగీతం: ఏఆర్ రెహమాన్, డీవోపీ: ఆర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లా, ఎడిటర్: నవీన్ నూలి

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వి.వై.ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్: ఫస్ట్ షో పిఆర్ఒ: వంశీశేఖర్.

30-8Pg5 9TH_30-8Pg5.qxd 8/29/2025 11:09 PM Page 1



# భారత్ బాటలోనే జపాన్

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం మరింత ఆలస్యం!



శుక్రవారం టోక్యోలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న జపాన్ అధికారులు

**టోక్యో, ఆగస్టు 29:** అధిక టారిఫ్‌లతో అమెరికా భయపెడుతున్నా.. అగ్రరాజ్యం ఒత్తిడికి భారత్ తలొగ్గట్లేదు. ఇప్పుడు జపాన్ కూడా అదే బాట పట్టినట్లు తెలుస్తోంది. వాణిజ్య చర్చల్లో భాగంగా టోక్యోతో పెట్టుబడుల ఒప్పందం చేసుకునేందుకు అమెరికా సిద్ధమైంది. అయితే, ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే అది కుదిరే సంకేతాలు కన్పించట్లేదు. ఈ ఒప్పందం నిమిత్తం చేపట్టాల్సిన యుఎస్ పర్యటనను చివరి నిమిషంలో జపాన్ మంత్రి రద్దు చేసుకోవడమే ఇందుక్కారణం. పైగా భారత ప్రధాని మోడీ టోక్యో పర్యటన వేళ ఈ పరిణామం చోటుచేసుకోవడం మరింత చర్చనీయాంశంగా మారింది.

రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత ప్రధాని నరేంద్రమోడీ జపాన్ చేరుకున్నారు. శుక్రవారం ఉదయం ఆయన టోక్యోలో దిగారు. ఈ పర్యటనలో భాగంగా శుక్రవారం సాయంత్రం జపాన్ ప్రధాని ఇషిబాతో మోడీ ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొననున్నారు. మరోవైపు, ఈ పర్యటన వేళ జపాన్ వాణిజ్య మంత్రి ర్యోసీ అకజవా అమెరికా టూర్‌ను రద్దు చేసుకున్నారు. దీంతో ఈ రెండు దేశాల మధ్య జరగాల్సిన 550 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్యాకేజీ ఒప్పందం ఆలస్యం కానుంది. అమెరికా టారిఫ్‌ల వేళ.. అగ్రరాజ్యంలో పెట్టుబడులు పెట్టేందుకు టోక్యో సిద్ధమైంది. దీంతో జపాన్‌పై టారిఫ్‌లను 25 శాతం నుంచి 15 శాతానికి తగ్గించాలని అగ్రరాజ్యం నిర్ణయించింది. ఇందుకోసం వాణిజ్య మంత్రి గురువారం అమెరికా వెళ్లాల్సి ఉంది. ఈ పర్యటనలో అధికారికంగా ఒప్పందం కుదరాల్సి ఉండగా ప్రస్తుతం అది రద్దయ్యింది. ఈ పెట్టుబడులకు సంబంధించి అడ్మినిస్ట్రేషన్ స్థాయిలో ఇంకా కొన్ని అంశాలను చర్చించాల్సి ఉన్నందున.. ర్యోసీ తన పర్యటనను రద్దు చేసుకున్నారని జపాన్ వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు. ఈ ఒప్పందంలో భాగంగా లాభాల్లో అత్యధిక వాటా అమెరికాతీసుకోవాలని భావిస్తోంది. దీనిపై టోక్యో అంగీకారానికి రాలేకపోతోందని తెలుస్తోంది. జపాన్‌లో ఈ నెల 29, 30 తేదీల్లో పర్యటిస్తారు. ఇరుదేశాల 15వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. అనంతరం జపాన్ ప్రధాని ఇషిబాతో భేటీ కానున్నారు. ఎఐ, సెమీకండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా వీరి మధ్య ద్వైపాక్షిక చర్చ జరగనుంది. అక్కడి నుంచి ప్రధాని మోడీ నేరుగా చైనా వెళ్లనున్నారు. ఈ నెల 31, సెప్టెంబరు 1వ తేదీల్లో తియాంజిన్ వేదికగా జరిగే షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణల తర్వాత ప్రధాని మోడీ చైనాను సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఆ దేశంలో చివరిసారి 2018లో పర్యటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతున్న వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# బ్రిక్స్‌కూటమిని బలోపేతం చేస్తున్న ట్రంప్ టారిఫ్‌లు

## అమెరికన్ ఆర్థికవేత్త రిచర్డ్ వోల్ఫ్



**వాషింగ్టన్, ఆగస్టు 29:** భారత్ విషయంలో అమెరికా ప్రపంచానికే పెద్దన్నలా వ్యవహరిస్తోందని, కానీ ఈ చర్యలతో తన కాలిపై తానే గొడ్డలివేటు వేసుకుంటోందని ప్రముఖ అమెరికన్ ఆర్థికవేత్త రిచర్డ్ వోల్ఫ్ వ్యాఖ్యానించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అమెరికా విధించిన భారీ సుంకాలను ఆయన తప్పుబట్టారు. అమెరికా తీరు ఒక ఎలుక వెళ్లి ఏనుగును గుద్దినట్టుగా ఉందని ఆయన అభివర్ణించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడాన్ని నిరసిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్‌కు చెందిన పలు ఉత్పత్తులపై టారిఫ్‌లను 50 శాతానికి పెంచారు. ఈ నిర్ణయం బుధవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తున్న రష్యాకు ఆర్థికంగా నష్టం కలిగించేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అమెరికా చెబుతోంది. రష్యా టుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిచర్డ్ వోల్ఫ్ మాట్లాడుతూ అమెరికా చర్యల వల్ల భారత్‌కు ఎలాంటి నష్టం జరగదని స్పష్టం చేశారు. అమెరికా మార్కెట్ మూసుకుపోతే, భారత్ తన ఉత్పత్తులను బ్రిక్స్ దేశాలకు అమ్ముకుంటుంది. గతంలో రష్యా తన ఇంధనాన్ని ఇతర దేశాలకు అమ్ముకున్నట్లే, భారత్ కూడా ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకుంటుందని ఆయన విశ్లేషించారు. అమెరికా చర్యలు పాశ్చాత్య దేశాలకు ఆర్థిక ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న బ్రిక్స్ కూటమిని మరింత బలోపేతం చేస్తాయని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం ప్రపంచ ఉత్పత్తిలో బ్రిక్స్ దేశాల (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, యూఏఈ) వాటా 35 శాతానికి చేరిందని, అదే సమయంలో జీ7 దేశాల (కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యూకే, అమెరికా) వాటా 28 శాతానికి పడిపోయిందని వోల్ఫ్ గుర్తుచేశారు. ఇది ఒక చారిత్రక ఘట్టం. పశ్చిమ దేశాలకు ప్రత్యామ్నాయంగా బ్రిక్స్ కూటమిని అమెరికాయే దగ్గరుండి పెంచి పోషిస్తోంది" అని ఆయన అన్నారు. గతంలో ట్రంప్ పలు సందర్భాల్లో బ్రిక్స్‌ను ఒక చిన్న బృందం అని, త్వరలో కనుమరుగైపోతుందని కొట్టిపారేశారు. ఉమ్మడి కరెన్సీని తీసుకొస్తే 100 శాతం టారిఫ్‌లు విధిస్తామని కూడా హెచ్చరించారు. అయితే, వోల్ఫ్ మాత్రం సోవియట్ కాలం నుంచి భారత్, రష్యాల మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయని, అమెరికా ఇప్పుడు చాలా భిన్నమైన ప్రత్యర్థితో ఆడుతోందని హెచ్చరించారు.

# ఊహించని పరిస్థితే వస్తే నేనే అమెరికా అధ్యక్షుడిని

## ఉపాధ్యక్షుడు జెడివాన్స్ సంచలన ప్రకటన



**వాషింగ్టన్, ఆగస్టు 29:** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో ఏదైనా ఊహించని పరిస్థితి తలెత్తితే తాను అధ్యక్ష బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ సంచలన కామెంట్స్ చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై ఊహాగానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వాన్స్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది. యూఎస్ఏ టుడేతో మాట్లాడిన జేడీ వాన్స్ ట్రంప్ ఆరోగ్యంపై మాట్లాడారు. 'అధ్యక్షుడు ట్రంప్ ఆరోగ్యంపై ఇటీవలే వచ్చిన కథనాలు అమెరికా ప్రజల్లో ఆందోళన రేకెత్తించాయి. అందులో వాస్తవం లేదు. ట్రంప్ ప్రస్తుతం ఆరోగ్యంగా, చాలా ఉత్సాహంగా ఉన్నారు. ఆయన ఆరోగ్యం విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కొన్నిసార్లు భయంకరమైన విషాదాలు చోటు చేసుకుంటున్నాయి. కానీ, వాటన్నింటినీ దాటుకొని తన పదవీ కాలాన్ని ట్రంప్ పూర్తి చేస్తారని ఆశిస్తున్నా. అమెరికా ప్రజలకు ఇంకా గొప్ప పనులు చేస్తారన్న నమ్మకం నాకు ఉంది. ఒకవేళ ఏదైనా ఊహించని పరిస్థితి తలెత్తితే అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను' అంటూ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం జేడీ వాన్స్ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై ఇటీవలే పలు ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఆయన చేతులపై కమిలిన గాయాలు కనిపించడం ఇటీవలే కలకలం రేపుతోంది. ట్రంప్ కుడిచేతి వెనుక భాగంలో ఓ తెల్లటి మార్క్ కనిపించింది. సోమవారం ఓవెల్ ఆఫీస్‌లో జరిగిన సమావేశం సందర్భంగా అది కెమెరాకు చిక్కింది. దీంతో ట్రంప్ ఆరోగ్యంపై ఆందోళన రేకెత్తించింది. ఇది చూసిన ట్రంప్ మద్దతుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ వింత వ్యాధితో బాధపడుతున్నారంటూ వదంతులు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇటీవలే ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మానుయెల్ మాక్రాన్‌తో భేటీ సందర్భంగా ట్రంప్ చేతిపై కమిలిన గాయాలు కనిపించాయి. ఆ తర్వాత న్యూజెర్సీలో జరిగిన ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ తిలకించేందుకు వచ్చిన ట్రంప్ కాస్త అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కనిపించారు. కాళ్ల వద్ద నరాలు ఉబ్బిపోయినట్లుగా, కుడి చేతిపై పలు చోట్ల వాపు ఉన్నట్లు కెమెరా కంట పడింది. ఇప్పుడు మరోసారి ట్రంప్ కుడి అరచేతి వెనుక భాగంలో ఇలాంటి గాయాలే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఆ కమిలిన గాయాన్ని దాచేందుకు అధ్యక్షుడు మేకప్‌తో కవర్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# పాట్నాలో బిజెపి, కాంగ్రెస్ బాహా బాహీ



**పాట్నా, ఆగస్టు 29:** బీజేపీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘర్షణ పడ్డారు. పార్టీ జెండాలతో బీహార్‌లోని పాట్నాలో ఒకర్ని ఒకరు కొట్టు కున్నారు. నిరసన ర్యాలీ భారీ విధ్వంసానికి దారి తీసింది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటీవల ఓట్ అధికార్ యాత్ర నిర్వహించారు. ఆ ర్యాలీలో ఓ వ్యక్తి ప్రధాని మోదీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. దీనికి నిరసన ఇవాళ బీజేపీ ర్యాలీ చేపట్టింది. అయితే ర్యాలీని అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేతలు కూడా ర్యాలీ నిర్వహించారు. ఆ రెండు పార్టీలకు చెందిన నేతలు ఎదురుపడిన సమయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసు కున్నట్లు తెలుస్తోంది. భారీ సంఖ్యలో కార్యకర్తలు పార్టీ జెండాలు ఉన్న కర్రలతో దాడి చేసుకున్నారు. ఓ దశలో కాంగ్రెస్ కార్యాలయం వద్ద కూడా దాడి జరిగింది. కాంగ్రెస్‌కు గట్టి బదులిస్తామని బీజేపీ నేత నితిన్ నాబిన్ అన్నారు. తల్లిని దూషించిన కాంగ్రెస్ పార్టీకి బీహారీలు గుణపాఠం చెబుతారని అన్నారు. దీనికి ప్రతీకారం తీర్చుకుంటామని ఆయన అన్నారు. నితీశ్ కుమార్ పాలన సరిగా లేదని, ఇదంతా ప్రభుత్వ జోక్యంతోనే జరుగుతోందని కాంగ్రెస్ నేత డాక్టర్ ఆశుతోష్ ఆరోపించారు. దర్భంగా జిల్లాలో జరిగిన ర్యాలీలో రఫీక్ అలియాస్ రాజా అనే వ్యక్తి అకస్మాత్తుగా మైక్‌ను అందుకుని ప్రధాని మోదీతో పాటు ఆయన తల్లిపై దుర్భాషలాడాడు. రఫీక్ అలియాస్‌ను భోపురా గ్రామస్థుడిగా గుర్తించారు. సిమ్రి పోలీసు స్టేషన్‌లో అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బితౌలీ వద్ద ర్యాలీ జరుగుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. చాలా తీవ్రమైన పదజాలంతో మోదీ, ఆయన తల్లిని తిట్టాడు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి అనుకూలంగా ఆ వ్యక్తి నినాదాలు చేశాడు. ప్రధాని మోదీపై దుర్భాషలాడిన వ్యక్తి రఫీక్ ను పోలీసులు అరెస్టు చేశారు.

# థాయ్‌మాజీ ప్రధాని షినవత్రాను తొలగించిన సుప్రీం కోర్టు



**బ్యాంకాక్, ఆగస్టు 29:** థాయ్‌ల్యాండ్ ప్రధాని పెటంగటార్న్ షినవత్రాకు గట్టి షాక్ తగిలింది. పొరుగుదేశమైన కాంబోడియా ప్రధానితో జరిపిన ఫోన్ సంభాషణపై షినవత్రాపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన ఆ దేశరాజ్యాంగ కోర్టు ఆమెను సస్పెండ్ చేస్తూ ఇటీవలే తీర్పు వెలువరించి తాజాచర్యల్లో భాగంగా ఆమెను పదవి నుంచి తొలగిస్తూ శుక్రవారం తీర్పు చెప్పింది. ఆమె నియమాలను ఉల్లంఘించారని, రాజ్యాంగం ప్రకారం ప్రధాన మంత్రి పదవికి అనర్హురాలని పేర్కొంది. ఓ ఫోన్ సంభాషణలో కంబోడియా మాజీ అధినేత హున్‌సేన్‌ను 'అంకుల్' అని సంబోధించిన పెటంగటార్న్ షినవత్రా తమ దేశ సైనిక కమాండర్‌ను తన విరోధి అని పేర్కొనడం వివాదానికి దారితీసింది. దేశ సరిహద్దుల్లో కంబోడియాతో ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో స్వయంగా ప్రధాని తమ దేశ సైనిక కమాండర్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడంపై ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికింది. దీనిపై గత నెల విచారణ చేపట్టిన కోర్టు కంబోడియాతో జరిగిన దౌత్య వ్యవహారంలో ప్రధానమంత్రిగా నైతికతను ఉల్లంఘించారనిచెప్పడానికి తగిన ఆధారాలున్నా యని పేర్కొన్నది. ప్రధాన మంత్రి పదవి నుంచి సస్పెండ్ చేస్తూ రాజ్యాంగ కోర్టు తీర్పు చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆమెపై చర్యలు తీసుకుంది.పదవినుంచితొలగిస్తూ తీర్పు చెప్పింది. నైతిక ఉల్లంఘనలకు పాల్పడిన 62 ఏండ్ల ప్రధాని స్రెట్టాథావిసిన్ పదవి నుంచి దిగిపోయిన తర్వాత ప్రధాని బాధ్యతల నుంచి సస్పెండ్ అయిన రెండోవ్యక్తిగా షినవత్రా నిలిచారు.

# ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా డ్రోన్ దెబ్బ: సముద్రంలో మునిగిన భారీ నౌక

**మాస్కో, ఆగస్టు 29:** ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ఆపేందుకు ఓ వైపు చర్చలు జరుగుతున్నా రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మాత్రం రోజురోజుకూ మరింత తీవ్రమవుతున్నాయి. తాజాగా కీవ్‌పై మాస్కో మరోసారి విరుచుకుపడింది. రష్యా జరిపిన సముద్ర డ్రోన్ దాడి కారణంగా ఉక్రెయిన్‌కు చెందిన అతిపెద్ద నౌక ధ్వంసమై మునిగిపోయింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలుసామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.ఉక్రెయిన్‌లోని ఒడెస్సా ప్రాంతంలో గత దనుబె నదిలో నిఘా నౌక సింఫెరోపోల్ మోహరించి ఉండగా రష్యా దానిపై దాడి చేసింది. సముద్ర డ్రోన్‌ను ప్రయో గించింది. ఈ దాడితో నౌక భారీగా ధ్వంసమై నీట మునిగినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# నేతాజీ అస్థికలను భారత్‌కు రప్పించాలి..

## టోక్యో పర్యటనలో ఉన్న ప్రధాని మోడీకి బోస్ కుమార్తె వినతి

**బెర్లిన్, ఆగస్టు 29:** స్వాతంత్య్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అస్థికలను భారత దేశానికి తీసుకురావాలని ఆయన కుమార్తె అనితా బోస్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న నేపథ్యంలో ఆమె ఈ అభ్యర్థన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన వయసు మీద పడుతున్నందున, ఈ సమస్యకు త్వరగా ఒక ముగింపు పలకాలని ఆమె విన్నవించారు. ప్రస్తుతం జర్మనీలో నివసిస్తున్న 82 ఏళ్ల అనితా బోస్ ఈరోజు ఓ జాతీయ మీడియా సంస్థతో మాట్లాడారు. ప్రధాని మోదీతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తే, తన తండ్రి అస్థికలను స్వదేశానికి తీసుకురావాలని కచ్చితంగా కోరతానని ఆమె స్పష్టం చేశారు. గతంలో పీవీ నరసింహారావు ప్రభుత్వం నా తండ్రి అస్థికలను తీసుకురావడానికి ప్రయత్నించింది. ఆ ప్రయత్నాన్ని ఇప్పుడు మోదీ ప్రభుత్వం కొనసాగించాలి. నా వయసు రీత్యా ఈ విషయం నాకు మరింత అత్యవసరంగా మారిందని ఆమె భావోద్వేగంగా అన్నారు. ఈ సమస్యకు ఒక ముగింపు కావాలని నేను కోరుకుంటున్నాను. ఈ బాధ్యతను నా కొడుక్కి వారసత్వంగా ఇవ్వాలని నేను అనుకోవడం లేదని అనితా బోస్ చెప్పారు. ఇది కేవలం తన వ్యక్తిగత విషయం కాదని, తన తండ్రి యావత్ దేశానికి చెందిన వ్యక్తి అని ఆమె గుర్తుచేశారు. 1945 ఆగస్టు 18న తైవాన్‌లో జరిగిన విమాన ప్రమాదంలో నేతాజీ మరణించినట్లు పలు జాతీయ, అంతర్జాతీయ విచారణలు నిర్ధారించాయి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన, అక్కడి సైనిక ఆసుపత్రిలో కన్నుమూశారని నివేదికలు తెలిపాయి. ఆయన అస్థికలను జపాన్‌లోని టోక్యోలో ఉన్న రెంకోజీ బౌద్ధ ఆలయంలోని ఒక కలశంలో భద్రపరిచినట్లు బలంగా విశ్వసిస్తున్నారు.

# రష్యాకు మద్దతివ్వడంవల్లే భారత్‌కు ఈ గతి..

## అమెరికా సెనెటర్ గ్రాహమ్ లిండ్సే వెటకారం

**వాషింగ్టన్, ఆగస్టు 29:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై అమెరికా రిపబ్లికన్ పార్టీకి చెందిన సీనియర్ సెనెటర్ లిండ్సే గ్రాహం మరోసారి తీవ్రంగా విమర్శలు గుప్పించారు. ఈ దేశాల చర్యల వల్లే ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధ యంత్రాంగం కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మద్దతు ఇస్తున్నందుకు భారత్ ఇప్పటికే మూల్యం చెల్లించుకుంటోందని, ఇతర దేశాలకు కూడా త్వరలోనే ఇదే గతి పడుతుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఉక్రెయిన్‌లోని కీవ్ నగరంపై రష్యా జరిపిన భీకర దాడిలో 23 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన జరిగిన వెంటనే లిండ్సే గ్రాహం సామాజిక మాధ్యమం వేదికగా స్పందించారు. "రష్యా నుంచి చౌకగా చమురు కొనుగోలు చేస్తూ పుతిన్ యుద్ధానికి ఊతమిస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలకు ఇప్పుడెలా అనిపిస్తోంది? మీ కొనుగోళ్ల వల్లే పిల్లలతో సహా అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. పుతిన్‌కు మద్దతిచ్చినందుకు భారత్ ఇప్పటికే మూల్యం చెల్లిస్తోంది. మిగతా దేశాలకు కూడా త్వరలోనే ఇదే గతి పడుతుందని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. గతంలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు భారత దిగుమతులపై 50 శాతం టారిఫ్‌లు విధించిన విషయాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. పుతిన్‌కు మద్దతివ్వడం వల్లే భారత్ ఇలాంటి పరిణామాలను ఎదుర్కొంటోందని వ్యాఖ్యానించారు. రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్న ఇతర దేశాలు కూడా ఇలాంటి పర్యవసానాలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. లిండ్సే గ్రాహం చాలాకాలంగా రష్యా చమురు ఆదాయంపై విమర్శలు చేస్తున్నారు. "చమురు, గ్యాస్ ఆదాయం లేకపోతే రష్యా కుప్పకూలిపోతుంది. భారత్, చైనా, బ్రెజిల్ వంటి దాని వినియోగదారులను దెబ్బతీయడమే మా ప్రధాన లక్ష్యమని ఆయన గతంలో ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ఇతర దేశాల నుంచి వస్తున్న ఆదాయంతోనే రష్యా యుద్ధాన్ని కొనసాగిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఆపరేషన్ సిందూర్

# ఉగ్రపోరులో సువర్ణాధ్యాయం

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో ఆపరేషన్ సిందూర్ ఓ సువర్ణాధ్యాయమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. స్వదేశీ ఆకాశ్‌తీర్ వైమానిక రక్షణ రిపోర్టింగ్ వ్యవస్థను నిర్మించడంలో ప్రభుత్వ రంగ సంస్థల సహకారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. భారత్‌పాకిస్తాన్ మధ్య సైనిక వివాదంలో ఆకాశ్‌తీర్ వైమానిక రక్షణ వ్యవస్థ కీలకపాత్ర పోషించింది. స్కోప్ ఎమినెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తూ, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం అనే లక్ష్యాన్ని సాధించడంలో ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర గురించి మాట్లాడారు. ఆదాయం, లాభం వంటి కీలకమైన ఆర్థిక పారామితులలో ప్రభుత్వ రంగ సంస్థలు బాగా పనిచేశాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో మూడింట ఒకవంతు లాభాలను ఆర్జిస్తున్నాయని, గత దశాబ్దంలో ప్రభుత్వ రంగ సంస్థల నికర లాభం గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు సుపరిపాలన, పారదర్శకత రంగంలో ప్రమాణాలను నిర్దేశించాయని ముర్ము తెలిపారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ప్రాముఖ్యతపై స్పందిస్తూ స్వయం సమృద్ధ భారతదేశాన్ని నిర్మించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభావవంతమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. దేశ రక్షణ రంగం గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉగ్రవాద శిబిరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని భారతదేశంపై దాడి చేసే ప్రయత్నాలు విఫలమయ్యాయి. స్వదేశీ ఆకాశ్‌తీర్ వైమానిక రక్షణ వ్యవస్థ తన సామర్థ్యాన్ని ప్రదర్శించిందన్నారు. ఈ వ్యవస్థ సృష్టికి ప్రభుత్వ రంగ సంస్థలు దోహదం చేశాయని ఇది వారికి చాలా గర్వకారణంగా నిలుస్తుందన్నారు. ఆవిష్కరణలు, పెరుగుతున్న సాంకేతిక నైపుణ్యం ద్వారా జాతీయ భద్రతలో స్వావలంబన సాధించడంలో పీఎస్‌యూలు ప్రధాన పాత్ర పోషించాయని రాష్ట్రపతి నొక్కి చెప్పారు. వ్యవసాయం, మైనింగ్, అన్వేషణ, తయారీ, ప్రాసెసింగ్, సేవలు వంటి అనేక రంగాల్లో పీఎస్‌యూలు కీలకపాత్ర పోషించాయని మహిళల నేతృత్వంలోని అభివృద్ధి ప్రభుత్వ జాతీయ ప్రాధాన్యతల్లో ఒకటని రాష్ట్రపతి పేర్కొన్నారు.

# ప్రధాని మోడీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి అరెస్టు

**పాట్నా, ఆగస్టు 29:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆయన తల్లిపై అసభ్య పదజాలంతో దూషణలకు పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు బీహార్ పోలీసులు తెలిపారు. అరెస్టైన నిందితుడు సింగ్వారాలోని బాపుర గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. దీనిపై విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. దర్భంగాలో ఇండియా కూటమి నిర్వహించిన రాజకీయ సభలో ఈ ఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ కావడంతో తీవ్ర రాజకీయ దుమారం చెలరేగింది. మోదీ, ఆయన తల్లిపై చేసిన వ్యాఖ్యలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఖండించారు. ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. ఇది 140 కోట్ల మంది భారతీయులను అవమానించడమేనని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడు ప్రధాని మోదీ. ఇండియా కూటమి వేదికపై నుంచి ఇలాంటి అగౌరవకరమైన భాష వాడటం సిగ్గుచేటు. దీనికి బీహార్ ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. ఇందుకు కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కూడా ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ ఉన్న వేదికపై నుంచి ప్రధాని తల్లిని అవమానించడం దేశంలోని మహిళలందరినీ కించపరచడమేనని అన్నారు. ఇండియా కూటమి భావజాలం ఎలాంటిదో ఈ ఘటన తెలియజేస్తోంది. భారత ప్రజాస్వామ్యంలో ఇలాంటి వాటికి చోటు లేదు. దేశం దీన్ని సహించదని ఆయన స్పష్టం చేశారు. కేవలం రాజకీయంగా ఎదుర్కోలేకనే కాంగ్రెస్, ఆర్జేడీ ఇలాంటి నీచస్థాయి వ్యక్తులను ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో ఈ ఘటన జరిగింది. ఈ వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో రంగంలోకి దిగిన పోలీసులు, నిందితుడిని అరెస్ట్ చేసినట్లు దర్భంగా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శుక్రవారం వెల్లడించారు.

## సంక్షిప్తంగా..

# కేరళ మంత్రి బంధువుల దారుణ హత్య



**కన్నూరు, ఆగస్టు 29:** కేరళలోని కన్నూర్ జిల్లా అలవిల్ లో దారుణం చోటుచేసుకుంది. ఇంట్లో ఒంటరిగా ఉంటున్న వృద్ధ దంపతులను దుండగులు దారుణంగా హతమార్చారు. పదునైన వస్తువుతో కొట్టి చంపి ఆపై మృతదేహాలను కాల్చేశారు. మృతులను కేరళ అటవీశాఖ మంత్రి ఏకే శశీంద్రన్ బంధువులుగా పోలీసులు గుర్తించారు.వివరాల్లోకి వెళితే మంత్రి ఏకే శశీంద్రన్ మేనకోడలు ఏకే శ్రీలేఖ (68), ఆమె భర్త ప్రేమరాజన్ (75) లు కన్నూర్ జిల్లాలోని అలవిల్ ప్రాంతంలో నివ సిస్తున్నారు. ఇద్దరు పిల్లలు విదేశాల్లో స్థిరప డడంతో ఒంటరిగానే కాలం గడుపుతున్నారు. ఈ క్రమంలో తల్లి దండ్రులను చూసేందుకు వస్తున్నట్లు ప్రేమరాజన్ కుమారుడు కబురు చేశాడు. ఆయనను ఎయిర్ పోర్ట్ నుంచి తీసుకువచ్చేందుకు కారు కోసం గురువారం సాయంత్రం డ్రైవర్ ఇంటికి వచ్చాడు. డోర్ కొట్టినా, ఎంత పిలిచినా స్పందించకపోవడంతో డ్రైవర్ పక్కింటి వారిని ఆశ్రయించాడు. బుధవారం తర్వాత ఆ దంపతులను తాము చూడలేదని వారు వెల్లడించారు. దీంతో ఇరుగుపొరుగు సాయంతో డోర్ బద్దలు కొట్టి లోపలకు వెళ్లిన డ్రైవర్‌కు కాలిన స్థితిలో శ్రీలేఖ, ప్రేమరాజన్‌ల మృతదేహాలు కనిపించాయి.

# మలేసియా వీసా ఫ్రీ ఎంట్రీతో భారతీయుల ఇక్కట్లు

**కౌలాలంపూర్, ఆగస్టు 29:** మలేషియా ప్రభుత్వం భారతీయులకు 30 రోజుల వీసా ఫ్రీ ఎంట్రీ సౌకర్యాన్ని కల్పించింది. అయితే, ఈ సదుపాయం అందుబాటులో ఉన్నప్పటికీ, చాలా మంది భారతీయ పౌరులు మలేషియా విమానాశ్రయాల్లో అడుగుపెట్టకుండానే వెనక్కి తిరిగి రావలసి వస్తోంది. అక్కడి ఇమ్మిగ్రేషన్ అధికారులు వారిని 'నాట్ టు ల్యాండ్' కేటగిరీ కింద చేర్చి, దేశంలోకి ప్రవేశాన్ని నిరాకరిస్తున్న ఘటనలు ఇటీవల పెరిగాయని భారత్‌లోని మలేషియా హైకమిషన్ వెల్లడించింది. భారతీయ ప్రయాణికులను వెనక్కి పంపడానికి గల ప్రధాన కారణాలను కూడా హైకమిషన్ స్పష్టంగా వివరించింది. ప్రయాణానికి సరిపడా డబ్బు లేకపోవడం, బస చేసేందుకు సరైన ఆధారాలు (హోటల్ బుకింగ్ వంటివి) చూపించకపోవడం, తిరుగు ప్రయాణానికి కచ్చితమైన విమాన టికెట్ లేకపోవడం వంటి కారణాలతో ఎంట్రీని నిరాకరిస్తున్నట్లు పేర్కొంది.

అంతేకాకుండా ఈ వీసా ఫ్రీ పథకాన్ని అడ్డం పెట్టుకుని ఉద్యోగాల కోసం వస్తున్నారని అనుమానం వచ్చినా కూడా వారిని అనుమతించడం లేదని తెలిపింది.

# ఇరాన్ ప్రయాణికులు విధిగా అనుమతులు పొందాలి

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** ఇరాన్‌కు ప్రయాణించే భారత పౌరులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశానికి వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎమిగ్రేషన్ క్లియరెన్స్ (వలస అనుమతి) తీసుకోవాలని స్పష్టం చేసింది. ఇప్పటివరకు ఇరాన్ ప్రయాణానికి ఈ క్లియరెన్స్ నుంచి మినహాయింపు ఉండేది. అయితే, ఆ మినహాయింపును రద్దు చేస్తూ భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. భారత పౌరుల భద్రత, వారి ప్రయోజనాలను కాపాడే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగ శాఖ తన ప్రకటనలో పేర్కొంది.

ఎమిగ్రేషన్ చట్టం, 1983లోని సెక్షన్ 41(1) ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాలను ఉపయోగించి ఈ కొత్త నిబంధనను అమల్లోకి తెచ్చినట్లు వివరించింది. ఈ తాజా ఉత్తర్వులతో, 2006 డిసెంబర్ 28న జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఇరాన్ ప్రయాణానికి కల్పించిన మినహాయింపు పూర్తిగా రద్దయింది.

# పరువు హత్యల కట్టడికి సుప్రీంలో విజయ్ పిటిషన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** తమిళస్టార్ హీరో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ఓకీలక సామాజిక అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రంలో పెరిగిపోతున్న పరువు హత్యలను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరుతూ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. ఇటీవల తమిళనాడులో ఓ దళిత సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దారుణ హత్యకు గురైన నేపథ్యంలో టీవీకే ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. జులై 27న తిరునల్వేలిలో ఐటీ ఉద్యోగి కవిన్ సెల్వగణేషన్ పరువు హత్యకు గురయ్యారు. వేరొక సామాజిక వర్గానికి చెందిన యువతిని ప్రేమించడమే ఆయన హత్యకు దారితీసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, యువతి సోదరుడు సుర్జిత్, తండ్రి శరవణన్‌ను అరెస్టు చేశారు. ఈ హత్య రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో బాధితుడికి న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా చూడాలని టీవీకే తన పిటిషన్‌లో పేర్కొంది.

30-08pg6exHMNWJQEP 10_30-08pg6exHMNWJQEP.qxd 8/30/2025 12:24 AM Page 1



# తిరుపతి ఐఐటిలో ఇండస్ట్రీ స్పాన్సర్డ్ ఎం టెక్ ప్రారంభం

## ఇంధన ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 29 ప్రభాతవార్త : తిరుపతి** ఐఐటిలో మరో కొత్త డిగ్రీ కోర్సుకు శ్రీకారం చుట్టారు. తిరుపతి ఐఐటిలో డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ సారథ్యంలో ఒక్కొక్క అడుగు ముందుకు నడుస్తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం అడ్వాన్స్డ్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీ ఇండస్ట్రీ-స్పాన్సర్ ఎంటెక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు ఐఐటికి చెందిన అరుణ్‌కుమార్ తంగిరాల, శశిధర్ గుమ్మాలు ప్రారంభించారు. తిరుపతి ఐఐటిలో అడ్వాన్స్డ్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీలో మార్గదర్శక ఎంటెక్ ప్రోగ్రామ్‌లో తన మార్గదర్శక ఎంటెక్ ప్రోగ్రాం అధికారికంగా ప్రారంభించారు. ఇది స్థిరమైన మరియు తదుపరి తరం ఇంధన పరిష్కారాల వైపు ప్రపంచ ధోరణులకు అనుగుణంగా ఉండే ఒక ప్రధాన విద్యా కార్యక్రమం అని వక్తలు వివరించారు. రెండు రోజులు ఓరియంటేషన్ కార్యక్రమాలు: తిరుపతి ఐఐటిలో రెండు రోజుల ఓరియంటేషన్ ప్రోగ్రాం కెరీర్ డెవపల్‌మెంట్ అండ్ ఔట్రీచ్ డీన్ ప్రొఫెసర్ అరుణ్ కుమార్ తంగిరాల కార్పొరేట్ రిలేషన్స్ డీన్ ప్రొఫెసర్ శశిధర్ గుమ్మ ప్రారంభం వ్యాఖ్యలతో ప్రారంభించారు. డైరెక్టర్ ప్రొఫెసర్ కె.యస్ సత్యనారాయణ కొత్తగా వచ్చిన విద్యార్థులకు సంస్థ లక్ష్యాలను, విలువలు, విజయాల గురించి వివరించారు. విద్యానైపుణ్యాలు పరిశ్రమల ఔచిత్యం గురించి అంచనాలు నిర్దేశించారు. ఈ కార్యక్రమాల్లో ఒక ప్రత్యేక ఎహైలెట్ పరిశ్రమ నాయకుల చురుకైన భాగస్వామ్యం వారు ఇందన నిల్వ యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తు డిమాండ్లపై విభిన్న దృక్కోణాలను అందించారు. గ్రూప్ అపరేషన్స్ జేయస్‌డబ్ల్యు అధిపతి అశ్విన్ బజాజ్ మాట్లాడుతూ భారత దేశ పునరుత్పాదక ఇంధన పరివర్తనలో అధునాతన ఇంధన నిల్వఅత్యవసర అవసరానిన వివరించారు. అమర్‌రాజా ఎనర్జీ మరియు మొబిలిటి లిమిటెడ్ విజయానంద్ ఎస్ మాట్లాడుతూ వేగవంతమైన సాంకేతిక మార్పులు, బ్యాటరీలు, హైబ్రిడ్ వ్యవస్థలపై దృష్టి సారించటం కార్యాచరణ, పర్యావరణ లక్ష్మాలను చేరుకోవటానికి అవిష్కరణ లక్ష్యాలను చేరుకోవటానికి అవిష్కరణ ప్రాముఖ్యత గురించి చర్చించారు. జేయస్‌డబ్ల్యు వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ యశోధన్ ప్రమోద్ మాట్లాడుతూ ప్రపంచ ఉత్తమ పద్ధతులను తాజా సాంకేతిక, నియంత్ర ప్రమాణాలతో పాఠ్యాంశాలను సమలేఖనం చేయ ౦వలసిన అవసరాన్ని పంచుకున్నారు.

# తడిపొడిచెత్త విభజన లేకుండా ఘనవ్యర్థాల నిర్వహణపై ప్రణాళికలు

## - తడిచెత్తతో టిటిడి బయోగ్యాస్, ఎరువులు తయారీ

**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకు ప్రతిరోజూ లక్షమందివరకు వస్తున్న భక్తులు, భారీగా ప్రోగవుతున్న చెత్తను తడి,పొడిగా విభజించే అవసరం లేకుండా వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలుచేసే పద్ధతులపై టిటిడి వినూత్న ఆలోచన చేస్తోంది. ఇందుకోసం శాస్త్రవేత్త పద్మశ్రీ శరద్‌ఖలేతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,సిఇ సత్యనారాయణ, ఇఇ సుధాకర్, డిప్యూటీ ఇఒ సోమన్నారాయణతో సమావేశమయ్యారు. తిరుమలను పర్యావరణ హిత ప్రాంతంగా, కాలుష్యరహితంగా తీర్చిదిద్దే చర్యల్లో భాగంగా ఇప్పటికే ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించిన విషయం విదితమే. భక్తులు తమ వెంట తెచ్చుకున్న పదార్థాల వ్యర్థాలను తడి,పొడిగా వేరుచేసి సేకరించడం టిటిడి పారిశుధ్యవిభాగం, ఆరోగ్యశాఖకు కొంత ఇబ్బందికరంగా మారింది. ఇదే సమయంలో తడి,పొడి చెత్త విభజన లేకుండా ఘనవ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలుచేసేందుకు ప్రణాళికలను అన్వేషించాలని ఇఒ శ్యామలరావు ఆదేశించారు. తిరుమలలో ఉత్పత్తి అవుతున్న తడి చెత్తను ఉపయోగించి బయో గ్యాస్ ,ఎరువులు తయారుచేయడం కోసం టిటిడి-ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ భాగస్వామ్యంతో బయో గ్యాస్‌ప్లాంట్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి చేయడం పర్యావరణ అనుకూల పరిష్కారం అని శాస్త్రవేత్త ఖలే పేర్కొన్నారు. త్వరలో టిటిడికి అనువైన ప్రణాళికను అందజేస్తానని హామీ ఇచ్చారు. కూరగాయల వ్యర్థాలతో ఇళ్లలోనే సేంద్రీయ ఎరువులు తయారీ విధానాన్ని ఇఒ,అదనపు ఇఒల ముందు ప్రదర్శించారు.



# విశాఖలో ఆర్టీసి బస్సు దగ్ధం షార్ట్ సర్క్యూట్‌తో జాతీయ రహదారిపై ప్రమాదం

**విశాఖ క్రైమ్ ప్రభాత వార్త :** విశాఖలో ఆర్టీసీ బస్సు దగ్ధమైన ఘటన నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శాంతి పురం వద్ద గల జాతీయ రహదారి వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నారు. కూర్మన్నపాలెం నుంచి విజయనగరం వెళ్తున్న ఆర్టిసి బస్సు శాంతిపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ జాతీయ రహదారి వద్దకు రాగానే బస్సు నుండి ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ బస్సును నిలిపివేసి ప్రయాణికులను కిందకు దింపేశారు. మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. తామంతా పెను ప్రమాదం నుంచి బయట పడ్డామని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటన జాతీయ రహదారి వద్ద గల స్థానిక పెట్రోల్ బంకు పక్కనే జరగడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. బస్సులోని ఇంజిన్ నుంచి పొగలు వచ్చి తర్వాత మంటలు రావడం గుర్తించి ప్రయాణికులను అప్రమత్తం చేసి కిందకి దింపేసామని ఆర్టీసీ డ్రైవర్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయంతో మంటలను అదుపులోకి తీసుకున్నారు.

# పుల్లేటి కట్ట డ్రైన్‌పై ఆక్రమణలను తొలగింపచేసిన టిపిఒ 'వసీం బేగ్'

## - కమిషనర్ ఆదేశాల మేరకు వర్షపు నీరు సజావుగా ప్రవహించేలా చర్యలు - దశాబ్దాల సమస్యకు పరిష్కారం



**విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 29,ప్రభాతవార్త** విజయవాడ మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ఆక్రమణలకు గురై తన అసలు రూపాన్ని కోల్పోయిన పుల్లేటి కట్ట డ్రైన్‌పై ఉన్న ఆక్రమణలను టిపిఓ వసీం బేగ్ శుక్రవారం తొలగించారు. భారీ వర్షాల నేపథ్యంలో విజయవాడ నగరం ముంపుకు గురి కాకుండా నగరపాలక సంస్థ అధికారులు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా తూర్పు నియోజక వర్గం, 3వ డివిన్ లోని కీలకమైన పుల్లేటి కట్ట డ్రైన్‌పై దృష్టి సారించారు. దశాబ్దాలుగా ఆక్రమణలు గురై, అసలు రూపాన్ని కోల్పోయిన ఈ డ్రైన్, వర్షపు నీరు సజావుగా ప్రవహించకుండా అడ్డుకుంటోంది. దీని ఫలితంగా డ్రైన్ పరిసర ప్రాంతాలైన లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురై ప్రజా జీవనం అస్తవ్యస్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ సమస్యపై తీవ్రంగా స్పందించిన కమీషనర్ ధ్యానచంద్ర ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, యుద్ధప్రాతికన ఆక్రమణలు తొలగించి డ్రైన్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని ఆదేశించారు. ఈ మేరకు వివంసి ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, హార్టికల్చర్ విభాగాల సమన్వయంతో ఆక్రమణల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. ఈ తొలగింపు కార్యక్రమంలో సిపి సంజయ్‌కుమార్, ఏసిపి మోహన్‌బాబు, టిపిఓ వసీం బేగ్‌లతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అక్రమంగా నిర్మించిన కట్టడాలను కట్టడాలను, చెత్తా చెదారాన్ని యంత్రాల సహాయంతో తొలగించి, డ్రైన్ ప్రవాహానికి మార్గాన్ని సుగమం చేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ముంపు నివారణకు శాశ్వత పరిష్కారాలను అమలు చేస్తామని వివంసి అధికారులు తెలిపారు.

# ఎల్‌హెచ్‌బి రైలు బోగీల బ్రేకింగ్‌పై మార్గదర్శకాలు

## - జారీ చేసిన రైల్వే జాతీయ ఆర్‌డిఎస్‌ఒ సంస్థ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 29,ప్రభాతవార్త** గత నాలుగు రోజులుగా రైల్వే యంత్రాంగానికి కునుకు, విశ్రాంతి లేకుండా చేస్తున్న, మొరాయిస్తున్న బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేక్ ప్రెషర్ డ్రాప్ సమస్యపై, రైలు యాంత్రిక, సాంకేతిక లోపాలపై లక్నోలోని రైల్వే జాతీయ పరిశోధన సంస్థ రీసెర్చ్ డిజైన్ స్టాండర్డ్ అర్గనైజేషన్(ఆర్‌డిఎస్‌ఒ)ప్రత్యేకంగా మార్గదర్శకాలను రూపొందించింది. రాయలసీమ జిల్లాల మీదుగా మైసూరు-బాగల్‌కోట్-మైసూరు మధ్య తిరిగే 17307/08బసవ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పడిన యాంత్రిక, సాంకేతిక సమస్యలతో గత నాలుగు వారాలుగా ఈ నెల 5నుండి రైల్వే యంత్రాంగానికి ముఖ్యంగా యాంత్రిక విభాగానికి అంతుబట్టని సమస్యగా తయారైంది. బసవ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పడిన బ్రేకింగ్ లోపంతో ఫార్మేషన్ రేక్‌ను రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాలతో హుబ్లీ డివిజన్ కోచింగ్ డిపోకు తరలించిన విషయం పాఠకులకు విధితమే. జర్మనీ దేశపు అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన లింక్ హాఫ్ మెన్ బుష్(ఎల్‌ఎహ్‌బి) బోగీలు కలిగిన బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్‌లో 50కి.మీల వేగానికి తెరుకునేలోగా బ్రేక్ ప్రెషర్ తగ్గిపవడంతో రైలు మొరాయించి ఆగిపోవడం వంటి సమస్యలతో ప్రయాణికులు, రైల్వే సిబ్బంది పడ్డ అవస్థలు, ఇబ్బందులు వర్ణణాతీతం. రైల్వే అధికార యంత్రాంగం ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో బోర్డు ఆదేశాల మేరకు లక్నోలోని ఆర్‌డిఎస్‌ఓ కోచింగ్ డైరెక్టర్, డైరెక్టరేట్ బృందం బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేకింగ్ విధానంలో ఏర్పడిన లోపాన్ని గుర్తించి ఈ తరహా సమస్యలను ఉత్పన్నం అయిన సమయంలో రైల్వే లోకోపైలట్‌లు, గార్డులు, సిఅండ్‌డబ్ల్యు సిబ్బంది, రైల్వే కోచింగ్ నిర్వహణ విభాగం సిబ్బందికి మార్గదర్శకాలను, సూచనలను చేసింది. ఎల్‌హెచ్‌బీ బోగీల ఫార్మేషన్ బ్రేకింగ్ విధానంలో బ్రేకింగ్ కంట్రోల్ ప్యానెల్, పైప్‌లైన్లు, బ్రేకింగ్ ప్రెషర్, ఎఫ్‌పి, బ్రేకింగ్ డిస్క్‌లు ఎఫ్‌ఎస్‌డిఎస్, ఇబిఏవి, పిఇఏవి, మిస్‌క్రియేంట్‌ల అలారం చైన్ పుల్లింగ్(ఏసిపి ), ఫేయిలూర్ ఇండక్షన్ బ్రేక్ అప్లికేషన్ (ఫిబా), ఫైర్ డిడక్షన్ యూనిట్ (ఎఫ్‌డియు), బ్రేక్ అగ్జిలేటర్ యూనిట్(బిఏసి)లలో బ్రేకింగ్ సమస్యలు ఏర్పడిన సమయంలో ఏఎల్‌సి/టిఎంఆర్ ఎమర్జెన్సీ, ఎయిర్ సప్లై యూనియన్(ఏఎస్‌పి)వంటి కీలక అంశాల పనితీరుపై ఆర్‌డిఎస్‌ఓ కోచింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్‌కుమార్ సింగ్, డైరెక్టరేట్ బృందం, రైల్వే బోర్డు మెకానికల్ కోచింగ్ విభాగం ఇడీలకు దిశానిర్దేశం చేస్తూ మార్గదర్శకాలు జారీచేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి

## డిఆర్‌ఎం సిఎస్ గుప్తా



జాతీయ కీడ్ర దినోత్సవం సందర్బంగా కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఆర్‌ఎం సిఎస్ గుప్తా

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 29,ప్రభాతవార్త** క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి, ప్రశాంతతను ఉల్లాసాన్ని కలిగిస్తాయని డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో శుక్రవారం సాంధ్నిక రైల్వే క్రీడామైదానంలో జాతీయ కీడ్రా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్‌ఎం గుప్తా, అదనపు డిఆర్‌ఎం సుధాకర్, డివిజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, సీనియర్ డిఎంఇ మణికుమార్ తదితరులు మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడు అయిన మేజర్ ధ్యాన్‌చంద్ 1925ఆగస్టు 29న అలహాబాద్‌లో జన్మించారన్నారు. పంజాబ్ రేంజిమెంట్‌లో మేజర్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారన్నారు. ఆయన కీడ్రా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కీడ్రల ప్రోత్సాహానికి రైల్వే అనేక పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. క్రీడలు వ్యక్తిలోని ఆత్మవిశ్వాసాన్ని, స్వాతంత్ర్య భావాలను, నాయకత్వ లక్షణాలను, క్రీడాస్ఫూర్తి ద్వారా స్నేహ సహకారాలను పెంపొందిస్తాయన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, శక్తి సామర్థ్యాలు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా క్రికెట్, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పరుచూరి రాజేంద్ర బాబు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ బలోపేతం కొరకు పనిచేసే ప్రతి ఒక్కరికి సరైన సమయంలో సరైన గుర్తింపు వస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన పరుచూరి రాజేంద్ర బాబు అన్నారు. ఇటీవల ఒంగోలులో జరిగిన సిపిఐ రాష్ట్ర 28వ మహాసభల్లో ఈ ఎన్నిక నిర్వహించినట్లు ఎన్నిక ద్వారా తమకు సముచిత స్థానం అందించిన పార్టీ అధిష్టానానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. దివంగత నేత సూర్యదేవర నాగేశ్వరరావు ప్రోత్సాహంతో విద్యార్థి నాయకునిగా ఏఐఎస్ఎఫ్ లో జాయిన్ అయి నియోజకవర్గ కార్యదర్శిగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా . రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేసి అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా, జాతీయ కార్యదర్శిగా పలు విద్యార్థి యువజన సమస్యలపై గొంతెత్తి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించి పనిచేసిన పరుచూరి రాజేంద్ర బాబు నేడు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పార్టీ నాయకత్వం ఎన్నిక చేసిందని తెలిపారు.

# దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా వినాయకచవితి పూర్ణాహుతి

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 29, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో వినాయక చవితి ఉత్సవాలకు శుక్రవారం పూర్ణాహుతి నిర్వహించి శ్రీ స్వామివారిని ఆలయం నుండి ఊరేగింపుగా మేళ తాళాలు, మంగళవాయిద్యాలతో తొడ్కొని వచ్చి పవిత్ర కృష్ణానదిలో నిమజ్జనం నిర్వహించారు. కార్యక్రమంలో ఇఒ వికె శీనా నాయక్, వేదపండితులు పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో శుద్ధ షష్టిసందర్భంగా శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల కల్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. కనకదుర్గానగర్ నుండి మహామండపం వరకు వున్న బిటి రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఇఒ ప్రత్యేక శ్రద్ధతో వేగవంతంగా నిర్మాణం చేసేలా చర్యలు తీసుకున్నారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చే విఐపిలు, సిఫార్సు లెటర్లున్న విఐపి లు శుక్రవారం తమ సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ వస్తువులను పెద్ద ఎత్తున డిపాజిట్ చేసి దర్శనానికి వెళ్ళారు.



ఫోన్ల డిపాజిట్‌కౌంటర్లో డిపాజిట్ చేస్తున్న విఐపిలు

# అన్నమయ్య కీర్తనలపై రాష్ట్రస్థాయి పోటీలు : టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** పదకవితాపితామహుడు తాళ్లపాక అన్నమయ్య కీర్తనలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించాలని ,ఇందుకు ముందుగా అడిషన్లు చేపట్టాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు సూచించారు. హరికథకు పూర్వవైభవం తీసుకురావడానికి 31వతేదీ ఆదివారం నిర్వహించనున్న 'హరికథవైభవం"కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. శుక్రవారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో జెఇఒ వీరబ్రహ్మం, అన్నమాచార్యప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ మేడసాని మోహన్, ఆకెళ్లవిభీషణశర్మ, డిప్యూటీ ఇఒ గోవిందరాజు తదితరులుతో కలసి ఇఒ సమీక్షించారు. టిటిడి ఆధ్వర్యంలోని అన్ని ధార్మిక ప్రాజెక్టుల పనితీరు మెరుగపడాలని, అన్నమయ్య సాహిత్యాన్ని కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో పరిశోధనలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు, యువత అన్నమయ్య కీర్తనల పట్ల మక్కువ పెంచేందుకు వినూత్న కార్యక్రమాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో కొత్త కార్యక్రమాలను ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి ప్రాజెక్టుకు ఈవెంట్స్‌తో రూపొందించిన క్యాలండర్ సిద్ధంచేయాలని ఇఒ శ్యామలరావు ఆదేశించారు. ఎస్వీరికార్డింగ్ ప్రాజెక్టు ద్వారా అన్నమయ్యకీర్తనలను సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేసి యువతకు చేరువచేయాలని సూచించారు.

# గత ప్రభుత్వ అవకతవకలపై నివేదిక ఇవ్వండి

## - పలు శాఖల విభాగాధిపతులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి నారాయణ



**నెల్లూరు కార్పొరేషన్,ఆగస్టు 29,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఎమ్మెల్యేలు, నుడా, కార్పొరేషన్ ,జిల్లా అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. పలు శాఖల విభాగాధిపతులతో కీలక అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో ఆయా నియోజకవర్గాల్లో వైఎస్సార్సీపీ చేసిన అక్రమాలను మంత్రికి ఎమ్మెల్యేలు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై విచారణ చేసి నివేదిక సిద్ధం చేయమని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నివ్యవస్థలను సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీలని నిర్వీర్యం చేసిందని, ఎలాంటి అభివృద్ధి పనులు జరగకుండానే డబ్బులు డ్రా చేసేసిందని దుయ్యబట్టారు. దీనిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని ఎమ్మెల్యేలు కోరారగా త్వరలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఎవరూ నష్టపోకూడదని ఎల్ ఆర్ ఎస్ ను అందుబాటులోకి తెచ్చామన్నారు. సెట్ బ్యాక్స్, లేఔట్లు, బిల్డింగ్స్ కి అనేక అనుమతులు, అవకాశాలు ఇచ్చామని తెలిపారు. దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్‌ఆర్‌ఎస్ లో వచ్చిన మొత్తాన్ని ఆ నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు అక్రమిస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. కొత్త లేఔట్స్ లో 10 శాతం స్థలం పార్క్, దేవాలయాలకు వదిలేయాలని స్పష్టం చేశారు. అనంతరం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు, నూడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు.

# అమ్మ భాషకు మించిన కమ్మదనం మరొకటి లేదు

## - ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

**విజయవాడ.ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు భాషను ఆధునిక పద్ధతిలో ఆలోచించి, తెలుగు భాష ఔనత్యాన్ని చాటి చెప్పండంలో తొలి భాషా విజ్ఞాని గిడుగు రామ్మూర్తి పంతులు అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.

గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు భాష ఔనత్యాన్ని భావితరాలకు చాటి చెప్పాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దేశ భాషలో గొప్పదైన కమ్మనైదెన తెలుగు భాషకు మించిన భాష మరొకటి లేదని అందుకే దేశభాషలందు తెలుగులెస్స అని అలనాటి చక్రవర్తి శ్రీ కృష్ణ దేవరాయలు అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. తెలుగు భాషను ఆధునిక పద్ధతిలో ఆలోచించిన భాషా విజ్ఞాని కీర్తి శేషులు గిడుగు రామ్మూర్తి పంతులు అని తెలుగు భాష ఔనత్యాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. గిడుగు రామ్మూర్తి జన్మదినమైన ఆగస్టు 29 న రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. తెలుగు వ్యవహారిక భాషకు పితామహుడుగా గిడుగు రామ్మూర్తి పరిగణించబడతారన్నారు. అభినవ వాగమశాసనుడని బిరుదు పొందిన గిడుగు రామ్మూర్తి గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని వాడుక భాషలోకి తీసుకువచ్చిన మహనీయుడన్నారు. తెలుగు భాష గొప్పదనాన్ని కమ్మదనాన్ని చాటి చొప్పిన గిడుగు రామ్మూర్తి తెలుగు ప్రజల హృదయాలలో చిరస్మరనీయులుగా నిలుస్తారన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాలతో కలిపి దాదాపు 15 కోట్ల మంది ప్రజలు తెలుగు భాషను మాట్లాడుతూ భాషలోని మాదుర్యాన్ని ఆశ్వాధిస్తున్నారన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం వచ్చే జూన్25 నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఎపి : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్



విజయవాడ, ఆగస్టు29, ప్రభాతవార్తప్రతినిధి: వచ్చే ఏడాది జూన్ 5వ తేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనాకేంద్రమైన సచివాలయంలో ఈనెల 15వతేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది. ఈప్రక్రియలో భాగంగా ప్లాస్టిక్ తాగునీటి బాటిళ్ళ స్థానే స్టెయిన్ లెస్ స్టీల్, గాజు సీసాలతో సురక్షిత తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను శుక్రవారం 3వ భవనంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ప్రారంభించారు. ఒక సారి వినియోగించి పడవేసే(సింగిల్ యూజ్)ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా రాష్ట్ర సచివాలయంలో పనిచేసే ప్రతి ఒక్కరూ స్టీల్ / గాజు సీసాల్లోనే మంచినీటిని తాగాలని సీఎస్ అన్నారు. ఉద్యోగులు అందరికీ ఉచితంగా స్టెయిన్ లెస్ స్టీల్ మంచినీటి బాటిళ్ళను పంపిణీ చేయడం జరిగింది. బయటి నుండి వచ్చే సందర్శకులు కూడా సచివాలయంలోకి ప్లాస్టిక్ మంచినీటి బాటిళ్ళు, ఇతర ప్లాస్టిక్ వస్తువులు తీసుకురాకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి ఒక్కరికీ సురక్షిత తాగునీరు అందించేందుకు సిఆర్డిఏ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేకంగా 8ఆర్వో(రివర్సు ఆస్మాసిస్)ప్లాంట్లను ఏర్పాటు చేయమన్నారు.

# భారత కోచ్ నుంచి అంతర్జాతీయ విజేతగా చెయ్యనూరు సాయికుమార్ విజయయాత్ర

**గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త** భారత బ్యాడ్మింటన్‌లో కోచ్‌గా తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న చెయ్యనూరు సాయికుమార్, ఇప్పుడు అంతర్జాతీయ వేదికపై క్రీడాకారుడిగా కూడా విజయాలు సాధిస్తున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన సాయికుమార్, చిన్న వయసులోనే బ్యాడ్మింటన్‌పై ఆసక్తి పెంచుకుని, ఆ ఆసక్తిని వృత్తిగా మార్చుకున్నారు. కోచ్‌గా ఆయనకు ఉన్న గుర్తింపు వెనుక బాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ లెవల్ 1 కోచింగ్ సర్టిఫికేషన్, నేషనల్ అడ్మినిస్ట్రేషన్ కోర్స్ వంటి అర్హతలు అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ అందించే స్థాయికి చేర్చాయి. సాయికుమార్ శిక్షణలో ఉన్న క్రీడాకారులు స్టేట్ ఛాంపియన్ల నుంచి నేషనల్ మెడలిస్టుల వరకు ఎదగడం విశేషం. ఆయన శిష్యుల్లో కొందరు ఇప్పటికే భారతదేశానికి అంతర్జాతీయ వేదికపై ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులను ప్రోత్సహించడం జరిగింది.

# వరల్డ్ లీడర్స్ సమ్మిట్‌లో ఎపి శాట్ ఎం.డి శ్రీకాంత్‌కు పురస్కారం

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** వరల్డ్ లీడర్స్ సమ్మిట్ ప్రకటించిన పురస్కారాల్లో పబ్లిక్ ట్రాన్స్‌ఫరెన్సీ, గవర్నెన్సీ లీడర్‌షిప్‌కు ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అకౌంటబిలిటి అండ్ ట్రాన్స్‌ఫరెన్సీ (ఎపి శాట్) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ గొన్నాబత్తుల ఎంపికయ్యారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఈ నెల 31న ఈ అవార్డు ప్రదానం చేయనున్నారు. ఎపి శాట్ ఎమ్‌డిగా ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంలో ఆయన కృషి చేశారని ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ప్రపంచంలో వ్యవస్థలను నడిపే నాయకుల్లో సమర్థత, ప్రతిభ, సరికొత్త విధానాలు, సాంకేతికత వినియోగం, పారదర్శకత, సామాజిక ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని వరల్డ్ లీడర్స్ సమ్మిట్ ఈ అవార్డులు ప్రకటించినట్లు పేర్కొంది. ఉపాధి హామీ పథకంలో జీవన భద్రత కల్పించేందుకు వినియోగించే రూ.వేలకోట్ల నిధులు దుర్వినియోగం కాకుండా చూసేలా సోషల్ ఆడిట్ వ్యవస్థ పనిచేస్తోందని వెల్లడించింది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దిశానిర్దేశంతో రాష్ట్రాన్ని సోషల్ ఆడిట్‌లో జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిపారని పేర్కొంది.

# ఇండియా ఫుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్

**విశాఖపట్నం, ఆగస్టు 29:** అవినాశ్ జోషి, కార్యదర్శి ఫుడ్ ప్రాసెసింగ్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా."మన దేశంలో ఆహార ప్రాసెసింగ్ రంగం ఉత్సాహభరితంగా ఉంది. అయితే దాని సామర్థ్యం అపరిమితం. ఎందుకంటే ప్రస్తుతం భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తులలో కేవలం 12!! మాత్రమే ప్రాసెస్ అవుతున్నాయి. వియత్నాం, థాయిలాండ్ వంటి దేశాల్లో ఈ సంఖ్య 40-45!! వరకు ఉంది. అంటే, మనం కనీసం నాలుగు రెట్లు వృద్ధి సాధించగలం. మన ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే !!4 ట్రిలియన్ దాటింది. ఈ నేపథ్యంలో ముందున్న అవకాశాలను ఊహించవచ్చు. ఆహార ప్రాసెసింగ్ రైతుల జీవితాలపై ప్రభావం చూపుతుంది. డిమాండ్‌లో ఖచ్చితత్వాన్ని సృష్టిస్తుంది. వృథాను తగ్గిస్తుంది. మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. విలువను జోడించడమే కాకుండా, వ్యవస్థీకృత రంగంలో అతిపెద్ద ఉపాధి దాతలలో ఒకటిగా నిలుస్తుంది. ఈ సామర్థ్యాన్ని వినియోగించుకోవడానికి, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేస్తూ పలు పథకాలను అమలు చేస్తోంది.

వాటిలో ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (శిలి।), ప్రధాన మంత్రి కిసాన్ సంపద యోజన (శిలీరీళీ్ర), ప్రధాన మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ లాంఛనీకరణ పథకం (శిలీనీలీని) ఉన్నాయి. ఇవి పెద్ద పరిశ్రమల నుండి గ్రామీణ స్థాయి స్వయం సహాయక బృందాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల వరకు అందరికి ఉపయోగపడతాయి." "ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ముందంజలో ఉంది. శిలీరీళీ్రకింద దాదాపు రూ.3,500 కోట్ల విలువైన 77 ప్రాజెక్టులు ఆమోదం పొందాయి. శిలీనీలీని కింద 7,000 పైగా సూక్ష్మ సంస్థలు, రూ.150 కోట్లకు పైగా సబ్సిడీ ద్వారా లబ్ధి పొందాయి. ఇవి పెట్టుబడి మాత్రమే కాకుండా, గ్రామీణ స్థాయిలో సాధికారతకు నిదర్శనం. ఆంధ్రప్రదేశ్ వ్యాపార సౌలభ్యంలో కూడా ఆదర్శంగా నిలుస్తోంది. అనేక రాష్ట్రాల్లో ఇది కేవలం పత్రాలపైనే ఉంటే, ఇక్కడ వాస్తవంగా కనిపిస్తుంది. రెడ్ టేప్ లేకుండా పరిశ్రమలకు రెడ్ కార్పెట్ స్వాగతం లభిస్తోంది. సెప్టెంబర్ 25 నుంచి 28 వరకు న్యూఢిల్లీలో జరగనున్న వరల్డ్ ఫుడ్ ఇండియా 2025ను నిర్వహిస్తున్నాం.

30-8P g7exHMNWJQE 11pg_30-8P g7exHMNWJQE.qxd 8/30/2025 12:23 AM Page 1





అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

# ధర్నాలు, ఆందోళనలు జరగనివ్వకండి

## అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఉభయ సభలు సజావుగా సాగేలా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలి

### అధికారులతో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 29,ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ధర్నాలు, ఆందోళనలు జరగకుండా నియంత్రించాలని ఉభయ సభలు సజావుగా జరిగేలా పోలీసు డిపార్ట్ మెంట్ చర్యలు తీసుకోవాలని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యం లో సభ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై శుక్రవారం తన చాంబర్లో పోలీసు, ఇంటెలిజెన్స్ అధికారులతో స్పీకర్ ప్రసాద్‌కుమార్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అసెంబ్లీ ఎదుట ఆందోళనలు జరగకుండా ముందస్తుగానే సమాచారం అందుకుని అడ్డుకోవాలని సూచించారు. తద్వారా సమావేశాలు సజావుగా జరుగుతాయని చెప్పారు. ఈ మీటింగ్ లో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, పోలీసు, ఇంటెలిజెన్స్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మా ట్లాడిన గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లా డుతూ గత సమావేశాలు సజావుగా జరగడానికి సకరించినట్లుగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించా లన్నారు. సభ్యులు అడిగిన సమాచా రాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని శాఖలకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యులకు తగిన సమాచారం అందిస్తూ సహకరిం చాలన్నారు. వినాయక చవితి ఉత్స వాలు, నిమజ్జనం జరుగుతున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు భారీ వర్షాల వల్ల రోడ్లు దెబ్బ తిన్న మార్గాల్లో ట్రాఫిక్ అధికారులు సమన్వయం చేసుకుని సభ్యులు సరైన సమయానికి సభకు చేరుకునే విధంగా సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సభ సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని సిఎస్ కె. రామ కృష్ణారావు చెప్పారు. అన్ని శాఖలను సమన్వయం చేస్తూ అవసరమైన అధికారులను అందుబాటులో ఉంచుతామని సభా నిర్వాహణకు ఇబ్బందులు లేకుండా, సజావుగా జరిగేలా ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో సహకరం అందిస్తామని తెలిపారు. ఈసందర్భంగా ఎక్స టెన్షన్ పొందిన చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావుకు స్పీకర్, చైర్మన్, డిప్యూటీ చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు.

**పెండింగ్ ప్రశ్నలకు వెంటనే సమాధానాలు పంపించాలి: గుత్తా**

కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సమావేశాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమష్టిగా పని చేయాలన్నారు.

అవసరమైన నోడల్ అధికారులను, లైజనింగ్ ఆఫీసర్లను నియమిం చాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రశ్నలకు వెంటనే సమాధానాలు పంపించాలని సూచించారు. తెలంగాణ పోలీసు దేశంలోనే సమర్ధవంతమైనదని మంచి పేరు ఉన్నదని చెప్పారు. మీ ఆధ్వర్యంలో శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగేలా సహకరిం చాలన్నారు. ఈ మీటింగ్‌కు డిఎజి సెక్రటరీ రఘునందన్‌రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్) రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్) శివలింగయ్య, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, రాష్ట్ర డీజీపీ డా.జితేందర్, ఏడీజీ, లా అండ్ ఆర్డర్ మహేష్ భగవత్, అడిషనల్ సిపి లా అండ్ ఆర్డర్ విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజీ కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్ కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# బండారం బయటపడుతోందని బిఆర్ఎస్ నేతల్లో వణుకు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** కాళేశ్వరం నివేదికపై పిసి ఘోష్ కమిషన్ పైన అసెంబ్లీలో చర్చ జరిగితే తమ బండారం బయటపడుతుందనే భయంతో బిఆర్ఎస్ నేతలకు వణుకు పుట్టిందని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ అన్నారు. సిఎల్‌పిలో శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ అసెంబ్లీలో కాళేశ్వరం పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కు అవకాశం ఇవ్వాలని బిఆర్ఎస్ అడుగుతోందని అన్నారు. కాళేశ్వరానికి కర్త,కర్మ, క్రియ నేనే అని అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి కెసిఆర్ గొప్పలు చెప్పుకున్నాడని ఆది గుర్తుచేశారు. ఆ నాడు అసెంబ్లీలో తమకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ శాసనసభా పక్షం అడిగితే పట్టించుకోలేదని ఆవేదన చెందారు. కాళేశ్వరంలో కెసిఆర్ హయంలోనే కట్టారు,వారి సమయంలోనే కూలిపోయింది పిసి ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రజల ముందు ఉంచడానికి అసెంబ్లీలో చర్చకు పెడుతున్నామని ఆయన చెప్పారు. పిసి ఘోష్ కమిషన్ నివేదిక ను ఆపాలని హైకోర్టుకు వెళ్లి బిఆర్ఎస్ భంగపడిందని మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడంతో తెలంగాణ ప్రతిష్ట గంగలో కలిసిపోయిందని అన్నారు. మామ, అల్లుడు నీటిపారుదల శాఖ మంత్రి గాఉండి ఏం సాధించారని ఆయన నిలదీశారు మీ తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే జనం పట్టించు కోలేదని అన్నారు. గతంలో అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టుల పైన కెసిఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి గొప్పలు పోయినా జనం ఓడించారని చెప్పారు.కాళేశ్వరం విషయంలో కెసిఆర్ బండారం ఇప్పటికే బయటపడిందని అన్నారు. అందుకే వాళ్లకు వణుకుకాళేశ్వరం ప్రాజెక్టు నిర్మా ణంలో పాలుపంచుకున్న ఇంజనీర్ల దగ్గర ఎసిబి వందల కోట్లు పట్టుకుం టోందని తెలిపారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని చెప్పారు. ప్రజా స్వామ్య యుతంగా మా ప్రభుత్వం అసెంబ్లీలో సమావేశాలు నిర్వహిస్తోందని బిఆర్ఎస్ అసెంబ్లీలో అన్ని విషయాలు చెప్పుకోవచ్చని సూచించారు.

# హరీశ్‌రావువి రెచ్చగొట్టుడు రాజకీయాలు

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** హరీశ్‌రావు రాజకీయాలే పరమావధిగా విన్యాసాలు చేస్తూ ప్రతి విషయాన్ని రాజకీయం చేసి బాధితులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆరోపించారు. సిఎల్‌పిలో శుక్రవారం మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి ఏకంగా 40 సెంటిమీటర్ల వర్షం కురిసింది ఇలాంటి పరిస్థితిలో ప్రకృతి కన్నెర్రచేస్తేదానిని కూడా రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ముందు జాగ్రత్తగా రెడ్ అలర్ట్ ప్రకటించిదరి అంచనా వేసినదానికంటే భారీ వర్షం నమోదైంది అయినా ప్రభుత్వం వెంటనే స్పందించి సహాయ కార్యక్రమాలు చేపట్టిందని ఆయన చెప్పారు. మంత్రులు, కలెక్టర్లు, అధికారులు, పోలీసులు క్షేత్రస్థాయిలో ఉండి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షి స్తున్నారని తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లో అందరూ బాధితులకు అండగా నిలబడాలి, కాని హరీశ్‌రావు మాత్రం వక్రబుద్ధితో విమర్శలు మొదలు పెట్టారని విమర్శించారు. హెలికాప్టర్ వాడటం లేదని హరీశ్‌రావు అనవసర ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వాతావరణం సహకరించకపోవడం వల్లనే హెలికాప్టర్ వాడలేదు ఆర్మీ హెలికాప్టర్ ఇప్పటికే రంగంలోకి దిగింది అని చెప్పారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావుకు హెలికాప్టర్‌ను ఎప్పుడు ఎలా వాడతారో తెలియదా? అని నిలదీశారు. ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నారని హరీశ్‌రావుకు చేతనైతే బాధితులకు అండగా నిలబడాలి, లేకుండా నోరుమూసుకుని కూర్చోవాలి అని సూచించారు.

# గత కెసిఆర్ ప్రభుత్వంపై కాంగ్రెస్ అబద్ధాలు

## ప్రతి నెలా రూ.7,000 కోట్ల వడ్డీ చెల్లిస్తున్నారనడం అసత్యం

### 'ఎక్స్' వేదికగా మాజీమంత్రి కెటిఆర్ ఆగ్రహం

**హైదరాబాద్, ఆగస్టు 29,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చాక ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బిఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని బయటపెడుతూ పలు విషయాలను ఆయన ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక దుష్ప్రచారానికి పాల్పడుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు రాష్ట్రం ప్రతి నెల రూ.7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక ఈ వాదన తప్పని తేల్చిందని ఆయన స్పష్టం చేశారు. వాస్తవానికి, గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ.2,300 కోట్లు మాత్రమేనని (4 నెలల్లో రూ.9,355 కోట్లు) పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణ భారాన్ని ఎక్కువ చేసి చూపిస్తుందని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజల జీవనం స్తంభించిపోయిందని కేటీఆర్ అన్నారు. ఈ వర్షాల వల్ల పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని, ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, విలాసవంతమైన, లాభదాయకమైన ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహిస్తున్నారని ఆయన విమర్శించారు. రూ. 3,50,000 కోట్ల 2036 ఒలింపిక్స్ నిర్వహణ, రూ. 1,50,000 కోట్ల మూసీ సుందరీకరణ, రూ. 225 కోట్ల హైదరాబాద్ బీచ్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజల గోడును గాలికొదిలేసి, డబ్బు సంపాదించే పనులపైనే రేవంత్ అండ్ కో దృష్టి పెట్టిందని కేటీఆర్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా వ్యవహరిస్తుందని, ఇది ప్రజా పాలన కాదని ఆయన ట్వీట్ చేశారు.కేటీఆర్ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్ చంద్ జయంతిని గుర్తు చేసుకుంటూ ట్వీట్ చేశారు. ఆటలు మనకు సహకారం, పోరాట స్ఫూర్తిని నేర్పిస్తాయని అన్నారు. 'మనం కిందపడితే అది ముఖ్యం కాదు, మళ్లీ ఎలా పైకి లేచామన్నదే ముఖ్యం' అని పేర్కొన్నారు. కష్టాలను అధిగమించి మనకు స్ఫూర్తినిచ్చిన అద్భుతమైన క్రీడాకారులను మనం గౌరవించుకోవాలని పిలుపునిచ్చారు.

# వరదలకు హారతి పట్టడం సిఎం రేవంత్‌రెడ్డి వింతధోరణి

### మీడియా పాయింట్ వద్ద

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి వివేకానంద

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధోరణి వింతగా ఉందని వరదలకు హారతి పడుతున్నారనని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి వివేకానంద విమర్శించారు. శాసనసభ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వివేకానంద విలేఖరులతో శుక్రవారం మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలు విప్పేందుకు సిద్ధంగా ఉన్నామనిస్పష్టం చేశారు. అసెంబ్లీలో ఎలాంటి చర్చకైనా బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని ఆయన తేల్చిచెప్పారు..ఉత్తర తెలంగాణ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బురద రాజకీయం చేస్తున్నారని దుయ్యబ్టారు. బిఆర్ఎస్ పార్టీ పైన బురదచల్లడానికి రేవంత్ రెడ్డి అసెంబ్లీని రాజకీయ వేదికగా వాడు కుంటున్నారు. అకాల వర్షాలు, వరదలతో పెద్ద ఎత్తున నష్టం జరిగింది. ప్రజలను, రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది. బిఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టేందుకు పిసి ఘోష్ కమిషన్‌ను రేవంత్ రెడ్డి అడ్డం పెట్టుకున్నారు. రాష్ట్రంలో వరదలు వస్తే సీఎం బీహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. తెలంగాణ హెలికాప్టర్‌ను రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారానికి రేవంత్ రెడ్డి పంపించారు. రేవంత్ రెడ్డికి అధిష్ఠానం మాత్రమే ముఖ్యం, ప్రజలు ముఖ్యం కాదు. అసెంబ్లీ సమావేశాలతో ప్రభుత్వం సాధించేది ఏంటి..? అని వివేకానంద నిలదీశారు.ఏరియల్ వ్యూను సిఎం రేవంత్ రెడ్డి రాజకీయాలకు వాడుకుంటున్నారు. సిఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి వింతగా ఉంది. వరదలకు రేవంత్‌రెడ్డి హారతి పడుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడానికి వెళ్లిన రేవంత్‌రెడ్డి.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుపై బురదజల్లే ప్రయత్నం చేశారు. ఉస్మానియా పర్యటనలోను కెసిఆర్ రేవంత్ రెడ్డి బురదచల్లారు. అసెంబ్లీలో ఎలాంటి చర్చకు అయినా బిఆర్ఎస్ సిద్ధంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ అంశంలో కమిషన్ వేసి తోక ముడుచుకుంది. ఫార్ములా ఈ కార్ రేస్‌పై అసెంబ్లీలో చర్చ చేయాలని బిఆర్ ఎస్ డిమాండ్ చేస్తే ప్రభుత్వం పారిపోయింది. అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల మైక్ కట్ చేస్తున్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేల మైక్ కట్ చేయకుండా అవకాశం ఇవ్వాలి. అసెంబ్లీలో ప్రభుత్వం బట్టలు విప్పేందుకు బిఆర్ఎస్ సిద్ధంగా ఉంది. యూరియాతో రైతులు, వరదలతో ప్రజలు రోడ్డు మీద ఉన్నారు. ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీపై ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొంటాం. ప్రభుత్వానికి కోర్టుల్లో చివాట్లు ఎదురవుతున్నాయి అని వివేకానంద తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం ఐదుగురు సభ్యులతో కమిటీ

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా పార్టీ అభ్యర్థి ఎంపికపై బిజెపి అధిష్ఠానం దృష్టిసారించింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు ఐదుగురు సభ్యులతో కూడిన మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసారు. బిజెపి శాసనసభ పక్ష ఉప నాయకులు పాయల్ శంకర్, పార్లమెంట్ సభ్యులు ఎం రఘునందన్ రావు, జాతీయ కార్యవర్గ సభ్యులు పార్లమెంట్ సభ్యులు గరికపాటి మోహన్ రావు, మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ కార్యదర్శి అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు తదితరులతో కమిటీని ఏర్పాటు చేశారు.

# హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్

## సహాయక చర్యల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలం

## మంత్రులను క్షేత్రస్థాయికి పంపించి నష్టాన్ని అంచనా వేయాలి

### బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ లను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్న అంశాలను ప్రస్తావించినట్లు బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి శాసనసభ, శాసనమండలి సభ్యుల సమావేశం జరిగింది. రాష్ట్రంలో జరుగుతున్న అనేక అంశాలను అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించే విషయాలపై చర్చించినట్లు తెలిపారు. సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 420 తప్పుడు హామీలతో పాటు దాదాపు 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామన్న రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చేసిన ప్రకటనను పూర్తిగా విస్మరించారని అన్నారు. యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్ల అంశం, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లక్షకోట్ల అవినీతి జరిగిందని పదేపదే చెప్పిన రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు, ఇవన్నీ ప్రజల ను మభ్యపెట్టడానికి మాత్రమే అన్నారు. లక్ష కోట్ల అవినీతి కక్కిస్తా, ఆ డబ్బులతో సంక్షేమ కార్యక్రమాలు చేపడతా నని రేవంత్ రెడ్డి ప్రకటించిన ప్పటికీ, 2 సంవత్సరాల పాలన గడిచినా ఇప్పటివరకు అవినీతి పరులపై కేసులు నమోదు చేయలేదు. ఒక్క రూపాయి కూడా రికవరీ చేయలేదన్నారు. 100 రోజుల్లో హామీలను నెరవేర్చుతాం, 100 రోజుల్లో అవినీతి సొమ్మును రికవరీ చేస్తాం, 100 రోజుల్లో సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి దాదాపు 20 నెలలు గడిచినా ఇప్పటివరకు అవినీతి సొమ్ము బయట పెట్టలేదన్నారు.

ప్రజాసమస్యలను, అభివృద్ధి అంశాలను విస్మరిస్తూ ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ ప్రభుత్వాన్ని బిజెపి పక్షాన ఖచ్చితంగా నిలదీస్తామన్నారు. మరోవైపు భారీ వర్షాల వల్ల రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వరదలు సంభవించి పంట నష్టం జరిగిందని, ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదు కావడంతో వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం వెంటనే స్పందించి హెలికాప్టర్లతోపాటు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను పంపి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సహాయక చర్యల్లో పూర్తిగా విఫలమైందన్నారు. మంత్రులను క్షేత్రస్థాయికి పంపించి నష్టాన్ని అంచనా వేయాలని, తక్షణమే రెస్క్యూ ఆపరేషన్ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలన్నారు. బిజెపి ఎమ్మెల్యేలతో, ఎమ్మెల్సీలతో కూడిన బృందం ఈ విషయాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించి అవసరమైన చర్యలు చేపడుతుందన్నారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ అసత్యప్రచారం

### స్పీకర్‌ను కలిసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మండిపడ్డారు. అసెంబ్లీలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు శుక్రవారం కలిశారు. శనివారం నుంచి ప్రారంభమయ్యే శాసనసభ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ద్వారా వివరించే అవకాశాన్ని బిఆర్ఎస్ ఎల్‌పి కల్పించాలని స్పీకర్‌కు వినతిపత్రం సమర్పించారు. స్పీకర్‌ను కలిసిన వారిలో అసెంబ్లీలో బిఆర్ఎస్ విప్ కెపి వివేకానంద, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, బిఆర్ఎస్ఎల్‌పి కార్యాలయ కార్యదర్శి ఎం రమేష్ కుమార్ రెడ్డి ఉన్నారు అనంతరంఅసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానందతో కలిసి సుధీర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల దోపిడీ అంటూ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రభుత్వం సోషల్ మీడియాలో లీక్ చేసింది.

# రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

### బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇబ్రాంశేఖర్ బాధ్యతల స్వీకారం



బిఎస్‌పి రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఇబ్రాం శేఖర్‌ను సన్మానిస్తున్న నేతలు

**హైదరాబాద్ (మెహిదీపట్నం), ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే బిఎస్పీ అంతిమ లక్ష్యమని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేషనల్ కోఆర్డినేటర్ అథర్‌సింగ్‌రావుతో కలిసి ఆయన అధికారికంగా రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు.

చిన్నరాష్ట్రాల ఏర్పాటుతోనే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని బలంగా నమ్మి, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు 36 మంది బిఎస్పీ ఎంపిలతో మద్దతు తెలిపిందని గుర్తుచేశారు. కాన్షీరామ్ బహుజనులకు జరుగుతున్న అన్యాయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ఉత్తరప్రదేశ్‌లో బిఎస్పీని బలమైన రాజకీయ శక్తిగా మార్చి, మాయావతిని నాలుగుసార్లు ముఖ్యమంత్రిని చేశారన్నారు. తెలంగాణ ఉద్యమం అగ్ర వర్ణాలు చేసిన పోరాటంగా అభివర్ణించారు. ఇప్పుడు తెలంగాణ సంపద ఎక్కువ మొత్తం అగ్రకుల చేతుల్లోనే కేంద్రీకృతమైందని విమర్శించారు. ఆధిపత్య పాలకులు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు బహుజనుల బతుకులు మార్చవన్న ఆయన రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పోరాడి, రాష్ట్రంలో బహుజన రాజ్యాన్ని సాధించాలన్నారు.

# కామారెడ్డి వరద బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సాయమందించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** గత మూడు, నాలుగు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి పట్టణంలోని వరద బాధితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సాయమందించాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కామారెడ్డి పట్టణంలో ముంపుకు గురైన ప్రాంతాలను సిపిఎం రాష్ట్ర బృందం శుక్రవారం సందర్శించింది. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు, ఆర్ వెంకట్రాములు, శోభన్ నాయక్‌లు ముంపు ప్రాంతాలను పర్యటించారు. సిపిఎం నాయకులు ఇంటింటికి తిరిగి బాధిత కుటుంబాలతో మాట్లాడారు. అదే సందర్భంలో అక్క డికి వచ్చిన కలెక్టర్‌ను నిలదీశారు. కనీసం ప్రజలకు త్రాగడానికి మంచి నీళ్లు, ఆహారం, కరెంటు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ను కోరారు. వరదలో కొట్టుకొచ్చిన రాళు, చెత్తాచెదారం ఇంట్లో చేరి బురదమయం అయ్యిందన్నారు. ఇంట్లోకి పాములు కూడా వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. కామారెడ్డి పట్టణంలో వరదను అంచనా వేయడంలో అధికారులు విఫలమయ్యారని జాన్‌వెస్లీ విమర్శించారు. బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణంగా భోజన సౌకర్యాలు, నీటి సౌకర్యాలు కల్పించి.. వారికి నష్టపరిహారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి, జిల్లావ్యాప్తంగా కూడా వరదల వల్ల అనేకగ్రామాల్లో విద్యుత్ సౌకర్యాలు లేక త్రాగునీరు లేక ఎటు వెళ్లలేని పరిస్థితిలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని జాన్ వెస్లీ అన్నారు.



శుక్రవారం సచివాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

# బిసి రిజర్వేషన్లపై అసెంబ్లీలో మళ్లీ చట్టం చేయండి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లపై శనివారం నుండి జరిగే అసెంబ్లీలో మరోసారి చట్టం చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభసభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సచివాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఈసారి చట్టం చేస్తే తప్పనిసరిగా గవర్నర్ పాస్ చేస్తారు. జిఓ తీసి ఎన్నికలు జరపవచ్చు. మంత్రివర్గ కమిటీ చేసిన మూడు ప్రతిపాదనలో ఒకటి జిఓ తీసి ఎన్నికలు జరపాలని చేసిన సిఫార్సు పూర్తిగా సమర్థిస్తాం' అని ఆయన పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్ల విషయంలో 42 శాతం పెట్టడానికి ఇష్టంలేక ప్రభుత్వం అనేక డైవర్షన్ పాలిటిక్స్ ఆడుతుందన్నారు. 'రాష్ట్ర ప్రభుత్వానికి రిజర్వేషన్లు పెంచడానికి ఇష్టంలేక కేంద్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నదని మండిపడ్డారు. గవర్నర్ చేత ఆర్డినెన్స్ ఆమోదింపచేసి జిఓ జారీ చేయాలి. లేదా అసెంబ్లీలో మరోసారి బీసీ బిల్లు పాస్ చేసి గవర్నర్‌కు పంపితే ఆటోమేటిక్‌గా పాస్ చేస్తారని ఆర్.కృష్ణయ్య అన్నారు. చివరి అస్త్రంగా 30వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశంలో చట్టం చేయాలనీ కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సిఎస్ పదవీకాలం పొడిగింపుపై జెఎసి నేతల హర్షం

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్) రామకృష్ణారావు సర్వీసును 7 నెలలు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సిఎస్‌ని ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసి) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జెఏసి చైర్మన్ మారం జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ ఏలూరి శ్రీనివాస్, సచివాలయం అసోసియేషన్ ప్రెసిడెంట్ గిరి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రేమ్ తదితరులు ముఖ్య కార్యదర్శిని కలిసి అభినందనలు తెలియజేశారు.అధికార వ్యవస్థకు మార్గనిర్దేశకులుగా వ్యవహరిస్తూ, పాలనాపరమైన నైపుణ్యంతో రాష్ట్ర అభివృద్ధికి సిఎస్ రామకృష్ణారావు చేస్తున్న సేవలను వారు కొనియాడారు. పదవీకాలం పొడిగింపు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# బిసిలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కావాలి

## పార్టీపరమైనవి వద్దు

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసిలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కావాలని.. పార్టీపరమైన రిజర్వేషన్ వద్దని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా బిసిలకు 42 శాతం కేటాయిస్తామంటే ఊరుకునేది లేదని.. పార్టీపరంగా టికెట్లు ఇచ్చే దానికి అయితే 20 నెలలుగా స్థానిక సంస్థల ఎన్నికలు ఎందుకు ఆపినట్టని ప్రశ్నించారు. శనివారం జరిగే క్యాబినెట్ సమావేశంలో చట్ట బద్ధంగా బిసిలకు రిజర్వేషన్ కల్పించడానికి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్యాబినెట్ సమావేశం అనంతరం మంత్రి మండలి మొత్తం రాష్ట్ర గవర్నర్‌ని కలిసి బిసి రిజర్వేషన్లపై వత్తిడి పెంచాలని.. మంత్రివర్గ ఉప సంఘం కాంగ్రెస్ పార్టీ పీఏసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం బిసిలకు న్యాయం జరిగే విధంగా ఉండాలని.. గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించడానికి అసెంబ్లీ సమావేశాల్లో బిసి రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేయాలన్నారు. బిసి రిజర్వేషన్లపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష పార్టీలు, బిసి సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు న్యాయపోరాటం.. మరొకవైపు రాజకీయ పోరాటం చేయాలని శ్రీనివాస్ గౌడ్ సూచించారు. బిసి రిజర్వేషన్లు పెంపుపై చట్టబద్ధంగా సాధ్యం కాకపోతే.. చివరి అవకాశంగా మాత్రమే పార్టీ పరంగా బిసిలకు టికెట్లు కేటాయింపుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించాలన్నారు. బిసి రిజర్వేషన్లు పెంచకపోతే బిసి కులగణనకు అర్థం లేదన్నారు. దేశంలో రోల్ మోడల్ అని చెప్పి .. ఇప్పుడు తీరా పార్టీ పరంగా టికెట్లు ఇస్తామంటే, ఇది ఓల్డ్ మోడల్ అవుతుందన్నారు. బీహార్ లో కాంగ్రెస్ కూటమి అధికారంలోకి రావాలంటే ..తెలంగాణలో బిసి రిజర్వేషన్లను పెంచి కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేస్తేనే బీహార్‌లో బిసిలు కాంగ్రెస్‌ను విశ్వసిస్తారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బిజెపి బిసిలకు చేస్తున్న మోసంపై దేశవ్యాప్తంగా పోరాడడానికి కాంగ్రెస్ పార్టీ బిసిలతో కలిసి రావాలన్నారు. నేటి జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో మరోసారి ప్రధాని నరేంద్ర మోడీ సమయాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేయాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

# మాంచెస్టర్ ఒరిజినల్స్ అద్భుత విజయం



## ది హండ్రెడ్ మెన్స్ లీగ్‌లో సూపర్‌చార్జర్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** ది హండ్రెడ్ మెన్స్ లీగ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ గ్రూప్‌కు చెందిన నార్తర్న్ సూపర్ చార్జర్స్‌కు షాక్ తగిలింది. ఇంగ్లాండ్‌లో జరుగుతున్న ది హండ్రెడ్ లీగ్‌లో సూపర్ జెయింట్స్ గ్రూప్‌కు చెందిన మాంచెస్టర్ ఒరిజినల్స్ జట్టు అద్భుతమైన విజయం సాధించింది. ఈ సీజన్‌లో 8 మ్యాచ్‌లు ఆడిన ఆ జట్టుకు ఇది మూడవ విజయం మాత్రమే. 30వ లీగ్ మ్యాచ్‌లో సూపర్ చార్జర్స్‌పై మాంచెస్టర్ 6 బంతులు మిగిలి ఉండగానే 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

దీనికి కారణం వికెట్ కీపర్‌బ్యాట్స్‌మెన్ జోస్ బట్లర్, న్యూజిలాండ్ బ్యాట్స్‌మన్ రచిన్ రవీంద్రల అద్భుతమైన పార్ట్‌నర్‌షిప్. వీరిద్దరూ కేవలం 48 బంతుల్లోనే మ్యాచ్‌ను తిప్పేశారు. 140 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన మాంచెస్టర్‌కు శుభారంభం దక్కలేదు. కేవలం 31 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ సమయంలో జోస్ బట్లర్, రచిన్‌రవీంద్రలుకలిసి మూడో వికెట్‌కు 48 బంతుల్లో 99 పరుగుల మెరుపు భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ మ్యాచ్‌లో బట్లర్ కేవలం 37 బంతుల్లో 5 సిక్సర్లు, 7 ఫోర్లతో 70 పరుగులు చేసి జట్టు విజయాన్ని సులభం చేశాడు. రచిన్ రవీంద్ర 23 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 47 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. కెప్టెన్ ఫిల్ సాల్ట్ కేవలం 9 పరుగులు మాత్రమే చేయగలిగాడు. చివరికి మాంచెస్టర్ 16 బంతులు మిగిలి ఉండగానే 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. సూపర్‌చార్జర్స్ బౌలర్లలో జాకబ్ డఫీ, రషీద్ ఖాన్, టామ్ లాడ్జ్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఇక బ్యాటింగ్ చేసిన నార్తర్న్ సూపర్‌చార్జర్స్ కూడా ఆరంభంలో తడబడింది.

73 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ సమ యంలో డేవిడ్ మిల్లర్ (30), సమిత్ పటేల్ (42) ఆరో వికెట్‌కు 27 బంతుల్లో 59పరుగులు జోడించి జట్టు స్కోరును గౌరవప్రదమైన స్థితికి చేర్చారు. కెప్టెన్ హ్యారీ బ్రూక్ 20పరుగులు మాత్రమే చేయ గలిగాడు. చివరికి సూపర్‌చార్జర్స్ నిర్ణీత 100 బంతుల్లో 8 వికెట్లకు 139 పరుగులు చేసింది. మాంచెస్టర్ బౌలర్లలో టామ్ ఆస్పిన్‌వాల్ 3 వికెట్లు పడగొట్టగా, జేమ్స్ ఆండర్సన్, జోష్ టంగ్యూ చెరో 2 వికెట్లు తీసుకున్నారు. ఈమ్యాచ్‌లో ఓడిపోయి నప్పటికీ సూపర్‌చార్జర్స్ 8 మ్యాచ్‌లలో 5 గెలిచి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలోఉంది. మాంచెస్టర్ ఒరిజినల్స్ ఈ విజయంతో ఆరో స్థానానికి చేరుకుంది.



## ఆసియా కప్ హాకీలో.. భారత్ గెలుపు

### 4-3 తేడాతో చైనా ఓటమి

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ హాకీలో భారత్ చైనాపై 4-3 తేడాతో విజయం సాధించింది. మూడు పాయింట్లతో తమ ప్రచారాన్ని ప్రారంభించిన భారత పురుషుల హాకీ జట్టు శుక్రవారం చైనాపై హ్యాట్రిక్ సాధించింది. భారత జట్టు తరఫున కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ (20 నిముషం, 33 నిముషం, 47 నిముషం) అద్భుతమైన ప్రదర్శన చేసి హ్యాట్రిక్ సాధించాడు. జుగ్‌రాజ్ సింగ్ (18) స్కోరు షీట్‌లోకి ఎక్కిన మరో భారత ఆటగాడు కాగా, చైనా జట్టుకు షిహావో డు (12), బెన్‌హాయ్ చెన్ (35), మరియు జీషెంగ్ గావో (41) గోల్స్ చేశారు. చివరికి చైనా పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకున్నారు. తరువాత షిహావో డు (12) ద్వారా గోల్‌ను గోల్‌గా మార్చడంతో గోల్ సాధించారు. భారత్ మొదటి క్వార్టర్‌ను ఆధిక్యంలో ముగించింది. అయితే, చైనా 1-0తో ఆధిక్యంలోఉంది. రెండవ క్వార్టర్‌ను భారత్ దూకుడుగా ప్రారంభించి చైనాపై ఒత్తిడి పెంచడంలో రాణించింది. మూడు 9నిమిషాల వ్యవధిలో, భారతదేశం పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది. మరియు జుగ్‌రాజ్ సింగ్ (18) దానిని గోల్‌గా చేసి స్కోరును 1-1తో సమం చేశాడు. కొద్దిసేపటికే, భారత్‌కు మరో పెనాల్టీ కార్నర్ లభించింది, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ (20) గోల్ చేసి స్కోరును 2-1తో సమం చేశాడు. హాఫ్ టైం బ్రేక్ తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ (33) క్వార్టర్‌లోని మొదటి పెనాల్టీ కార్నర్‌ద్వారా 3-1తో స్కోరును సాధించాడు. చైనా స్పందించింది మూడవ పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది. మరియు బెన్‌హై చెన్(35) గోల్‌గా మార్చుకుని 3-2తో స్కోరును సాధించింది. ఆట ముగియడానికి 20 నిమిషాలు మిగిలిఉండగా, చైనా రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకుంది. క్వార్టర్ ముగిసేసమయానికి, 2 జట్లు 3-3తో సమంగా ఉన్నాయి. అయితే హర్మన్‌ప్రీత్ సింగ్ (47) ధైర్యంగా తన హ్యాట్రిక్‌ను పూర్తి చేశాడు, ఆతిథ్య జట్టుకు 4-3 ఆధిక్యాన్ని అందించాడు.

## ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో.. ముగిసిన ధ్రువ్-తనీషా ప్రచారం



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ధ్రువ్-తనీషా ప్రచారం క్వార్టర్ ఫైనల్స్‌లో ముగిసింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత్ మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో శుక్రవారం ఇక్కడ మలేషియా ద్వయం చెన్ టాంగ్ జీ-తో ఈ వీ చేతిలో వరుస గేమ్‌లలో ఓడిపో యింది. ధ్రువ్-తనీషా మలేషి యన్లతో జరిగిన మ్యాచ్‌లో 15-21, 13-21 తేడాతో పరాజయం చెందారు. తొలి రౌండ్‌లో బై పొందిన 16వ సీడ్ భారత ద్వయం, ఐరిష్ ద్వయం జాషువా మాగీ- మోయా ర్యాన్‌పై విజయంతో తమ బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత వారు ఐదవ సీడ్ టాంగ్ చున్ మాన్ మరియు చైనాలోని హాంకాంగ్‌కు చెందిన త్సే యింగ్ సూట్‌పై ఓటమి పాలయ్యారు. ప్రారంభ గేమ్‌లో ఓడిపోయిన తర్వాత వెనుకబడిన భారత జోడీ 19-21, 21-12, 21-15 తేడాతో టైను ముగించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది.

కానీ మలేషియన్లను ఓడించిన తర్వాత చివరి 16 దశలో తమ ప్రచారం ముగించింది. మరోవైపు, పురుషుల డబుల్స్‌లో సాత్విక్‌చిరాగ్ జంట మలేషియా రెండో సీడ్ ఆరోన్ చియా సోహ్ వూయియిక్‌తో తలపడనుంది. అంతకు ముందు జరిగిన మ్యాచ్‌లో భారత పురుషుల జంట ఆరో సీడ్ వాంగ్ చాంగ్/లియాంగ్ వీ కెంగ్‌పై 19-21, 21-15, 21-17 తేడాతో విజయం సాధించి, చైనాతో వరుసగా నాలుగు పరాజయాలను ఎదుర్కొని క్వార్టర్ ఫైనల్స్‌లో చోటు దక్కించుకుంది.

## షూటింగ్ ఛాంపియన్‌షిప్

# అంకుర్‌కు స్వర్ణం



**న్యూఢిల్లీ:** ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్ డబుల్ ట్రాప్‌లో కొత్త కాంటినెంటల్ రికార్డుతో అంకుర్ మిట్టల్ స్వర్ణం సాధించాడు. శుక్రవారం కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో జరిగిన ఈ ఈవెంట్‌లో మాజీ ప్రపంచ నంబర్ 1, 2018 చాంగ్‌వాన్ ప్రపంచ ఛాంపియన్ అంకుర్ మిట్టల్ కొత్త ఆసియా ఛాంపియన్‌షిప్ రికార్డును సృష్టించాడు. ఈ స్వర్ణంతో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో 52 స్వర్ణాలు, 26 రజతాలు, 25 కాంస్య పతకాలతో భారత్ మొత్తం 103కి చేరింది. డబుల్ ట్రాప్ టీమ్ ఈవెంట్‌లో భాను ప్రతాప్ సింగ్ మరియు హర్షవర్ధన్ కవియాతో కలిసి అంకుర్ మిట్టల్ జట్టు కాంస్యం గెలుచుకున్నాడు. అంకుర్ 107 హిట్‌లతో నాలుగు రౌండ్లలో 30 చొప్పున ఆధిక్యంలో నిలిచి 26, 28, 26, మరియు 27 స్కోర్‌లతో బంగారు పతకాన్ని సాధించాడు. కజకిస్తాన్‌కు చెందిన స్థానిక షూటర్ ఆర్టియోమ్ చికులాయేవ్ 98 పాయింట్లతో రజతం గెలుచుకోగా, కువైట్‌కు చెందిన అహ్మద్ అలఫాసి షూట్ ఆఫ్‌లో 96 మరియు +2 పాయింట్లతో కాంస్యం సాధించాడు. డబుల్ ట్రాప్ జూనియర్ విభాగంలో, హాతీమ్ ఖాన్ మొహమ్మద్ 89 హిట్స్‌తో రజతం గెలుచుకోగా, మానవ్‌రాజ్‌సిన్హ్ చుడాసమా 87 హిట్స్‌తో కాంస్యం సాధించాడు. వారిద్దరూ వినయ్ ప్రతాప్ సింగ్ చంద్రవత్ (81)తో కలిసి ఈ ఈవెంట్‌లో టీమ్ స్వర్ణం గెలుచుకున్నారు. డబుల్ ట్రాప్ మహిళల విభాగంలో అనుష్క సింగ్ భాటి (93), రాజ్‌కువర్ ప్రణిల్ ఇంగ్లే (89), మరియు యేషాయ హాఫీజ్ కాంట్రాక్టర్ (87) వరుసగా స్వర్ణం, రజతం మరియు కాంస్య పతకాలను గెలుచుకున్నారు. ఈ ఈవెంట్‌లో ఈ ముగ్గురూ టీమ్ స్వర్ణం కూడా గెలుచుకున్నారు.

## ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో

# సింధు పరాజయం



**న్యూఢిల్లీ:** ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2025లో వార్దానీ చేతిలో పివి సింధు పరాజయం పాలైంది. దీంతో భారత పతక ఆశలు సాత్విక్‌చిరాగ్‌పై ఆధారపడి ఉన్నాయి. శుక్రవారం ఇండోనేషియా 9వ సీడ్ పుత్రి కుసుమ వార్దానీ చేతిలో క్వార్టర్ ఫైనల్ ఓటమితో చారిత్రాత్మక ఆరో బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకాన్ని సాధించాలనే సింధు ఆశలు ముగిశాయి. రౌండ్ ఆఫ్ 16 పోరులో ప్రపంచ నంబర్ 2, చైనాకు చెందిన వాంగ్ ఝీ యినిపై ఆధిపత్యం సాధించిన సింధు ఒక గంటా నాలుగు నిమిషాల పాటు జరిగిన హోరాహోరీ పోరులో వర్దానీ చేతిలో 14-21, 21-13, 16-21 తేడాతో ఓడిపోయింది. ఆట మధ్యలో ఆట విరామ సమయానికి 117 ఆధిక్యంలోకి వెళ్లేందుకు స్కోరు 6-6తో సమమైన తర్వాత వార్దానీ విరమించుకోవడంతో సింధు ఆటను ప్రారంభించినా 21-14తో వెనుకబడింది. అయితే, రెండవ గేమ్‌లో 4-3తో ఆధిక్యంలో ఉన్న తర్వాత, సింధు వరుసగా ఆరు పాయింట్లు సాధించి నియంత్రణ సాధించింది. వార్దానీ మూడు పాయింట్లు వెనక్కి తీసుకోగలిగినా కానీ సింధు తన ఆధిపత్యాన్ని కొనసాగించి విరామంవరకు 11-6 ఆధిక్యంతో కొనసాగింది. నిర్ణయాత్మక గేమ్‌లో వార్దానీ ముందంజలో నిలిచినా 17-16 వద్ద, ఇండోనేషియా క్రీడాకారిణి నాలుగు వరుస పాయింట్లు సాధించి సెమీఫైనల్లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది.



## స్టాక్ సూచీలపై అమ్మకాల ఒత్తిడి

### నష్టాల్లోనే ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి,ఆగస్టు 29:** దేశీయ స్టాక్ మార్కెట్లలో నష్టాలు కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు, ట్యారిఫ్ కలవరం సూచీల సెంటిమెంట్‌ను మరింత దెబ్బతీసింది. శుక్రవారం ట్రేడింగ్‌లోకూడా మార్కెట్లు ఊగిసలాడుతూ చివరకు నష్టాలతోనే ముగిసాయి. సెన్సెక్స్ 80 వేల మార్కును నష్టపోయింది. నిఫ్టీ 24,500 దిగువకు పడిపోయింది. సెన్సెక్స్ 80,010 వద్ద లాభాలతో ప్రారంభం అయి ఒకదశలో 80,300కి కూడా వెళ్లింది. అయితే ఆజోరుకొనసాగలేదు.

దిగ్గజ రంగాల షేర్లలో అమ్మకాల సూచీలు ఒత్తిడిపెరిగింది. దీనితో 79,741.76 పాయింట్ల వద్ద సెన్సెక్స్ ట్రేడింగ్ నిలిపివేసింది. 270.92 పాయింట్లనష్టంతో 79,809.65 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 74.005 పాయింట్లు తగ్గి 24,426.85వద్ద స్థిరపడింది. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, ఐటిసి, భెల్, ట్రెంట్ ఏసియన్ పెయింట్స్ షేర్లు రాణించాయి. మహీంద్ర అండ్ మహీంద్ర ఇన్ఫో సిస్, అపోలో హాస్పిటల్స్, ఆదాని ఎంటర్‌ప్రైజెస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. ఇక భారత్ రూపాయి సుంకాల భారంతో భారీగా పతనం అయింది. 88 మార్క్‌దాటి మరీక్షీణించింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 61 పైసలు క్షీణించి 88.19 వద్ద ముగిసింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకూ రూపాయి విలువలు 3శాతం పడిపోయాయి.

## ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్‌గా ఉర్జిత్‌పటేల్!



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** ప్రముఖ ఆర్థికవేత్త, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ డాక్టర్ ఉర్జిత్ పటేల్ అంతర్జాతీయ స్థాయిలో మరో కీలక పదవికి నామినేట్ అయ్యారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)లో భారత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఆయన నియమితులయ్యారు. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక సవాళ్ల నేపథ్యంలో ఈ నియామకం ప్రాధాన్యం సంతరించుకుంది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాల్లో భారత్ వాణిని మరింత బలంగా వినిపించేందుకు ఇది దోహదపడుతుందని నిపుణులు భావిస్తున్నారు.

ఈ నియామకానికి క్యాబినెట్ నియామకాల కమిటీ (ఏసిసి) ఆమోదం తెలిపినట్లు సిబ్బంది, శిక్షణ విభాగం (డిఒపిటీ) అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఉర్జిత్ పటేల్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఉర్జిత్ పటేల్‌కు ఐఎంఎఫ్‌తో పనిచేసిన అనుభవం ఉంది. 1992లో ఆయన న్యూఢిల్లీలో ఐఎంఎఫ్ డిప్యూటీ రెసిడెంట్ రిప్రజెంటేటివ్‌గా పనిచేశారు. ఆ తర్వాత ఆర్‌బీఐలో డిప్యూటీ గవర్నర్‌గా సేవలు అందించి, 2016లో 24వ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన హయాంలో ద్రవ్య విధానం, ఆర్థిక పరిశోధన, గణాంకాలు, సమాచార నిర్వహణ వంటి కీలక విభాగాలను పర్యవేక్షించారు.

భారతదేశంలో ద్రవ్యోల్బణాన్ని లక్ష్యంగా చేసుకునే విధాన రూపకల్పనలో ఉర్జిత్ పటేల్ కీలక పాత్ర పోషించారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు కన్సల్టెంట్‌గా కూడా పనిచేశారు. ప్రభుత్వ పదవులతో పాటు రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐడీఎఫ్‌సీ, ఎంసీఎక్స్ వంటి ప్రైవేట్ సంస్థల్లోనూ ఉన్నత హోదాల్లో పనిచేశారు. ప్రతిష్ఠాత్మక యేల్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంఫిల్ పట్టా పొందారు.

## ఆల్‌టైమ్ కనిష్టానికి భారత్ రూపాయి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** భారతదేశ ఆర్థిక వృద్ధి, కార్పొరేట్ ఆదాయాలపై 50 శాతం అమెరికా సుంకాల ప్రభావంపై ఉద్రిక్తత మధ్య భారత రూపాయి యూఎస్ డాలర్‌తో పోలిస్తే 87.97కి పడిపోయింది. ఇది ఆల్‌టైమ్ కనిష్టం. ఈ వారం నుండి అమలు చేయనున్న కొత్త సుంకాల కారణంగా భారత కరెన్సీ ఒత్తిడిలో ఉంది. అయితే ఫిబ్రవరిలో గత స్థాయికంటేఆల్‌టైమ్ కనిష్ట స్థాయి 87.9563 ను అధిగమించి, డాలర్‌తో పోలిస్తే కరెన్సీ 0.4 శాతం తగ్గి 87.9763 కు చేరుకుంది. ఈ సంవత్సరం స్థానిక ఈక్విటీల నుండి నిరంతరం విదేశీ ఉపసంహరణల కారణంగా రూపాయి ఆసియాలో అత్యంత చెత్త పనితీరు కనబరిచిన కరెన్సీగా నిలిచింది. వస్త్రాలు, పాదరక్షలు, ఆభరణాలు వంటి ఎగుమతి ఆధారిత పరిశ్రమలను లక్ష్యంగా చేసుకుని యూఎస్ సుంకాలను ప్రధానంగా పెంచారు. అయితే అమెరికా సుంకాలను తట్టుకొని నిలబడుతూ తమ రైతుల, వ్యాపారాలను రక్షించుకుంటామని ఇప్పటికే ప్రధాని మోడీ ప్రకటించారు. కాగా, రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తుండటంతోనే భారత్‌పై భారీ సుంకాలు విధించినట్లు అమెరికా చెబుతోంది. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేయడం ఆపితేనే సుంకాలు తొలగిస్తామని ఇప్పటికే ట్రంప్ భారత్‌ను హెచ్చరించారు. ట్రంప్ వార్నింగ్‌ను ఏ మాత్రం లెక్కచేయని ప్రధాని మోదీ, రష్యాతో వాణిజ్యం కొనసాగుతుందని ప్రకటించారు. మరి ఈ క్రమంలో రుపాయి విలువ రికార్డు స్థాయికి పడిపోయింది.

## సెప్టెంబరులో బ్యాంకు సెలవులు ఇవే!

**ముంబయి, ఆగస్టు 29:** బ్యాంకు పనుల కోసం తరచూ బ్రాంచీలకు వెళ్లేవారికి ఇది ముఖ్య గమనిక. సెప్టెంబర్ నెలలో దేశవ్యాప్తంగా బ్యాంకులకు భారీగా సెలవులు రానున్నాయి. పండుగలు, వారాంతాలతో కలిపి మొత్తం 14 రోజుల పాటు వివిధ రాష్ట్రాల్లో బ్యాంకులు మూసి ఉండనున్నాయి. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసిన సెలవుల క్యాలెండర్‌లో వెల్లడించింది. అయితే, ఈ సెలవులన్నీ అన్ని రాష్ట్రాలకు వర్తించవు. సెప్టెంబర్ నెలలో పండుగలు, ఇతర ప్రత్యేక రోజుల కారణంగా మొత్తం 9 రోజులను ఆర్బీఐ సెలవులుగా ప్రకటించింది. వీటికి అదనంగా ఐదు వారాంతపు సెలవులు (ఆదివారాలు, రెండు, నాలుగో శనివారాలు) ఉన్నాయి. దీంతో మొత్తం సెలవుల సంఖ్య 14కు చేరింది. ఈ సెలవులు రాష్ట్రాలను బట్టి మారుతూ ఉంటాయి. కేరళలో ఓనం పండుగకు ఇచ్చే సెలవు ఇతర రాష్ట్రాల్లో ఉండదు. తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సెప్టెంబర్ 5న (శుక్రవారం) మిలాద్‌ఉన్‌నబీ సందర్భంగా బ్యాంకులకు సెలవు ప్రకటించారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లో కర్మ పూజ (జార్ఖండ్), ఇంద్రజాత్ర (సిక్కిం), నవరాత్రి స్థాపన (రాజస్థాన్), దుర్గా పూజ (బెంగాల్, అసోం, త్రిపుర) వంటి పండుగల సందర్భంగా బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. వారాంతపు సెలవులు ఇవే సెప్టెంబర్ 7, 14, 21, 28 తేదీల్లో ఆదివారాలు. సెప్టెంబర్ 13 (రెండో శనివారం), సెప్టెంబర్ 27 (నాలుగో శనివారం). బ్యాంకు శాఖలు మూసి ఉన్నప్పటికీ ఆన్‌లైన్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎం సేవలు యథావిధిగా 24 గంటలూ అందుబాటులో ఉంటాయి.

# వచ్చే యేడాదే జియో ఐపిఒ

వాణిజ్యం

## ఎజిఎంలో ముకేష్ అంబానీ వెల్లడి




**ముంబయి, ఆగస్టు 29:** జియో పబ్లిక్ ష్యూ 2026 తొలి అర్ధభాగంలో రానున్నట్లు ఆ కంపెనీ ఛైర్మన్ ముకేష్ అంబానీ వెల్లడించారు. ఈ మేరకు 48వ వార్షిక సాధారణ సమావేశం (ఎజిఎం)లో శుక్రవారం ప్రకటించారు. రిలయన్స్ జియో 500 మిలియన్ల వినియోగదారుల మైలురాయిని దాటిందని తెలిపారు. రిలయన్స్ గత 3 సంవత్సరాలలో రూ. 5.6 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టిందని చెప్పారు. వార్షిక ఆదాయంలో 125 బిలియన్లను దాటిన భారతదేశంలో మొట్టమొదటి సంస్థగా అవతరించిందని పేర్కొన్నారు. జియో ఐపిఒ దాఖలు చేయడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయ్. ఈ విషయాన్ని ప్రకటించడం నాకు గర్వకారణం. 2026 మొదటి అర్ధభాగం నాటికి జియోను స్టాక్‌మార్కెట్లో లిస్ట్ చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాం. గ్లోబల్ కాంపిటీటర్స్‌కు మించిన విలువను మన జియో సృష్టించగలదని నేను మీకు హామీ ఇస్తున్నానని ముకేష్ అంబాని భరోసా ఇచ్చారు. ఎజిఎంలో ముకేష్ అంబానీ జియో భవిష్యత్ ప్రణాళికలను ప్రకటించారు. జియో భవిష్యత్ కోసం గొప్ప ఆశయాలతో కూడిన ప్రణాళికలు ఉన్నాయి. ఇవి ఐదు హామీలపై ఆధారపడి ఉన్నాయి. అవి ఏమిటంటే, 1. జియో ప్రతి భారతీయుడిని మొబైల్, హోమ్ బ్రాడ్‌బ్యాండ్‌తో కనెక్ట్ చేస్తుంది. జియో ప్రతి భారతీయ గృహాన్ని జియో స్మార్ట్ హోమ్, జియో టీవీ ప్లస్, జియో టీవీ ఓఎస్, సీమ్‌లెస్ ఆటోమేషన్ లాంటి డిజిటల్ సేవలతో శక్తిమంతం చేస్తుంది.

జియో ప్రతి భారతీయ వ్యాపారాన్ని డిజిటలైజ్ చేస్తుంది. సరళమైన, సురక్షితమైన, స్కేలబుల్ ప్లాట్ ఫామ్‌లతో ఇండియన్ బిజినెస్‌లను అనుసంధానం చేస్తుంది. జియో భారత్‌లో ఎఐ విప్లవాన్ని సృష్టిస్తుంది. మా నినాదం అందరికీ ప్రతిచోటా ఎఐ. జియో తన సొంత టెక్నాలజీతో భారత్ వెలుపల కూడా తన కార్యకలాపాలను నిర్వహిస్తుంది. అంటే ప్రపంచ వ్యాప్తంగా జియో సేవలను విస్తరిస్తుంది. జియో ఇప్పటి వరకు చేసిన ప్రయాణం కంటే, ఇక ముందు పయనించాల్సిన మార్గం మరింత ప్రకాశవంతంగా ఉంటుందని ముకేష్ అంబానీ అన్నారు. జియోకు 500 మిలియన్ల కస్టమర్లు రిలయన్స్ జియో మరో వారంలో 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతుంది.

ఈ సమయంలో జియో కుటుంబం 500 మిలియన్ కస్టవర్లను దాటిందని చెప్పడానికి నేను గర్వపడు తున్నట్లు ముకేష్ అంబానీ అన్నారు. అంతేకాదు భారత్‌లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఆధార్, జియో వంటి ఇనీషియేటివ్‌లతో జియో పునాది వేసిందని ముకేశ్ అంబానీ పేర్కొన్నారు భారత్‌లో ఎక్కడి నుంచైనా ఉచితంగా వాయిస్ కాల్స్ చేసేందుకు జియో వీలు కల్పించింది. కోట్లాది మంది భారతీయులకు మొబైల్ ఫోన్‌లో విడియోలను చూడడం అలవాటుగా మార్చింది. ఆధార్, యూపిఐ లాంటి వాటితో సహా భారతదేశ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రెక్చర్‌కు జియో పునాది వేసింది. భారత డిజిటల్ ఎకో సిస్టమ్‌ను సృష్టించడానికి జియో వీలుకల్పిస్తుంది. 100 కంటే ఎక్కు యూనికార్న్‌లకు మద్దతు ఇస్తూ భారతదేశంలో, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను నిర్మించడంలో జియో సహాయ పడింని ముకేష్ అంబానీ పేర్కొన్నారు.

# రాష్ట్రాల రాబడికి జిఎస్టీ సవరణల గండి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** జిఎస్టీ మండలి ఈసారి నిర్వహించిఏ సమావేశం అత్యంత కీలకంగా మారనుంది. మంత్రుల బృందం అందించిన సర్వే నివేదికలు ఆమోదించడంతోపాటు రెండే రెండు శ్లాబులుగా నిర్ణయంచి ఆమోదించడం కూడా కీలకమే.




అయితే ఈ శ్లాబులవల్ల రాష్ట్రాల ఆదాయాలకు గండిపడుతుందేమోనని కలవరం వ్యక్తం అవుతోంది. కేవలం రెండు శ్లాబులు మాత్రమే ఇకపై ఉంటాయని ప్రధాని మోడీ ఇప్పటికే ప్రకటించారు. దీనికి సంబంధించి ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రతిపాదనను కౌన్సిల్‌కు పంపినట్లు తెలుస్తోంది. ఈ కొత్త విధానం వల్ల రాష్ట్రాలకు ఆదాయం తగ్గుతుందేమోనని కొన్ని రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఒకవేళ ఆదాయం తగ్గితే, దాన్ని భర్తీ చేయడానికి ఒక మార్గం ఉండాలని రాష్ట్రాలు కోరుతున్నాయని కేరళ ఆర్థిక మంత్రి కె.ఎన్. బాలగోపాల్ చెప్పారు. 8నెలల తర్వాత జిఎస్టీ మండలి సమావేశాలు జరుగుతున్నాయి. నిబంధనల ప్రకారం జిఎస్టీ కౌన్సిల్ కనీసం మూడు నెలలకు ఒకసారి సమావేశం కావాలి. కానీ డిసెంబర్ 2024లో జరిగిన చివరి సమావేశం తర్వాత, ఇప్పుడు సుమారు ఎనిమిది నెలల తర్వాత ఈ కొత్త సమావేశం జరుగుతోంది. ప్రస్తుతం రేట్లు సవరించడం వల్ల సిమెంట్‌పై ప్రస్తుతం ఉన్న 28శాతం జిఎస్టీ రేటును 18శాతానికి తగ్గించే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. ఈ తగ్గింపు నిర్మాణ రంగానికి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఊతమిస్తుంది. వ్యక్తులు కొనుగోలు చేసే టర్మ్ ఇన్సూరెన్స్, ఆరోగ్య బీమా పాలసీలపై జిఎస్టీని పూర్తిగా రద్దుచేసే ప్రతిపాదన కూడా కౌన్సిల్ ా+ముందుకు రానుంది. సెలూన్‌లపై విధించే 18శాతం జీఎస్టీని 5శాతానికి తగ్గించవచ్చని అంచనా. ఆహార, వస్త్ర వస్తువులన్నింటినీ 5శాతం పన్ను శ్లాబ్‌లోకి తీసుకురావాలని ప్రతిపాదించారు. ఇది ఆహార, వస్త్ర పరిశ్రమలలో వర్గీకరణ సమస్యలను తొలగించి, పన్ను విధానాన్ని మరింత సులభతరం చేస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14